ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

1-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 1 పేజీలు: 10+4 వెల: 6.50



ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు మళ్లీ ఇడి సమన్లు

ఇమ్రాన్‌ఖాన్ ఇక జీవితాంతం జైల్లోనే.. 5




# 'జ్ఞానవాపి'లో పూజలకు కోర్టు అనుమతి

**న్యూఢిల్లీ,జనవరి 31:** ఉత్తరప్రదేశ్ వారణాసి వివాదస్పద జ్ఞానవాసి వ్యవహారంలో కీలక మలుపు చోటు చేసుకుంది. మసీదులో పూజలు చేసేందుకు హిందువులకుఅనుమతి లభించింది. ఈ మేరకు వారం లోగా పూజలకు ఏర్పాటుచేయాలని వారణాసి కోర్టు బుధవారం అనుమతులు జారీ చేసింది. దీంతో హిందు శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.'జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో పూజలు చేసేందుకు హిందుపక్షంవారికి కోర్టు అనుమతి ఇచ్చింది. జిల్లా యంత్రాంగం ఏడు రోజుల్లో ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. ఇప్పుడు ప్రతి ఒక్కరికి హక్కు ఉంటుంది. ఈ తీర్పు చరిత్రాత్మకమైనది. 1983లో అయోధ్య రామాలయ తాళాలు తెరవాలని కృష్ణమోహన్ పాండ్ ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం జ్ఞానవాపిలోనే నెలమాళిక తాళాలు తెరవాలని కోర్టు ఆదేశించింది' అని హిందువు తరపున న్యాయవాది విష్ణు శంకర్ తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాలు ..ఏఎస్ఐ సర్వే నేపథ్యంతో మసీద్ బేస్‌మెంట్‌కు సీల్ వేశారు. అయితే తాజా కోర్టు ఆదేశాలతో ఆ బారికేడ్లను తొలగించనున్నారు. అంతే కాదు విశ్వనాథ్ ఆలయ పూజారులు పూజలు నిర్వహించవచ్చని కోర్టు స్పష్టం చేసింది. జ్ఞానవాసి మసీదు అంతకుముందున్న హిందూ ఆలయ నిర్మాణం పైనే నిర్మితమయిందా అన్న విషయం తేల్చేందుకు గత ఏడాది వారణాసి కోర్టు అక్కడ సర్వే జరపాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే జ్ఞానవాసి మసీదు కాంప్లెక్స్ స్థానంలో భారీహిందూ ఆలయ నిర్మాణం ఉండేదని భారత పురావస్తుశాఖ ఇటీవల నివేదిక ఇచ్చింది.

# 'ఆత్మనిర్భర్'తో భారత్ ముందడుగు



## మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి దిక్సూచి

- చంద్రుని దక్షిణధ్రువంపై తొలిసారి అడుగిడిన అద్భుత విజయం
- జి-20 సదస్సు ఘనంగా నిర్వహించాం
- 370 ఆర్టికల్ రద్దు, మహిళలకు 33% రిజర్వేషన్లు ప్రభుత్వ ఘనతే..
- ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ నినాదంతో ముందుకు
- దేశంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి
- కొత్త పార్లమెంటులో తొలిసారి ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, జనవరి 31:** భారత సంస్కృతి సాంప్రదాయాలు,సభ్యత సంస్కారాలు ఎంతోచైతన్యవంతమైనవని, మన పరిశోధనలు, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ఇపుడు ప్రపంచ దేశాలకు అనుసరణీయంగా మారాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పార్లమెంటు బడ్జెట్‌సమావేశాల సందర్భంగా తొలిరోజు ఉభయసభలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. ఆత్మనిర్భర్‌దిశగా భారత్ ఎంతో ముందంజలో ఉందన్నారు. భారత్‌లోని శాంతినికేతన్ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు లభించిందని, బిర్సా ముండా జన్మదినాన్ని జన్ జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నామని ఆమెఅన్నారు. ఆదివాసీ యోధులను స్మరించుకోవడం భారత్‌కు గర్వకారణమని చంద్రుడి దక్షిణధ్రువంపై దిగిన తొలిదేశంగా భారత్ రికార్డు సాధించిందని రాష్ట్రపతి అన్నారు. ఆదిత్య ఎల్‌వన్ మిషన్‌ను భారత్ దిగ్విజయంగా ప్రయోగించిందని, భూమినుంచి 15 లక్షల కిలోమీటర్లదూరంలో ఉన్న కక్ష్యలోనికి ఆదిత్య ఎల్‌వన్ ప్రవేశించిందని ఆమె గుర్తుచేసారు.

జి20 దేశాల సదస్సును భారత్‌లోనిర్వహించడంద్వారా ప్రపంచదేశాలకు తలమానికంగా భారత్‌నిలిచిందని, ఆసియా క్రీడల్లో భారత్ తొలిసారి107 పతకాలుగెలిచి భారత్ క్రీడాపటిమను నిరూపించుకుందన్నారు. తొలిసారిగా భారత్‌చరిత్రలో నమోభారత్‌రైలును తెచ్చామని, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ నారీశక్తివందన్ అధినియం బిల్లును చట్టరూపంలోకి తీసుకురాగలిగామన్నారు. దీనివల్ల చట్టసభల్లో 33శాతం స్థానాలు మహిళలకే రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందన్నారు. నాచిన్నప్పటినుంచి గరీబీ హటావో నినాదం వింటూనే ఉన్నానని, నిజమైన పేదరిక నిర్మూలన ఇప్పుడే కొనసాగుతున్నదని రాష్ట్రపతి పేర్కొన్నారు. లక్షకోట్లకు రక్షణ రంగ ఉత్పత్తులుపెరిగాయని, డిజిటల్ ఇండియా నిర్మాణం ఎంతోగొప్ప అంశమనిపేర్కొన్నారు. డిజిటల్ ఇండియాతోనే బ్యాంకింగ్ లావా దేవీలు మరింత సులువయ్యాయని ఆయుష్మాన్‌భారత్‌లో 57 కోట్లమంది >>2

## డిఎస్సీ నోటిఫికేషన్ జారీకి

# కేబినెట్ నిర్ణయం

- 16న వైఎస్సార్ చేయూత నిధులు విడుదల
- ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళలకు రూ. 5వేల కోట్ల మేర నిధులు
- ఇంధన రంగంలో రూ. 22వేల కోట్ల పెట్టుబడులు
- వర్సిటీల్లో నాన్‌టీచింగ్ సిబ్బంది విరమణ 62 యేళ్లకు పెంపు
- మంత్రిమండలి కీలక నిర్ణయాలు



**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ ఉపాధ్యాయులకు శుభవార్త తెలిపింది. 6100 టీచర్లు పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిషికేషన్ జారీ చేసేందుకు సిఎం జగన్ అధ్యక్షతన బుధవారం సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశం మొత్తం 40 అజెండా అంశాలతో పాటు డిస్సీ నిర్వహణపై కీలకంగా చర్చించింది. ఇందుకు సంబంధించిన ప్రకటన జారీకి నిర్ణయించింది. రెండేళ్ల పాటు గౌరవ వేతనం ఇచ్చేలా అప్రెంటిస్ విధానానికి అంగీకరించింది. డిఎస్సీకి హాజరయ్యే ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఐదేళ్ల వయోపరిమితి సడలింపును ఇస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వెంటనే టెట్ పరీక్షను పూర్తి చేసి, ఫలితాలు ప్రకటించి డీఎస్సీ నినిర్వహించే అంశం పైన మంత్రిమండలిలో చర్చ జరిగింది. వచ్చే వారంలోనే డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయించింది. దీనిపై విధి విధానాలను విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమావేశమై నిర్ణయిస్తారు. పాఠశాల విద్యాశాఖలో ఇతర ఖాళీలను పదోన్నతి, బదిలీ ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది. వైఎస్సార్ చేయూత నాలుగవ విడుతకు కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫిబ్రవరిలో 16వ తారీఖున వైఎస్సార్ చేయూత నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు రూ. 5వేల కోట్ల మేర నిధులు విడుదలకు ఆమోద ముద్ర వేసింది. ఎస్ఐపిబి సమావేశంలో నిన్న ఆమోదించిన అన్ని తీర్మానాలకు మంత్రి మండలి సమావేశం అనుమతించింది, ఇంధన రంగంలో రూ. 22 వేల కోట్లు పెట్టుబ >>2

## భారీగా డిప్యూటీ

# కలెక్టర్ల బదలీలు

**రాజంపేట అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున డిఆర్‌ఒలు, ఆర్‌డిఒలు, డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను బదలీ చేస్తూ సిఎస్ జవహర్‌రెడ్డి జిఒఆర్‌టి నంబరు 217, 218, 219, 220, 221 జారీ చేశారు. బదలీ అయిన డిప్యూటి కలెక్టర్ల వివరాలిలా ఉన్నాయి. జె.పార్థసారథిని అల్లూరి సీతారామ రాజు జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా బదలీ చేశారు. పి.మురళీకృష్ణను తోటపల్లెబ్యారేజ్ యూనిట్-3 ఎస్‌డిసిగా బదలీ చేశారు. బి.సుదర్శన్‌దొరను శ్రీకాకుళంకెఆర్‌ఆర్‌సికి బదలీచేశారు. ఎం.అప్పారావును శ్రీకాకుళం ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా బదలీ చేశారు. వెంకటసత్యసాయి రామ్మోహన్‌ను వంశధార ప్రాజెక్టు యూనిట్-4 ఎస్‌డిసిగా బదలీచేశారు. జి.జయదేవిని వైజాగ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా బదలీ చేశారు. వి.వెంకటరమణను అల్లూరి సీతారామరాజు జిల్లా కున్నవరం యూనిట్-2 ఎస్‌డిసిగా, రాజంపేట ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డిని అనంతపురం డిఆర్‌ఒగా, రాజంపేట ఆర్‌డిఒగా గుంటూరు ఫారెస్ట్ సెటిల్‌మెంట్ >>2

# నేడు పార్లమెంటుకు ఓటాన్ అకౌంట్


## సమర్పించనున్న ఆర్థికమంత్రి నిర్మలమ్మ



**న్యూఢిల్లీ, జనవరి 31:** పార్లమెంటుఎన్నికలు జరగనున్న క్రమంలో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై అందరి ఆశలు నెలకొన్నాయి. వాస్తవానికి ఈ బడ్జెట్‌లో వరాలేమీ ఉండబోవని ఇప్పటికే ఆర్థిక మంత్రి స్పష్టంచేసినప్పటికీ కేంద్రం ఎన్నికల తాయిలాలు ఏమైనా ప్రకటిస్తుందేమోనన్న ఉత్కంఠ సామాన్య మధ్య తరగతి కుటుంబాలతోపాటు వాణిజ్య, పారిశ్రామికరంగంలో కూడా ఉంది. అదేవిధంగా మూలధన వ్యయం పెంచడంద్వారా ఉపాధిపెంచే కార్యాచరణ ఏదైనా ఉందా అన్న అంశంపైనా నిరుద్యోగ యువత ఎదురుచూస్తోంది. ఆర్థిక స్థిరీకరణకే ప్రభుత్వం ఎక్కువప్రాధాన్యత ఇస్తుందని పారిశ్రామిక, వాణిజ్య వర్గాలు అంచనావేస్తున్నాయి. మరీ ముఖ్యంగా అన్నదాతలకు మరింత అండగా నిలవాలని చూస్తోంది.

ఏడాదికి ఆరువేలుగా మూడుదఫాల్లో ఇస్తున్న పెట్టుబడిసాయం ఈసారి తొమ్మిదివేలకు పెంచుతుందన్న ప్రచారం ఉంది. మహిళా రైతులకు పెట్టుబడి సాయం రెట్టింపుచేసే ఛాన్స్ కూడా లేకపోలేదన్న వాదన ఉంది. దీనివల్ల మహిళా ఓటర్లను మోడీ సర్కారు తనవైపునకు లాక్కునేయత్నంచేస్తోంది. పారిశ్రామిక ఉత్పత్తి మందగించిన నేపథ్యంలో గ్రామీణప్రాంతాల్లో డిమాండ్‌ను పెంచే చర్యలకు ఊతం ఇస్తోంది.

ఎఫ్‌ఎంసిజి విక్రయాలు గతఏడాది గ్రామీణ భారతావనిలో 9.6శాతంగా ఉన్నాయి. గ్రామీణుల ఆదాయం, కొనుగోలు శక్తిపెంపుపై కేంద్రం దృష్టి సారించాలి. వ్యవసాయేతర ఆదాయం పెంచుకునేలా చిన్నసన్న కారురైతులను ప్రోత్సహించాలి. విద్యవైద్యరంగాలకు కేటాయింపులుకూడా పెంచాల్సిన అవసరం ఉంది. పిఎం ఆవాస్ యోజన, ఎంఎన్‌రేగాపథకాలకు ఈసారి >>2




# 5 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎపి అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 5,6,7 తేదీల్లో సమావేశాలు జరగనున్నాయి. అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. త్వరలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతుండటంతో ఈలోగానే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనుంది ప్రభుత్వం దీనికి సంబంధించి ఎప్పటి నుంచి సమావేశాలు నిర్వహించాలనే దానిపై ప్రభుత్వం అధికారులతో చర్చించింది. ఫిబ్రవరి ఐదో తేదీ సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. అయితే ఎన్నికల దృష్ట్యా ఈ సారి పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది సర్కార్. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కావడంతో డిమాండ్లపై పెద్దగా చర్చ కూడా జరిపే అవసరం ఉండదు. అందుకే మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహిస్తే సరిపోతుందనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఎన్నికలు పూర్తయి కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ అవసరమైన డిమాండ్లపై బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది. >>2

# డిజిపి వీఆర్ఎస్‌పై వెళ్లాలి

## పోలీసు వ్యవస్థను నడిపించలేని 'అధిపతి'

### మార్టూరు, క్రోసూరు ఘటనలే రౌడీ రాజ్యానికి నిదర్శనం: చంద్రబాబు



కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రబాబు

**అమరావతి, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పాలనా వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, ఊరూరా జగన్ గూండా రాజ్ మాత్రమే ఉందని టిడిపి జాతీయఅధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మార్టూరులో మారణాయుధాలతో మైనింగ్ తనిఖీలు చేయటం, పల్నాడు జిల్లా క్రోసూరులో రౌడీమూకల విధ్వంసానికి పోలీసులు సహకారం.. అనేది పూర్తిగా గాడితప్పిన పాలనకు నిదర్శనం అనిఅన్నారు. మార్టూరులో గూండాలతో, మారణాయుధాలతో గ్రానైట్ పరిశ్రమల్లో తనిఖీలుపేరిట చేసిన అరాచకం.. వ్యవస్థల విధ్వంసానికి నిదర్శనమని పేర్కొన్నారు. మైనింగ్ శాఖలో ఒక ఏడీ స్థాయి అధికారి రౌడీలతో తనిఖీలకు వచ్చిన ఘటన రాష్ట్రంలో గూండారాజ్‌కు ఉదాహరణగా నిలుస్తోందని చెప్పారు.. దీన్ని ప్రశ్నించిన వారిపైనే కేసులు పెట్టి అరెస్టు చేసినందుకు పోలీసులు, అధికారులు సిగ్గుపడాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా క్రోసూరులో ఎమ్మెల్యే కుమారుడు వందల మందితో ప్రజల ఆస్తులపై దాడికి దిగితే చర్యలు తీసుకోకపోగా, పోలీసులు సహకరించారని ఆయన తప్పుబట్టారు.

రాష్ట్ర పోలీసుశాఖ గౌరవాన్ని దిగజార్చిన ఇలాంటి ఘటనలపై స్పందించని డిజిపి ఎందుకుని చంద్రబాబు ప్రశ్నించారు.. తాను అధిపతిగా ఉన్న వ్యవస్థను తానే నడిపించలేని పరిస్థితి వచ్చినపుడు డిజిపి ఆ స్థాయి పోస్టులో కూర్చోటానికి >>2

# ఐదో జాబితా విడుదలచేసిన వైఎస్సార్సీ

## నాలుగు ఎంపి, మూడు అసెంబ్లీ స్థానాలకు ఇన్‌ఛార్జీల మార్పు

**విజయవాడ,జనవరి31ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘకసరత్తు తరువాత ఎట్టకేలకు వైకాంగ్రెస్ పార్టీ బుధవారం పార్లమెంటు, అసెంబ్లీ ఇన్‌చార్జిలతో ఐదవ జాబితాను విడుదల చేసింది. ఇప్పటికే నాలుగు జాబితాలను విడుదల చేసిన వైకాంగ్రెస్ పార్టీ అయిదువ జాబితాల్లో భారీ మార్పులు చేర్పులు ఉంటాయని భావించినా అలా జరుగలేదు. ఆ పార్టీ తాజా జాబితాల్లో నాలుగు ఎంపీ, మూడు అసెంబ్లీ స్దానాలకు అభ్యర్ధులను ఖరారు చేసింది. ఈ మేరకు వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది. కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్, మచిలీపట్టణం ఎంపీగా సింహాద్రి రమేష్‌బాబు, నర్సరావుపేట ఎంపిగ పాలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, తిరుపతి ఎస్సీఎంపీ స్థానానికి మద్దిల గురుమూర్తి, అరుకువేలి (ఎస్టీ) అసెంబ్లీకి రేగం మత్స్యలింగం, >>2






బడ్జెట్ సమర్పించనున్న సందర్భంగా అధికారులతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్

# 5 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

>> మరో వైపు వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ఈ అసెంబ్లీ సమావేశాలే చివరి సమావేశాలు కావడం విశేషం మళ్లీ కొత్తగా సర్కార్ కొలువుదీరిన తర్వాత సమావేశాలు జరగనున్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఇప్పటికే బడ్జెట్ ప్రతిపాదనలపై శాఖల నుంచి ఆర్థిక శాఖ అధికారులు ప్రతిపాదనలు తీసుకున్నారు. బడ్జెట్‌పై సీఎం జగన్ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ సమావేశాలు త్వరలో ప్రారంభం కానుండటంతో ఎమ్మెల్యేల అనర్హతపై ఈలోగానే స్పీకర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు వాసుపల్లి గణేష్‌లు స్పీకర్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. మరో ముగ్గురు ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కరణం బలరాం మద్దాలి గిరిధర్‌లు హాజరుకాలేదు. ఇప్పటికే ఎమ్మెల్యేల వివరణ కూడా తీసుకోవడంతో ఇక స్పీకర్ నిర్ణయమే మిగిలింది. దీంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభానికంటే ముందే ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.

# కలెక్టర్ల బదిలీలు

>> ఆఫీసర్ మోహన్‌రావును నియమించారు. ఎం.లావణ్యను శ్రీకాకుళం ఎస్సీ కార్పొరేషన్ ఇడిగా బదిలీ చేశారు. కోనసీమ జిల్లా కొత్తపేట ఆర్‌డిఓగా జివివి సత్యనారాయణను బదిలీ చేశారు. మన్యం జిల్లా డిఆర్‌ఓగా శ్రీనివాస్‌ను బదిలీ చేశారు. వైజాగ్ ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా గౌతమికుమారిని నియమించారు. ఎన్‌టీఆర్ జిల్లా డిఆర్‌ఓగా వల్లభనేని శ్రీనివాస రావును నియమించారు. అనకాపల్లి హౌసింగ్ పిడిగా ఎల్లంపల్లి శ్రీనివాసులును నియమించారు. అల్లూరు సీతారామరాజుజిల్లా డిఆర్‌ఓగా ఎస్‌వి లక్ష్మణమూర్తిని నియమించారు. కాకినాడ డిఆర్‌ఓగా తిప్పే నాయక్‌ను నియమించారు. ఏలూరు డిఆర్‌ఓగా డి.పుష్పమణిని నియమించారు. విజయవాడ ఆర్‌డిఓగా భవానిశంకర్‌ను నియమించారు. గుంటూరు డిఆర్‌ఓగా పెద్ది రోజాను నియమించారు. కృష్ణాజిల్లా డిఆర్‌ఓగా కె.చంద్రశేఖర్‌రావును నియమించారు. చీరాల ఆర్‌డిఓగా జి.సూర్యనారాయణరెడ్డిని నియమించారు. నరసరావుపేట ఆర్‌డిఓగా పి.సరోజినిని నియమించారు. కర్నూలు ఆర్‌డిఓగా ఎం.శేష రెడ్డిని నియమించారు. మదనపల్లె ఆర్‌డిఓ సి.హరిప్రసాద్‌ను నియమించారు. నంద్యాల డిఆర్‌ఓగా ఎ.పద్మజను నియమించారు. చిత్తూరు ఆర్‌డిఓగా బి.పుల్లయ్యను పోస్టింగ్ ఇచ్చారు. డోన్ ఆర్‌డిఓగా బి.మహేశ్వర్‌రెడ్డిని నియమించారు. నగిరిఆర్‌డిఓగా కె.వెంకటరెడ్డిని నియమించారు. జమ్మలమడుగు ఆర్‌డిఓగా ఎ.శ్రీనివాస్‌ను నియమించారు. ధర్మవరం ఆర్‌డిఓగా శివరామిరెడ్డిని నియమించారు. పశ్చిమగోదావరి జిల్లా డిఆర్‌ఓగా జింకా ఉదయ్‌భాస్కర్‌ను నియమించారు.

# కేబినెట్ నిర్ణయం

>> దుల ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తద్వారా 5300మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.3350 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనున్నారు. దాదాపు 12,065 కోట్లు పెట్టుబడితో 3350 మెగా వాట్ల సోలార్ ప్రాజెక్టులను జెఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది.ఇందులో భాగంగా వైఎస్సార్ జిల్లా చక్రాయపేట వద్ద 400 మెగావాట్లు,సత్యసాయి జిల్లా ముదిగుబ్బ వద్ద 1050 మెగావాట్లు, అనంతపురం జిల్లా కనగాన పల్లె,రాప్తాడుల్లో 1050 మెగావాట్లు అనంతపురం జిల్లాలో డీ.హీరేహాళ్,బొమ్మనహాళ్ 850 మెగావాట్ల సోలార్ ప్లాంట్లుఏర్పాటు చేయనుంది.ఈ ప్లాంటు ఏర్పాటు ద్వారా 3,300 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు దక్కుతాయి.నంద్యాల జిల్లా అవుకు మండలం కునుకుంట్ల, కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం జలదుర్గం వద్ద రెండు విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటుతో రూ.1287 కోట్లు పెట్టుబడి పెడతారు, ప్రత్యక్షంగా 200మందికి ఉద్యోగాల కల్పన లభిస్తుంది.శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పులిగుండ్లపల్లెలో 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్న సోలార్ ప్రాజెక్టును ఆగ్నోగ్రీన్ ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.4వేలు కోట్ల ఖర్చు అవుతుంది.1000మందికి ఉపాధి లభిస్తుంది.కర్నూలు జిల్లా ఆస్పరి వద్ద 200 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్‌ను ఎకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేస్తుంది. రూ.1350 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు ద్వారా 200మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి. అనంతపురం ఉమ్మడిజిల్లాలో రెన్యూ విక్రమ్‌శక్తి ప్రైవేటు లిమిటెడ్, రూ.3600 కోట్లుతో 600మెగావాట్ల విండ్‌పవర్ ప్రాజెక్ట్ లను ఏర్పాటు చేయనుంది.దీని వలన 600 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) ఇందుకు నిన్న జరిగిన సమావేశంలో ఆమోదించింది. మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ లభించింది.ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్ అమలుకు ఆమోదానిస్తూ కేబినెట్ తెలిపింది. యూనివర్సిటీల్లో నాన్ టీచింగ్ సిబ్బంది పదవి విరమణ వయస్సు 62ఏళ్లకు పెంపునకు ఆమోదం తెలిపింది.ఆటవీశాఖలో 689 పోస్టుల భర్తీ ఏపీపీఎస్సీ ఆమోదం తెలిపింది.డిస్కంలకు రూ.1500కోట్ల రుణం తీసుకునేందుకు బ్యాంకు హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యాయవాదుల సంక్షేమ చట్టసవరణకు ఆమోదం తెలిపింది.అసైన్డ్ భూముల మార్పిడి నిషేధ చట్ట సవరణ బిల్లుకు అంగీకారం తెలిపింది. ఏపి ఇన్స్టిట్యూట్ ఆఫ్ లెజిస్లేటర్ స్టడీస్ అండ్ ట్రైనింగ్ సంస్థ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి కుటుంబ భద్రతకు ఏర్పాటు చేసే స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌లో 25మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి మంత్రిమండలి అంగీకారం తెలిపింది. డిజిటల్ ఇన్‌ఫ్రా కంపెనీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.ప్రతి గ్రామ పంచాయతీకి తప్పని సరిగా పంచాయతీ కార్యదర్శి ఉండాలన్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 500లోపు జనాభా ఉన్న పంచాయతీలకు కార్యదర్శి నియామకం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

## ఇడి అదుపులో జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్

**రాంచి, జనవరి 31:** భూకుంభకోణానికి సంబంధించి నిధుల బదలాయింపు, అనేక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఇడి అధికారులు జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌ను ఏనిమిదింటలకు అరెస్టుచేయవచ్చన్న భావనతో సోరెన్ తన పదవికి రాజీనామాచేసారు. ఆయస్థానంలో కల్పనాసోరెన్‌కు పదవిని కట్టబెడతారని ముందుగా ప్రచారం జరిగినా అంచనాలు తల్లకిందులవుతూ ముఖ్యమంత్రి పీఠంపై కొత్త పేరును తెరపైకి తెచ్చారు. జార్ఖండ్ కొత్త సీఎంగా హేమంత్‌సోరెన్ అత్యంత సన్నిహితుడైన చంపై సోరెన్‌పేరు ఖరారైంది. ప్రస్తుతం సోరెన్ మంత్రివర్గంలో ఆయన కేబినెట్‌మంత్రిగా కొనసాగుతున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటనుంచి రాంచీలోని హేమంత్‌సోరెన్ నివాసానికి వచ్చిన ఈడీ అధికారుల బృందం భూకుంభకోణం కేసులో ఆయనను సుదీర్ఘంగా విచారించారు. ఈ క్రమంలోనే ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించిన ఈడీ హేమంత్‌సోరెన్‌ను అరెస్టుచేసే అవకాశాలు ఉన్నట్లు కనిపించాయి. ఈక్రమంలోనే సీఎం పదవికిహేమంత్‌సోరెన్ రాజీనామాచేసారు. రాజ్‌భవన్‌కు చేరుకున్న సోరెన్ గవర్నర్‌కు రాజీనామా లేఖను అందించారు. జార్ఖండ్‌ముక్తిమోర్చా ఎమ్మెల్యేలు అంతా రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. వారితోపాటు కూటమిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు.



బీహార్‌లోని కతిహార్‌లో బుధవారం జోడోయాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# డిజిపి వీఆర్ఎస్‌పై వెళ్లాలి

>> అనర్హులు అని అన్నారు. ఒకప్పుడు దేశం కీర్తించిన మన పోలీసుశాఖ కళ్లముందు పతనం అవుతుంటే కట్టడి చేయలేని డిజిపి తక్షణమే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలని సూచించారు. కిందిస్థాయి అధికారులు తప్పుచేస్తే సరిదిద్దాల్సిన జిల్లా ఎస్పీలు, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఆరాచకాలకు కొమ్ముకాస్తున్నారని అన్నారు. చట్టాన్ని అమలు చేయలేని ఆయా జిల్లాల ఎస్పీలు ఖాకీ యూనిఫాం తీసేసి వైఎస్సార్సీపీ జెండానే యూనిఫాంగా కట్టించుకొని పాలని చంద్రబాబు సూచించారు. పోలీసు శాఖలో ఇలాంటి అసమర్థ ఎస్పీలు, అధికారులు హోంగార్డులతో సెల్యూట్ కొట్టించుకునేందుకు కూడా అర్హులుకాదని చంద్రబాబు మండిపడ్డారు. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్న అధికారులు, చట్టానికి కట్టుబడి పనిచేయాలని చంద్రబాబు అన్నారు. మరో రెండు నెల్లలో ఈ రౌడీమూకలను ప్రజాకోర్టు శిక్షిస్తుందని, తప్పు చేసిన అధికారులను న్యాయస్థానాలు తప్పక శిక్షిస్తాయని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఎన్నికల కోసమే డిఎస్సీ పేరుతో జగన్నాటకం

## పరీక్ష ఎప్పుడు.. పోస్టుల భర్తీ ఎప్పుడు?: లోకేష్

**అమరావతి, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికలకు రెండు నెలల ముందు డిఎస్సీ నోటిఫికేషన్ అంటూ సిఎం సరికొత్త జగన్నాటకానికి తెరలేపారని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.. 4 సంవత్సరాల 10 నెలలుగా ఉపాధ్యాయ భర్తీని పట్టించుకోకుండా ఇపుడు రాజకీయ ఎత్తుగడలో భాగంగా ఎన్నికల ముందు హడావిడి చేస్తున్నారని అన్నారు. అబద్దాలు, మోసం, వంచనకు బ్రాండ్ అంబాసిడర్ అయిన జగన్ ఎన్నికల ముందు 23 వేల ఖాళీలు ఉన్నాయి, మెగా డిఎస్సీ ఇస్తాఅని అన్నారని, ఆ తర్వాత ఏడాదికి ఒక డిఎస్సీ అన్నారని, గిరిజన యువతకు ప్రత్యేక డిఎస్సీ అన్నారని గుర్తుచేశారు. ఇపుడు చివరకు ప్రజాగ్రహానికి గురై ఇంటికెళ్లే ముందు 6 వేల పోస్టులు భర్తీచేస్తానంటున్నారని తెలిపారు.. 2021-22 నాటికి ఏపిలో 50వేల టీచర్ పోస్టులు ఖాళీగాన్నాయని, 12,386 పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడుస్తున్నాయని కేంద్ర పార్లమెంట్ సాక్షిగా చెప్పిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18వేల ఖాళీలు ఉన్నాయి కానీ, 8,366 పోస్టులు భర్తీచేస్తామని మంత్రి బొత్స అసెంబ్లీలో సెలవిచ్చారన్నారు. ఇపుడు అందులో కూడ 2,366 పోస్టులు కోత పెట్టి 6వేలపోస్టులకు నోటిఫికేషన్ అంటున్నారని లోకేష్ విమర్శించారు..సిఎం జగన్, మంత్రి బొత్స మాత్ర పూటకోమాట చెబుతూ, చివరకు నిరుద్యోగులను నిండా ముంచేశారన్నారు.

# వైఎస్సార్సీలో మాజీ మంత్రి రావెల కిశోర్

**విజయవాడ.జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి రావెళ కిశోర్‌బాబు బుధవారం సిఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్ పార్టీలో చేరారు.వైకాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి సిఎం జగన్ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న నిజమైన నేత సిఎం జగన్ అన్నారు. సిఎం జగన్ స్ఫూర్తితో తాను స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు కిశోర్ తెలిపారు.ఆయన ఆదేశాల మేరకు పనిచేస్తానన్నారు.ఐఆర్‌టీఎస్ మాజీ అధికారిగా అయిన రావెల 2014లో టీడీపీ పక్షాన పత్తిపాడు(ఎస్సీ) నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏ గెలిచారు.కొంత కాలం మంత్రిగా పనిచేసారు.అనంతర కాలంలో జనసేన,బిజెపి, బిఆర్ఎస్‌లో పనిచేసారు.ప్రస్తుతం వైకాంగ్రెస్‌లో చేరారు.

## విడుదలచేసిన వైఎస్సార్సీ

>>అవనిగడ్డ అసెంబ్లీకి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, సత్యవీడు(ఎస్సీ) అసెంబ్లీ స్థానానికి నూకతోటి రాజేష్‌లను ఎంపిక చేసారు.అయిదవ జాబితాల్లో చాలా సంచలనాలు చోటు చేసుకుంటాయనుకున్న దశలో వైకాంగ్రెస్ పలు అభ్యర్థుల ఎంపిక విషయంలో సున్నిత అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆలోచిస్తున్నట్లు సమాచారం.

### వారం - వర్జ్యం

తేది : 01-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.షష్ఠి మ.2.04, చిత్త రా.3.48
వ.ఉ.10.01-11.47, దు.ఉ.10.35-11.20
2) మ.3.08-3.53, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.5.30-6.30
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

# భారత్ ముందడుగు

>> సభ్యులున్నారని, జాతీయ రహదారులపరంగా లక్షా 40 వేల కిలోమీటర్లు నిర్మించామని రాష్ట్రపతి పేర్కొన్నారు. 39 వందేభారత్‌రైళ్లు, యువశక్తి, నారీశక్తి, రైతులు, పేదల అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పదిలక్షల ఉజ్వలగ్యాస్‌కనెక్షన్లు ఇచ్చామని, కరోనా మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు ద్రౌపది ముర్ము అన్నారు. అంతేకాకుండా పదిలక్షల కిలోమీటర్లదూరంగ్యాస్‌పైపులైన్లు ఏర్పాటుచేసామని, ముంబయిలో అటల్‌సేతు అతిపెద్ద వంతెనను ప్రారంభించామన్నారు. అదేవిధంగా ఆసామాన్య మధ్యతరగతికి అందుబాటులోకి పన్నుల వ్యవస్థను తెచ్చామని, ఏడు లక్షల ఆదాయం వరకూ పన్నులే లేవని, రెండుకోట్లమంది మహిళలు స్వయం సమృద్ధి సాధించామన్నారు. పిఎం కిసాన్‌ద్వారా పదికోట్లమంది రైతులకు పెట్టుబడిసాయం అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో 25 కోట్లమంది ప్రజలను పేదరికంనుంచి విముకినతకల్పించామని, సరళీకృత వాణిజ్యంలో మోడీ సర్కారు విప్లవాత్మక మార్పులుతెచినచందన్నారు. లక్షకుపైగా స్టార్టప్‌లను ప్రోత్సహించామని, డీబీటి కింద రూ.25 లక్షలకోట్లు ప్రజలకు నేరుగా అందించామన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలో 46శాతం భారత్‌దేనని అన్నారు. విద్యాపరంగా జాతీయ విద్యావిధానం ఎంతో మేలైనదన్నారు. ఇంజనీరింగ్,మెడిసిన్ విద్యలు కూడా మాతృభాషలో చదివే అవకాశం కల్పించామని, వైద్యకళాశాలలను గణనీయంగాపెంచామని అన్నారు. ఆత్మనిర్భర్‌భారత్‌తో భారత్ స్వయం సమృద్ధిని సాధించిందన్నారు. శతాబ్దాలుగా కలలుకన్న రామాలయ నిర్మాణం సాకారం అయిందని, ఎన్నో అడ్డంకులు అధిగమించి ఆలయం ప్రారంభించామన్నారు. 5జి నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందని కొత్తక్రిమినల్‌చట్టాలు తెచ్చామని, ఏక్‌భారత్‌శ్రేష్టభారత్ నినాదంతో ముందుకుపోతున్నామన్నారు. కరోనాకాలంలో 80 కోట్లమందికి ఉచిత రేషన్ అందించామన్నారు. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నామని, సౌర విద్యుదుత్పత్తిలో మనదేశం ప్రపంచంలోనే ఐదోస్థానంలో నిలిచిందని, దేశలో లక్షకకుపైగా స్టార్టప్‌లున్నాయన్నారు.పర్యాటకరంగంలో యువతకు ఉపాధి కల్పించామని,అ ండమాన్, లక్షద్వీప్ వంటిప్రాంతాలపై పర్యాటకులకు ఆసకినతపెరిగిందని, అయోధ్యలోప్రాణప్రతిష్ట తర్వాత 13 లక్షలమంది బాలక్‌రామ్‌ను దర్శించుకున్నారని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# ఓటాన్ అకౌంట్

>> బడ్జెట్‌లో ప్రాధాన్యం పెరగవచ్చన్న అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళికరిస్థితులు భారత్‌పై ఎంతమాత్రం ప్రభావంచూపించలేదు. 2023-24లో దేశ జిడిపి వృద్ధిరేటు 7నుంచి 78.3శాతం ఉంటుందని ఆర్బీఐ అంచనావేసింది. 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా మారాలని, 2025కల్లా ఐదులక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా రావాలన్న పట్టుదలతో ఉంది. ఇందుకుగాను మేకిన్‌ఇండియాను మరింత ప్రోత్సహించాలి. రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరు 5.7శాతంగా ఉంది. కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఆదాయపు పన్నుశ్లాబుల్లో ఈసారి పెద్దగా మార్పులుండకపోవచ్చు. అల్పాదాయ, మధ్యాదాయ వేతన జీవులకు ఊరటనిచ్చేలా ప్రామాణిక తగ్గింపు పరిమితిని లక్షకు పెంచవచ్చని భావిస్తున్నారు. బడ్జెట్‌లో హైస్పీడ్ రైళ్ల ప్రస్తావన ఉంటుంది. తాత్కాలికపద్దులోనే ఏకంగా 2.8నుంచి మూడులక్షలకోట్లవరకూ రైల్వేలకు కేటాయింపులుండొచ్చని తెలుస్తోంది. ఇక పునరుత్పాదక ఇంధనం, ఫిన్‌టెక్, విద్యుత్ వాహనాలు,ఆరోగ్యసేవలు బీమా బయోటెక్నాలజీ, కృత్రిమ మేధ వంటి రంగాలకు బడ్జెట్‌లోప్రోత్సాహకాలు కూడా ఉంటాయన్న ఆశలున్నాయి. భారత ఎగుమతుల్లో 40శాతం ఎంఎస్ఎంఇ రంగానిదే. వారికి రుణపరపతి వెసులుబాటు మరింతపెరగాలని ఆ రంగం డిమాండ్‌చేస్తోంది. ఉత్పత్తిరంగం, సేవలరంగంపై వ్యయం పెరిగితే ఉపాధి మరింతపెరుగుతుంది. మూలధన వ్యయం పెరిగితే జిడిపి వృద్ధిరేటు పెరుగుతుంది. కొత్త కొలువులు వస్తాయి. ఇపుడు ద్రవ్యలోటు జిడిపిలో 5.9శాతంగా ఉంది. 2025-26కల్లా 4.5శాతానికి తగ్గిచేందుకు కృషిజరుగుతోంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు బడ్జెట్‌లో విధించిన లక్ష్యాలకు మించి రావడం సర్కారుకు మంచిదే. ప్రస్తుతం మూలధన వ్యయం 10.01 లక్షలకోట్లుగా ఉంటుందని అంచనా ఉంది. దీనివల్ల నిరుద్యోగ సమస్య తగ్గడంతోపాటు వృద్ధికారకమైన మౌలిక ప్రాజెక్టులు ఉంటాయి. మొత్తంగాచూస్తే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిర్మలమ్మ పెద్దగా ఉపశమనంకల్పించే ప్రయోజనాలు ఉండకపోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

### వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలలో జాప్యం జరిగినా సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**వృషభం:** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కొత్త రుణాల వేట కొనసాగిస్తారు. వస్తు లాభం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. ధనలాభం.

**సింహం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. సభలలో పాల్గొంటారు.

**కన్య:** జీవితభాగస్వామి సలహాతో ముందుకు సాగుతారు. సంతానం సాంకేతిక అవకాశాలు పొందుతారు.

**తుల:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఊరట లభిస్తుంది.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. వివాదాలు పరిష్కారమవుతాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో క్రమేపి అభివృద్ధి సాధిస్తారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** పారిశ్రామిక, రాజకీయ వర్గాల వారు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. వాహన యోగం.

**కుంభం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** నూతన అవకాశాలు లభిస్తాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 495724
2nd Prize Rs.7000/- 20159
3rd Prize Rs.3500/-
05371 16065 21115 33176 47391
47607 51993 54226 64166 98338
4th Prize Rs.200/-
0865 3289 3855 4090 5314 6532 7000
7559 8137 9953
5th Prize Rs.100/-
0259 0425 0434 0889 1238 2292 6274
8645 9780 9803
6th Prize Rs.50/-
0057 1855 2889 4529 5964 7152 8366
0093 1985 3293 4646 6064 7381 8468
0253 2024 3447 4862 6183 7542 8730
0399 2081 3499 4912 6187 7592 8804
0404 2121 3645 4966 6213 7677 9218
0479 2149 3792 4981 6229 7685 9220
0513 2242 3801 4996 6376 7729 9361
0592 2264 3875 5005 6388 7818 9579
0621 2455 3993 5237 6441 7856 9613
1055 2543 4011 5292 6485 7932 9992
1172 2573 4022 5469 6628 7949
1250 2591 4275 5534 6720 8145
1405 2712 4286 5593 6932 8226
1533 2851 4332 5691 7064 8288
1569 2869 4439 5727 7132 8337

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 395180
2nd Prize Rs.7000/- 10436
3rd Prize Rs.3500/-
36525 57605 58458 61534 62455
63811 76208 81979 84893 90695
4th Prize Rs.200/-
0162 0219 0826 1399 3064 5154 6757
7513 8221 9711
5th Prize Rs.100/-
2777 2973 3518 3948 4179 4592 4814
4948 6415 9442
6th Prize Rs.50/-
0129 2106 3460 4837 6156 7784 9054
0301 2202 3476 4912 6223 7875 9426
0635 2264 3501 4921 6361 7899 9520
0659 2279 3755 5013 6499 7996 9536
0814 2374 3857 5078 6637 8018 9729
0877 2453 3919 5110 6713 8402 9768
1016 2559 4045 5249 6776 8434 9833
1243 2611 4139 5282 6861 8528 9881
1409 2724 4306 5411 7016 8567 9898
1498 2741 4600 5622 7312 8614 9944
1509 2786 4630 5701 7348 8628
1603 2790 4656 5844 7360 8870
1961 3044 4668 5913 7473 8903
2060 3272 4704 6066 7586 8928
2074 3282 4774 6111 7708 8929

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 728563
2nd Prize Rs.7000/- 30290
3rd Prize Rs.3500/-
01301 07867 15360 16253 27183
61013 65535 69054 82612 83356
4th Prize Rs.200/-
0743 1038 2704 3320 4149 5033 6862
7159 8123 8766
5th Prize Rs.100/-
1046 1484 1766 4567 5062 5157 6256
7326 7515 8696
6th Prize Rs.50/-
0133 1283 2701 4392 6397 7813 9144
0181 1284 2823 4402 6422 7927 9255
0459 1304 3138 4687 6752 8089 9436
0467 1433 3145 4823 6858 8154 9606
0521 1708 3374 5089 6899 8155 9611
0543 1769 3376 5160 7031 8189 9642
0611 1785 3393 5445 7175 8301 9769
0709 2022 3465 5476 7193 8353 9846
0844 2025 3965 5562 7260 8523 9865
0850 2045 4026 5687 7547 8599 9956
0851 2241 4106 5827 7557 8676
1097 2249 4220 5836 7597 8686
1228 2461 4224 5923 7676 8703
1240 2587 4255 5960 7742 8833
1256 2678 4262 6196 7801 8978

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 841427
2nd Prize Rs.7000/- 56309
3rd Prize Rs.3500/-
02055 05608 45395 56228 60207
61904 69361 83883 98077 99939
4th Prize Rs.200/-
0488 2251 3445 3912 4975 6612 8519
8983 9383 9675
5th Prize Rs.100/-
0250 1112 4055 5044 5454 5789 6331
6414 8708 9771
6th Prize Rs.50/-
0060 1999 3572 4943 5914 7620 8976
0260 2025 3716 5008 5974 7783 9075
0484 2221 3804 5019 5987 7938 9088
0792 2224 3931 5036 6007 8192 9101
1045 2245 3963 5098 6233 8292 9173
1399 2295 3978 5175 6323 8294 9394
1420 2404 4038 5225 6368 8355 9587
1428 2430 4060 5266 6379 8357 9720
1521 2443 4353 5455 6416 8415 9742
1526 2499 4428 5525 6959 8534 9909
1819 2507 4548 5695 7041 8542
1829 2613 4588 5712 7160 8596
1892 2837 4741 5737 7367 8783
1943 3343 4843 5738 7482 8949
1998 3554 4871 5814 7543 8975

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 137222
2nd Prize Rs.7000/- 09401
3rd Prize Rs.3500/-
00035 17072 28141 31484 38203
60583 65816 68395 78982 81051
4th Prize Rs.200/-
0289 1488 1587 1787 2286 6646 6727
7886 8391 9968
5th Prize Rs.100/-
0551 1803 1840 3050 5679 6180 6376
6928 8621 9019
6th Prize Rs.50/-
0002 1696 3352 4973 6271 8116 9213
0084 1753 3441 5122 6371 8226 9291
0162 1838 3565 5232 6436 8255 9377
0303 1968 3829 5316 6497 8310 9380
0314 2257 3988 5485 6628 8427 9388
0512 2290 4031 5559 6750 8482 9554
0589 2370 4081 5601 7076 8620 9564
0663 2372 4087 5612 7089 8705 9617
0790 2395 4176 5694 7259 8863 9627
0848 2543 4202 6047 7277 8865 9873
0886 2669 4389 6087 7293 8890
1336 2867 4581 6105 7421 9018
1485 3186 4647 6192 7451 9048
1498 3232 4724 6227 7727 9049
1512 3244 4827 6237 8050 9136

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 241702
2nd Prize Rs.7000/- 47281
3rd Prize Rs.3500/-
01458 09716 12845 15942 40464
40735 42083 44052 86141 94343
4th Prize Rs.200/-
0276 0534 2135 2190 3375 3518 3780
4895 7324 7694
5th Prize Rs.100/-
0171 0220 2414 3154 3731 4109 4118
5968 6260 7652
6th Prize Rs.50/-
0002 1895 3634 4481 5722 6770 8279
0061 2066 3769 4603 6017 7009 8365
0374 2302 3822 4914 6028 7032 8493
0716 2341 3971 4926 6037 7083 8908
0959 2464 4051 5043 6128 7108 9126
1061 2655 4105 5180 6186 7283 9568
1107 2733 4142 5262 6197 7296 9624
1130 2791 4145 5313 6214 7491 9694
1213 2894 4152 5324 6339 7514 9743
1322 2988 4155 5328 6377 7590 9937
1406 3186 4181 5341 6507 7817
1486 3365 4291 5387 6520 7830
1505 3455 4364 5427 6522 7870
1660 3528 4446 5479 6612 8086
1854 3612 4455 5568 6643 8129

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 567248
2nd Prize Rs.7000/- 93240
3rd Prize Rs.3500/-
08844 12386 14430 23136 48673
65501 77750 81246 99647 99927
4th Prize Rs.200/-
0155 2707 5263 5396 5773 6397 6415
6833 8046 8998
5th Prize Rs.100/-
0810 1539 2392 4013 4543 5364 5960
6515 8129 8836
6th Prize Rs.50/-
0016 1153 3380 4735 6127 7488 8885
0153 1415 3416 4899 6138 7493 8899
0184 1560 3502 5001 6353 7547 9031
0299 1659 3702 5076 6453 7551 9115
0377 1816 3704 5107 6538 7577 9317
0459 2295 3748 5149 6641 8123 9411
0508 2312 3852 5230 6735 8159 9660
0581 2363 3914 5308 6821 8179 9724
0666 2372 3961 5332 6894 8214 9825
0681 2679 3969 5425 6984 8250 9915
0753 2777 4204 5447 7188 8482
0846 2780 4304 5675 7243 8524
1040 3103 4314 5961 7281 8572
1069 3141 4568 6030 7315 8658
1111 3191 4592 6040 7480 8706

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 685842
2nd Prize Rs.7000/- 26214
3rd Prize Rs.3500/-
01777 39698 49450 68262 85673
87672 88667 88793 95278 98900
4th Prize Rs.200/-
0200 1063 1932 3781 4297 5294 6415
7604 8254 8439
5th Prize Rs.100/-
0293 1209 1564 2629 3741 6385 6668
7451 7780 8140
6th Prize Rs.50/-
0119 1665 3205 4594 5729 6925 8513
0158 1742 3283 4611 5911 6948 8905
0373 1769 3286 4673 6090 6957 8948
0399 2054 3609 4682 6165 7053 9031
0500 2154 3744 4765 6190 7329 9278
0558 2215 3763 4828 6245 7447 9374
0618 2217 4151 4834 6258 7751 9486
0725 2284 4203 4837 6288 7881 9673
0837 2532 4247 4980 6351 8038 9847
0914 2651 4263 5115 6405 8045 9909
1042 2661 4273 5216 6422 8191
1176 2738 4393 5347 6679 8213
1289 2776 4452 5393 6687 8356
1556 3054 4467 5424 6877 8454
1600 3169 4487 5522 6923 8457

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 922939
2nd Prize Rs.7000/- 77212
3rd Prize Rs.3500/-
15343 15693 28385 36010 40259
53044 81129 90892 94768 98975
4th Prize Rs.200/-
0076 0332 1082 3368 4077 5174 5276
5733 8605 9663
5th Prize Rs.100/-
0284 3346 3347 5732 6183 6292 6859
7224 7285 7841
6th Prize Rs.50/-
0030 1896 3043 4608 5974 7516 8979
0205 1915 3153 4663 6060 7541 9060
0435 1989 3183 4754 6130 7694 9153
0530 2179 3276 4792 6441 7859 9372
0571 2303 3418 4856 6497 7877 9378
0612 2561 3543 5028 6508 7976 9673
0692 2621 3581 5042 6569 8429 9747
0717 2643 3592 5048 6635 8436 9754
0784 2699 3639 5050 6726 8469 9882
0847 2760 3691 5273 6849 8488 9891
0887 2800 3734 5287 7070 8586
1031 2836 3817 5315 7103 8752
1045 2934 4117 5327 7151 8832
1061 2985 4266 5779 7399 8890
1845 3006 4574 5837 7493 8931

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 435261
2nd Prize Rs.7000/- 58769
3rd Prize Rs.3500/-
16226 20377 28999 31458 47970
59112 66490 70499 78490 79427
4th Prize Rs.200/-
0211 1985 3597 6519 7070 7398 7431
8028 8964 9942
5th Prize Rs.100/-
2027 3899 4732 5899 6764 6910 8121
8438 8572 9704
6th Prize Rs.50/-
0030 1101 1882 4148 6230 7743 9024
0064 1125 1918 4274 6390 7808 9175
0097 1220 2139 4477 6749 7864 9235
0109 1252 2370 4481 6824 7963 9260
0117 1266 2383 4505 6893 7996 9266
0185 1329 2601 4511 6919 8172 9324
0264 1374 2641 4695 6957 8186 9575
0265 1527 2859 4783 7050 8465 9623
0346 1637 3631 5071 7243 8483 9666
0416 1662 3777 5206 7263 8583 9778
0774 1663 3794 5274 7284 8755
1033 1685 3810 5451 7344 8969
1044 1724 3824 5648 7417 8997
1067 1800 3954 5796 7517 9005
1074 1877 4125 6182 7663 9022

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:31/01/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 831444
2nd Prize Rs.7000/- 75546
3rd Prize Rs.3500/-
18878 29490 31929 42702 53443
53629 64279 75177 86348 97399
4th Prize Rs.200/-
1156 1385 2167 4633 5427 6157 6346
7090 7819 9918
5th Prize Rs.100/-
0016 1239 1460 1732 2544 2850 4044
4912 5032 5289
6th Prize Rs.50/-
0036 1680 2768 4192 5698 7298 8803
0060 1707 2840 4305 5778 7482 8871
0129 1798 2889 4334 5963 7816 8989
0136 1921 2935 4412 5972 7926 9010
0541 1922 2985 4530 6162 8050 9028
0555 1936 3024 4673 6223 8079 9138
0605 1937 3040 4927 6493 8134 9291
0827 2139 3213 5060 6560 8225 9315
0828 2309 3363 5082 6711 8274 9826
0996 2326 3364 5163 6729 8415 9891
1002 2394 3424 5216 6758 8426
1480 2454 3529 5313 6797 8475
1564 2519 3670 5315 6931 8571
1596 2536 4099 5447 6984 8579
1608 2672 4151 5464 7215 8718

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 574148
2nd Prize Rs.7000/- 96872
3rd Prize Rs.3500/-
17375 17974 28147 39172 39845
41521 52250 63641 74331 85917
4th Prize Rs.200/-
0537 0881 1243 3520 4416 7402 7837
7938 8402 8596
5th Prize Rs.100/-
0749 1224 1779 2700 4105 5347 8484
9086 9363 9481
6th Prize Rs.50/-
0115 1554 3242 4874 6509 8045 9068
0141 1609 3510 5112 6554 8049 9087
0154 1744 3624 5466 6566 8138 9133
0164 2001 3644 5471 6812 8159 9227
0279 2124 3688 5565 6822 8291 9276
0428 2153 3708 5684 6877 8326 9302
0507 2211 3754 5770 6903 8468 9310
0585 2237 4024 5970 7001 8519 9659
0588 2273 4123 6045 7048 8542 9944
0696 2358 4440 6337 7053 8644 9947
0883 2597 4532 6358 7345 8667
1261 2679 4587 6371 7484 8771
1387 2848 4733 6412 7659 8871
1403 2918 4750 6414 7963 8927
1404 3115 4835 6420 8020 8989

# రాష్ట్రంలో సీఎం జగన్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

## సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణు




**విజయవాడ, జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, కుతంత్రాలు పన్నినా సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్ ప్రభుత్వ ఘనవిజయాన్ని ఆపలేరని ఏపీ సమాచారశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ(వేణు) వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత 2.20లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలన్నింటిని భర్తీ చేసే క్రమంలోనే డీఎస్సీని నిర్వహిస్తున్నామన్నారు. బీసీ కులగణను పవన్ కల్యాణ్ తప్పుపట్టడాన్ని ఆయన తీవ్ర అంశంగా పరిగణించాలన్నారు. ఎందుకు పవన్ ఈ డిమాండ్ చేస్తున్నారు. పేదలకు మంచి జరుగుతుంటే పవన్ తప్పు పడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎవరెన్ని బాణాలు వేసినా ,బండలేసినా సీఎం జగన్‌కు అవి హారాలుగా మారుతున్నాయన్నారు. ఇప్పుడు 175 మాలలు జగన్ మెడలో వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయన రాష్ట్రమంత్రి మండలి సమావేశం అనంతరం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ పేదల గురించి, వారి అభ్యున్నతి గురించి ఆలోచిస్తారన్నారు. మధ్యతరగతి జనం బాగుండాలని భావిస్తారన్నారు. ఆ దిశలోనే చర్యలుంటాయన్నారు. అందుకే జనగణన జరుగుతుందన్నారు. అనుకున్న నిర్దిష్ట లక్ష్యాలకు ఇది పూర్తవుతుందన్నారు, చంద్రబాబు ఎన్నడు పేదల సంక్షేమం పట్టదన్నారు. జనగణనకు అడ్డుపడాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. ఆయనకు రాష్ట్ర ప్రజలు మరో పర్యాయం తీవ్రస్థాయిలో బదులు చెబుతారన్నారు. మంత్రి మండలి సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆజేయూకెటికి రిజిస్ట్రార్ పోస్టు ఏర్పాటుకు అందులో భాగంగా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఉద్యోగాల కల్పన విషయంలో తాము ప్రభుత్వ మంచి ఫలితాలను సాధించిందని మంత్రి వేణు స్పష్టం చేసారు .మహిళా చేయూతకు తమ ప్రభుత్వం పూర్తి స్థాయి ప్రయోజనం కల్పిస్తుందన్నారు. వారికి వచ్చే నెలల్లో రూ.5000లకుపైగా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘనస్వాగతం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 31, ప్రభాతవార్త:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం 13,14,మరియు 15 స్నాతకోత్సవాల్లో భాగంగా ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విచ్చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి డైట్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నందు జిల్లా కలెక్టర్ కె.మాధవీలత, ఇతర అధికారులు బుధవారం మధ్యాహ్నం గైట్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. తొలిసారి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి పుష్పగుచ్చాలు అందించిన స్వాగతం పలికారు. వారిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, వైస్ ఛాన్స్‌లర్ ప్రో. కె.పద్మరాజు, ఆర్డీఓ ఏ.చైత్ర వర్షిణి, ఇతర అధికారులు, గైట్ కళాశాల ప్రతినిధులు, తదితరులు ఘన స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొని రాజమహేంద్రవరం నగరంలోని నన్నయ యూనివర్సిటీ అతిథి గృహానికి చేరుకున్నారు.

# రాష్ట్రంలో మొరాయిస్తున్న సర్వర్లు, ఆగిన రిజిస్ట్రేషన్‌సేవలు

**విజయవాడ, జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దాంతో రిజిస్ట్రేషన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. సర్వర్లు రెండు రోజులుగా మొరాయిస్తుండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి,.కాసేపు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనుకుంటే ఇంతలోనే సర్వర్లు పనిచేయడం లేదం టున్నారు. రిజిస్ట్రేషన్ సంబంధిత అప్లికేషను ఓపెన్ అవకపోవడంతో ప్రక్రియ ముందుకు కదలడం లేదు, బుధవారం సర్వర్లు పూర్తిగా షట్‌డౌన్ అయ్యాయి, సర్వర్లు షట్‌డౌన్ కావడంతో రిజిస్ట్రేషను సేవలు నిలిచిపోయాయి, దీంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు .విజయవాడ పటమట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రోజుకి 70 నుంచి 80 రిజిస్ట్రేషన్లు అవ్వాల్సి ఉంది. అయితే వాటిలో సగం కూడా అవ్వని పరిస్థితులున్నాయి, వారం రోజులుగా దాదాపు రాష్ట్రం అంతటా వివిధ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఇదే పరిస్థితి ఉందంటున్నారు.

# ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఊహించుకుంటున్నారు, నేను పార్టీ మారను : బాలినేని శ్రీనివాసరెడ్డి

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఊహించుకుని రాసుకుంటున్నారు. నేను పార్టీ మారుతున్నాని చేస్తున్న ప్రచారం అవాస్తవం మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అని కొట్టిపారేశారు. తాను పార్టీకి విధేయున్ని అన్నారు. కొన్ని అంశాలపై సీఎం జగన్‌తో తన మనోభావాలు పంచుకుంటా నన్నారు. తాను ఆయన అసంతృప్తితో ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో రావడం దారుణమన్నారు. తానేప్పుడు పార్టీ వ్యవహారాలు, తన అభిప్రాయాలను ఏ మీడియా దగ్గర మాట్లాడలేదన్నారాయన. ఒంగోలులో 25 వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేయాలనేది. నా ఆశ అన్నారు. ఎంపీ సీటు విషయంలో అన్ని నియోజవర్గాల అభ్యర్థులకు బాగుంటుందనే మాగుంట శ్రీనివాసుల రెడ్డి కోసం ప్రయత్నం చేశా. మిగతా నియోజకవర్గాల ఇంఛార్జీలు, ఎమ్మెల్యేలు పట్టీపట్టనట్లున్నారు. అధిష్టానం దృష్టిలో నేను ఒక్కడినే ప్రశ్నించినట్లవుతోంది. నేను అందరి శ్రేయస్సు కోసం అడుగుతున్నా. మిగతావాళ్లకు పట్టనప్పుడు నాకు మాత్రం ఎందుకు ? అని ప్రశ్నించారు తాను అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నా ఒంగోలు నియోజకవర్గ పేదల కోసం ప్రయత్నం చేసుకున్నా. వాళ్లు పట్టించుకోనప్పుడు నాకు మాత్రం ఎందుకు? అని ఎదురు ప్రశ్నించారు బాలినేని నేను సీఎం వైఎస్ జగన్ పిలిస్తే వెళ్లనన్నానని చెప్పటం కరెక్ట్ కాదన్నారు. నేనే పార్టి మారుతున్నానని చేస్తున్న ప్రచాం అవాస్తవమన్న ఆయన నేను ఏ మీడియాతో మాట్లాడలేదు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఊహించుకుని రాసుకుంటున్నారు.

నేను ఒంగోలు ప్రజలకు ఇచ్చన మాట నిలబెట్టుకోవటం కోసం పనిచేస్తాను అని స్పష్టం చేశారు. ఇక ఏ ఎంపీ అభ్యర్థి వచ్చినా నాకు ఏ అభ్యంతరం లేదు. నా పని నేను చేసుకుంటానని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి. తెలిపారు.

# ప్రజా సంక్షేమం,అభివృద్ధే వైఎస్సార్ కాంగ్రెస్ అజెండా

## ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాల వారి అభ్యున్నతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అజెండాగా పనిచేస్తోందని, మనదేశంలో ఏరాష్ట్రంలో కూడా జరుగని అభివృద్ధి పనులు మన రాష్ట్రంలోనే జరుగుతున్నాయని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురంలో మంగళవారం రూ.50 లక్షల ఎస్‌టి నిధులతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్లను ప్రారంభించటంతోపాటు 100 మంది లబ్ధిదారులకు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పట్టాలను విప్ ఉదయభాను పంపిణీచేశారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో రూ.1.61 కోట్లతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బికె కేంద్ర, తిరుమలగిరి నుండి చిల్లకల్లు వరకు ఏర్పాటుచేసిన రోడ్డు తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లీనిక్‌ల ఏర్పాటుతో గ్రామ స్వరాజ్యానికి నాంది పలికిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. గడచిన ఐదేండ్ల కాలంలో నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వం అందించిన అభివృద్ధి-సంక్షేమ పథకాలే తిరిగి అధికారానికి చేరువ చేస్తాయని ధీమా వ్యక్తంచేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన నందునే ప్రజల ముందుకు మరోసారి వస్తున్నామని అన్నారు. రెండు నెలల్లో రానున్న ఎన్నికల్లో సామినేని ఉదయభాను 25 వేల ఓట్లతో గెలుపొందటం ఖాయమని, అభివృద్ధి పనులు నిర్వహించటంలో ఉదయభానుకు సాటి మరొకరు లేరని విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. సోమవారం రాత్రి పట్టణశివారులోని బి కన్వెన్షన్ హాలులో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాబోవు ప్రభుత్వంలో ఉదయభానును మంత్రిగా చూస్తామన్నారు. జగ్గయ్యపేట చరిత్రలో నిలిచిపోయే ఉదయభానుకు ప్రజలు ఈ ఎన్నికల్లో విజయం అందించి మరింత అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ వద్ద ఎంపి నిధులు రూ.23 లక్షలతో ఏర్పాటుచేసిన 4 నీటి ట్యాంకర్లను, 2 కొత్త ట్రాక్టర్లను, 7వ వార్డు ఆర్టీసి కాలనీలో ఎంపి నిధులు రూ.70 లక్షలతో నిర్మించిన స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్ర భవనాన్ని, జగ్గయ్యపేట-చిల్లకల్లు మధ్య 5 కిలో మీటర్లమేర రూ.1 కోటితో ఏర్పాటుచేసిన ఫోరల్‌లైన్ డివైడర్‌పై సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ప్రారంభించారు.



**అభివృద్ధి పథకాలను ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 24.01.2024
... 08.02.2024 ... www.eprocurement.gov.in ... ఫోను నెం: 9440818526.
DIPR.No. 12703/CL/Advt/1/1/2022-23 తేది: 31.01.2024

# టెట్ దరఖాస్తులు నేటి నుంచి స్వీకరణ

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. ఈ క్రమంలో రెండు పరీక్షలను విడివిడిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో టెట్ పరీక్షకు ఫిబ్రవరి ఒకటి నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా పరీక్షల షెడ్యూల్ నిర్ణయిస్తారు. ఒక వేళ టెట్‌కు దరఖాస్తులు భారీగా వస్తే పరీక్షల నిర్వహణకే 15 రోజులు పట్టే అవకాశం ఉంది. టెట్ తర్వాత 10-15 రోజులు కాస్త అటు ఇటుగా డీఎస్సీకి దరఖాస్తులు స్వీకరణ, అనతరం పరీక్షల నిర్వహణ చేపట్టాలని ప్రభుత్వం ప్రాధమికంగా నిర్ణయించింది. మొత్తం 6 వేల పోస్టులను డీఎస్సీలో భర్తీ చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య, టెట్, డీఎస్సీకి సంబంధించి జనవరి 31న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపనున్నారు. అనంతరం వెనువెంటనే షెడ్యూల్ ప్రకటిస్తారు. మొదటి టెట్ నిర్వహించి ఫలితాలు ఇచ్చిన తర్వాత డీఎస్సా పరీక్ష నిర్వహించనున్నారు. కాగా డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.. ఈ సారి టెట్, డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ ఆధారంగా నిర్వహించనున్నారు. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటి) పోస్టులకు పేపర్-1, స్కూల్ అసిస్టెంట్లకు పేపర్-2 విడివిడిగా టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఎస్జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు డీఈడీ లేదా నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఓసీలకు ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు 45 శాతం మార్కులు ఉన్నవారు మాత్రమే టెట్ రాసేందుకు అర్హులు స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులైన అభ్యర్థులకు డిగ్రీలో 40 శాతం అర్హత మార్కులు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దీనిని ఈ ఒక్కసారి మాత్రమే అనుమతిస్తామని, తదుపరి జరిగే డీఎస్సీ పరీక్షలకు ఇది వర్తించదని స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2018లో చివరిసారిగా డీఎస్సీ నిర్వహించారు. అప్పట్లో మొత్తం 7,902 పోస్టులకు ప్రకటన ఇచ్చారు. ఈ పోస్టులకు 6.08 లక్షల మంది దరఖాసునత చేసుకున్నారు. గతంలో ఎస్జీటీ పోస్టులకు కూడా బీఈడీ చేసిన వారికి అర్హత కల్పించారు. దీంతో ఈ పోస్టులకు డీఎస్సీ, టెట్ కలిపి ఒకేసారి 100 మార్కులకు నిర్వహించారు. టీజీటీ వారికి ఆంగ్ల భాషలో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. అయితే ఈసారి మాత్రం టెట్, డీఎస్సీ పరీక్షలను విడివిడిగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# రాష్ట్రంలో 21 మంది అదనపు ఎస్పీ స్థాయి పోలీసు అధికారుల బదిలీ

**విజయవాడ, జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది అదనప ఎస్పీ స్థాయి అధికారులను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. టిపి విఠలేశ్వరరావు క్రైమ్స్ ఎస్‌కెఎల్‌ను ఏసీబీ అడిషనల్ ఎస్పీగాను, తిప్పస్వామి అడ్మినిస్ట్రేటర్ ఎస్‌కెఎల్‌ను అప్పా అడిషినల్ ఎస్పీగాను, డీజీపీ కార్యాలయ పరిధిలో వెయిటింగ్‌లో ఉన్న ఐ.సుధాకర్‌ను కడప అడిషనల్ ఎస్పీగాను, ఎస్, వెంకటేశ్వరరావు ఎస్ఐబీ విజయనగరంను అడిషినల్ డీసీపీ విశాఖకు, డాక్టర్ ప్రేమ్ కాజల్ కాకినాడ అడిషినల్ ఎస్పీని శ్రీకాకుళంకు, పాడేరు ఎఎస్ఆర్ అనుసంధాన ఎసీబీ అడిషినల్ ఎస్పీ అనిల్‌కుమార్‌ను రాజమండ్రి అడిషినల్ ఎస్పీగాను, తూర్పుగోదావరి క్రైమ్స్ అడిషినల్ ఎస్పీని కృష్ణా జిల్లా అడిషినల్ ఏస్పీగాను, జీ.స్వప్నరాణి అడిషినల్ ఎస్పీని ఏలూరుకు, ఎంవీవీ భాస్కరరావును కాకినాడకు, వెయింటింగ్‌లో ఉన్న ఎవి సుబ్బరాజును చిత్తూరు అడిషినల్ ఎస్పీగాను, జీవి రమణమూర్తి డీసీపీ విజయవాడను గుంటూరు అడిషినల్ ఎస్పీగాను, సిహెచ్ లక్ష్మిపతిని పల్నాడు అడిషినల్‌ఎస్పీగాను, ఆర్.శ్రీహరిబాబు కృష్ణాను విజయవాడ సీటీఎఫ్‌కు, కె.సుప్రజన గుంటూరు అడ్మినిస్ట్రేషన్ నుంచి ఏసీబి అడిషినల్ ఏస్పీగాను, చిత్తూరు ఎస్ఐబీ ఎస్పీ శ్రీలక్ష్మిని కాకినాడకు, కడప నుంచి కె.ప్రవీణ్‌కుమార్‌ను నంద్యాల ఎఎస్పీగాను, జి, వెంకటరాముడిని నంద్యాల నుంచి కడపకు, టి.కనకరాజు వెయిటింగ్ నుంచి విజయవాడ అడిషినల్ డీసీపీ. బి.ఉమామహేశ్వరరావును శ్రీకాకుళం అడిషినల్ ఎస్పీగాను, నాగేంద్రుడును విశాఖ నుంచి అక్కడే ఎసీబీ అడిషినల్ ఎస్పీగా నియమిస్తున్నారు.

# జీరుపాలెంలో విషాదం - అనుమానాస్పదంగాచిన్నారి భవాని మృతి

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), జనవరి 31ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం మండలం జీరుపాలేం గ్రామంలో బుధవారం విషాదం చోటు చేసుకుంది. మత్స్యకార కుటుంబమైన ఒకే కుటుంబానికి చెందిన సికోటి భవాని (8) అనే చిన్నారి అక్కడికక్కడే మృతి చెందగా బర్రి లక్ష్మి (55), సికోటి సంధ్య (29), రాజు (10) అపస్మారకస్థితిలో పడి ఉన్నారు. భర్త నాగరాజు సముద్రంలో చేపల వేటకు వెళ్లే సమయంలో ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటనపై పలు అనుమానాలు రేకెత్తించాయి. వీరు విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు పుకార్లు పుట్టుకొచ్చాయి. చిన్నారి భవ్యశ్రీ సంఘటన స్థలంలోనే మృతి చెందగా అపస్మారక స్థితిలో పడి ఉన్న సికోటి రాజు, బర్రి లక్ష్మి, సికోటి సంధ్యలను హుటాహుటీనా శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి జెఆర్‌పురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి రామచంద్రరరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. జెఆర్‌పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో జీరుపాలేం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు గల కారణాలు ఏమై ఉంటాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రౌడీలతో భయభ్రాంతులకు గురిచేస్తున్న వైఎస్సార్సీ

## -రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం: 'కన్నా' ధ్వజం

**సత్తెనపల్లి (అచ్చంపేట-పల్నాడుజిల్లా), జనవరి 31, ప్రభాతవార్త :** ఎన్నికల సమయం రాబోతున్న తరుణంలో తప్పుడుకేసులు బనాయించి ఇబ్బంది పెట్టిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు నేడు రౌడీలు గూండాలు, తాగుబోతులతో అలజడులు సృష్టించి టిడిపి కేడర్‌ను భయంభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని పల్నాడుజిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు..


## CSB Bank
Trusted Heritage Smart Future

### PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 13th February 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 30-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | VIZIANAGARAM | KINTHADA RAJASEKHAR | 4340693 | 1 | 27772.94 | 6.1 |
| 2 | VIZIANAGARAM | CHINTHALA VEERA BABU | 4372558 | 1 | 204006.83 | 54.3 |
| 3 | VIZIANAGARAM | PATHIVADA NAVEEN KUMAR | 4393318 | 2 | 1002488.5 | 210.9 |
| 4 | VIZIANAGARAM | ARASADA RAJANI KUMARI | 4398284 | 1 | 53261.25 | 11.4 |
| 5 | VIZIANAGARAM | ROUTHU SIVA DURGA PRAVEEN KUMAR | 4412848 | 1 | 43623.87 | 11 |
| 6 | VIZIANAGARAM | YELLANKI PAVAN KALYAN | 4417176 | 1 | 173418.37 | 36.1 |
| 7 | VIZIANAGARAM | MUDRAGADA LAVANYA | 4420780 | 1 | 1354951.6 | 281.3 |
| 8 | VIZIANAGARAM | BONI SUDHAKAR | 4433943 | 1 | 183209.96 | 41.5 |
| 9 | VIZIANAGARAM | ADDEPALLI SEETHADEVI | 4474147 | 1 | 108244.16 | 25.3 |
| 10 | VIZIANAGARAM | KONNA SURYA NARAYANA | 4485278 | 1 | 110771.81 | 26.8 |
| 11 | VIZIANAGARAM | GEDDAM ESWARARAO | 4487996 | 2 | 92470.73 | 19.6 |
| 12 | VIZIANAGARAM | KADANGALA ANAND | 4488868 | 1 | 131431.7 | 28 |
| 13 | VIZIANAGARAM | KONARI JYOTHSNA DEVI | 4498750 | 3 | 2189183.9 | 460.7 |
| 14 | VIZIANAGARAM | KANTUBUKTA ANAND | 4508653 | 2 | 321331.54 | 66.3 |
| 15 | VIZIANAGARAM | CHINTADA SATYAVATHI | 4520110 | 2 | 141693.07 | 30.4 |
| 16 | VIZIANAGARAM | BHEESETTI RAMACHANDRARAO | 4525703 | 1 | 55323.74 | 12.1 |
| 17 | VIZIANAGARAM | VARIPILLI KRISHNA RAO | 4542332 | 1 | 33079.86 | 7 |
| 18 | VIZIANAGARAM | KANUGULA KRISHNAVENI | 4550449 | 3 | 337898.67 | 72.3 |
| 19 | VIZIANAGARAM | MAHANTI RAMANA | 4562473 | 1 | 174191.81 | 36.2 |
| 20 | VIZIANAGARAM | VAGISETTY RAJU | 4566605 | 1 | 42764.5 | 12 |
| 21 | VIZIANAGARAM | SHIVA LAVANYA PALLA | 4571692 | 2 | 415969.7 | 86.5 |
| 22 | VIZIANAGARAM | DUDDU SATYANARAYANA | 4597944 | 1 | 163889.93 | 34.8 |
| 23 | VIZIANAGARAM | YADAGIRI SWAMI | 4601109 | 1 | 154842.82 | 33.6 |
| 24 | VIZIANAGARAM | NAGARATHNAM BHIMARASETTI | 4606754 | 1 | 337443.65 | 74 |
| 25 | VIZIANAGARAM | CHINTHADA RAVI | 4614615 | 1 | 137695.53 | 28.6 |
| 26 | VIZIANAGARAM | MAJJI RAMBABU | 4617847 | 1 | 51264.99 | 11.7 |
| 27 | VIZIANAGARAM | KALIGI PARVATHI | 4622976 | 1 | 112880.43 | 23.7 |
| 28 | VIZIANAGARAM | MANYALA JAYA | 4630498 | 1 | 122774.63 | 28 |
| 29 | VIZIANAGARAM | SARIPILLI SANKAR RAO | 4636346 | 1 | 195123.72 | 42.5 |
| 30 | VIZIANAGARAM | KANDI HYMAVATHI | 4639683 | 1 | 44922.51 | 10.3 |
| 31 | VIZIANAGARAM | MEESALA ASHOK | 4642540 | 1 | 15413.5 | 4 |
| 32 | VIZIANAGARAM | YELUSURI RAJENDHARA KUMAR | 4645093 | 1 | 100038.05 | 20.8 |
| 33 | VIZIANAGARAM | LANKILAPALLI MAHESH | 4647152 | 2 | 86170.73 | 18.7 |
| 34 | VIZIANAGARAM | AKKIVARAPU ANANTH KUMAR | 4649419 | 4 | 337070.38 | 71.2 |
| 35 | VIZIANAGARAM | DOMPAKA RAMANAMMA | 4656971 | 1 | 67190.29 | 14.4 |
| 36 | VIZIANAGARAM | SAIRIGAPU MEENAKSHI | 4658505 | 1 | 137449.18 | 28.4 |
| 37 | VIZIANAGARAM | DOWRLA SATYANARAYANAMMA | 4662676 | 1 | 181694.17 | 47.2 |
| 38 | VIZIANAGARAM | NANDHA BINDUMADHAVI | 4667827 | 1 | 42687.23 | 11.9 |
| 39 | VIZIANAGARAM | CHENNA VINAY | 4668615 | 1 | 54618.55 | 11.6 |
| 40 | VIZIANAGARAM | GUSIRI HARIKRISHNA | 4670908 | 2 | 253887.68 | 56.6 |
| 41 | VIZIANAGARAM | KOTLA MAHESH | 7373299 | 1 | 162950.52 | 36.2 |
| 42 | VIZIANAGARAM | MADDILA GOWRI | 7392981 | 1 | 159469.94 | 34 |
| 43 | VIZIANAGARAM | KALIVARAPU RAJU | 7402548 | 1 | 252727.97 | 64.7 |
| 44 | VIZIANAGARAM | GODABA UMA KUMARI | 7403092 | 3 | 332797.15 | 72.3 |
| 45 | VIZIANAGARAM | PADMANABHAM MADHAN KUMAR | 7419384 | 1 | 91867.53 | 34.3 |
| 46 | VIZIANAGARAM | YERUBOTHULA RAJA SEKHAR | 7422151 | 1 | 485431.21 | 98.7 |
| 47 | VIZIANAGARAM | APPALABATTULA MADHUSUDHANARAO | 7484130 | 1 | 368589.22 | 89.1 |
| 48 | VIZIANAGARAM | BUGATHA SUBHADRA | 7488958 | 1 | 87973.37 | 20.2 |
| 49 | VIZIANAGARAM | KANTUBHUKTA JAGADEESH | 7493416 | 1 | 58101.12 | 12 |
| 50 | VIZIANAGARAM | HANUMANTU SRAVYA | 7528486 | 2 | 542595.91 | 121.1 |
| 51 | VIZIANAGARAM | SAKHINETI ANANTHA RAJU | 7535923 | 1 | 197871.48 | 42.7 |
| 52 | VIZIANAGARAM | KETALA LEELA RAM PRANEETH | 7549545 | 1 | 234891.78 | 52.7 |
| 53 | VIZIANAGARAM | KONNA REVATHI | 7563512 | 1 | 83621.47 | 23.3 |
| 54 | VIZIANAGARAM | RAVUPALLI RENUKA | 7586574 | 1 | 632543.29 | 135.1 |
| 55 | VIZIANAGARAM | VAZRAPU KAMESWARI | 7597987 | 1 | 928446.13 | 227.2 |
| 56 | VIZIANAGARAM | RAGHUPATRUNI ROSE KANTHA | 7609759 | 1 | 482682.36 | 107.5 |
| 57 | VIZIANAGARAM | KADAGALA GOVINDA | 7612449 | 1 | 25886.03 | 5.7 |
| 58 | VIZIANAGARAM | PUTTA VENKATA RAO | 7624601 | 1 | 19752.81 | 4.6 |
| 59 | VIZIANAGARAM | DUPPALAPUDI VARALAXMI | 7624653 | 1 | 261443.2 | 55.7 |
| 60 | VIZIANAGARAM | SARIPILLI SUNEEL KUMAR | 7638569 | 1 | 41461.21 | 10.3 |
| 61 | VIZIANAGARAM | YAJJIPURAPU BHARATKUMAR | 7686799 | 3 | 569181.78 | 119.2 |
| 62 | VIZIANAGARAM | PACHIGULLA AKHILESH MURTHY | 7728319 | 1 | 1644975.8 | 349.7 |
| 63 | VIZIANAGARAM | LENKA GANESHWAR RAO | 7740631 | 1 | 1361649.5 | 280.8 |
| 64 | VIZIANAGARAM | BALAGAM RAMANA | 7740725 | 1 | 452814.28 | 94 |
| 65 | VIZIANAGARAM | KALLIVARAPU SAKUNTHALA | 7748822 | 1 | 763400.02 | 158.6 |
| 66 | VIZIANAGARAM | TADELA SURYANARAYANA | 7753734 | 1 | 38114.88 | 8.2 |
| 67 | VIZIANAGARAM | BHEEMA YOGITHA | 7754765 | 1 | 427985.89 | 92.4 |
| 68 | VIZIANAGARAM | TALABATTULA ARUNA | 7755622 | 1 | 364379.82 | 87.2 |
| 69 | VIZIANAGARAM | GOWRI SANKARARAO MAJJI | 7756566 | 1 | 542424.52 | 117.9 |
| 70 | VIZIANAGARAM | NEYIGAPULA VENKATA SAI SATYA SANTOSH | 7757082 | 1 | 90157.19 | 18.9 |
| 71 | RAJAM | KIMIDI APPLANAIDU | 4313890 | 1 | 50212.08 | 20.7 |
| 72 | RAJAM | VETURI SURESH | 4314065 | 1 | 258402.74 | 64.2 |
| 73 | RAJAM | KOSURU SRAVANI | 4319523 | 1 | 127276.57 | 26.55 |
| 74 | RAJAM | NANDAMUDI VENKATESH | 4324018 | 1 | 182098.32 | 37.28 |
| 75 | RAJAM | CHEVVURI MURLIKRISHNA | 4342758 | 1 | 2720525.6 | 569.12 |
| 76 | RAJAM | SASAPU TAVITI NAIDU | 4343614 | 1 | 185894.44 | 38.61 |
| 77 | RAJAM | JAJIMOGGALA VENKATA BHARGAV | 4371364 | 1 | 73164.52 | 15.07 |
| 78 | RAJAM | VAVILPALLI RAMAKRISHNA | 4377471 | 2 | 289548.71 | 59.5 |
| 79 | RAJAM | GANTA DAMODHARARAO | 4379368 | 1 | 17586.98 | 3.99 |
| 80 | RAJAM | GAVARA APPALA NAIDU | 4386310 | 1 | 28860.31 | 6 |
| 81 | RAJAM | KONNA NARASIMHARAJU | 4389557 | 2 | 83351.85 | 17.9 |
| 82 | RAJAM | PITCHUKA RANJIT KUMAR | 4406050 | 1 | 46560.06 | 9.51 |
| 83 | RAJAM | PISINI VENKATARAMANA | 4416420 | 1 | 397897.98 | 81.24 |
| 84 | RAJAM | REDDI RAMESH | 4417790 | 1 | 138350.14 | 28.37 |
| 85 | RAJAM | NARAVA ESWRA RAO | 4417815 | 1 | 227367.79 | 46.25 |
| 86 | RAJAM | ABOTULU KONDALARAO | 4418673 | 1 | 128836.73 | 31.71 |
| 87 | RAJAM | SHEKE SANJITH PARVINI | 4423251 | 2 | 347171.56 | 70.7 |
| 88 | RAJAM | BOMMALI BABURAO | 4435958 | 1 | 154723.7 | 37.8 |
| 89 | RAJAM | GANGADA MAHESWARARAO | 4443164 | 1 | 50477.51 | 10.67 |
| 90 | RAJAM | RAJUGIRI SATHEESH BABU | 4444021 | 1 | 57486.75 | 11.61 |
| 91 | RAJAM | GEDELA SWATHI | 4445680 | 1 | 141132.61 | 30.02 |
| 92 | RAJAM | KIMIDI SRITULASI | 4450090 | 1 | 198911.28 | 47.53 |
| 93 | RAJAM | CHILLA UMAMAHESWARA RAO | 4456237 | 1 | 33079.63 | 6.7 |
| 94 | RAJAM | KUNDA SIVA | 4472849 | 1 | 87701.35 | 21.3 |
| 95 | RAJAM | BONUMADDI SRINIVASARAO | 4473522 | 1 | 81074.57 | 16.59 |
| 96 | RAJAM | DARA RAVIKUMAR | 4485510 | 1 | 40794.23 | 8.58 |
| 97 | RAJAM | MALLIPEDDI GOVINDARAJU | 4491033 | 1 | 264364.06 | 65.9 |
| 98 | RAJAM | SUSAPU | 4497155 | 1 | 89624.66 | 18.23 |
| 99 | RAJAM | PATNALA KONDARAJU | 4498668 | 2 | 605914.58 | 123.85 |
| 100 | RAJAM | BALAGA NARESH | 4505923 | 1 | 46939.83 | 9.78 |
| 101 | RAJAM | AGETI APPANNA | 4509910 | 1 | 352786.09 | 72 |
| 102 | RAJAM | BENDU SATYAVANI | 4514863 | 1 | 108857.48 | 23.2 |
| 103 | RAJAM | VURLLANKULA RAMBABU | 4522438 | 1 | 77380.25 | 17.68 |
| 104 | RAJAM | GADILLA KALYANI | 4523146 | 2 | 206574.58 | 45.85 |
| 105 | RAJAM | ROUTHU GANAPATHI | 4530822 | 1 | 162018.05 | 32.75 |
| 106 | RAJAM | TIRLANGI GANGARAJU | 4545054 | 1 | 11187.13 | 2.7 |
| 107 | RAJAM | JAKKAM PUDI NAGA MALLESWARARAO | 4554507 | 1 | 91760.2 | 21.97 |
| 108 | RAJAM | POGIRI PARAMESWARA RAO | 4560702 | 1 | 114913.79 | 23.45 |
| 109 | RAJAM | MANAM MURALIDHAR | 4562149 | 2 | 468995.94 | 95.48 |
| 110 | RAJAM | MOYYI SRIHARI RAO | 4562520 | 2 | 787373.96 | 159.29 |
| 111 | RAJAM | PILAKA YESU | 4603153 | 1 | 22080.87 | 5.16 |
| 112 | RAJAM | GEDDHA PAIDINAIDU | 4617637 | 1 | 481922.11 | 97.34 |
| 113 | RAJAM | BHATTARA GEETHA | 4621828 | 1 | 161792.7 | 33.54 |
| 114 | RAJAM | AKULA GOWRI | 4629836 | 1 | 86270.15 | 21.5 |
| 115 | RAJAM | TADDI RAMANA | 4640570 | 1 | 76364.82 | 15.87 |
| 116 | RAJAM | SASAPU APPALA NAIDU | 4640817 | 1 | 99724.54 | 20.8 |
| 117 | RAJAM | SONAYILA SRINIVASARAO | 4642511 | 3 | 219075.65 | 45.13 |
| 118 | RAJAM | MUGADA SRINU | 4642907 | 1 | 42990.4 | 8.79 |
| 119 | RAJAM | VYSYARAJU SAI RAJU | 4643104 | 1 | 113939.4 | 23 |
| 120 | RAJAM | LABHANA SANYASI NAIDU | 4644510 | 1 | 22239.01 | 5.1 |
| 121 | RAJAM | MUDIDANA SANGARAO | 4645702 | 1 | 219430.43 | 45.54 |
| 122 | RAJAM | SASAPU MOHANA RAO | 4645905 | 2 | 126917.5 | 25.65 |
| 123 | RAJAM | KARRI BHASKARA RAO | 4646598 | 1 | 61835.25 | 12.58 |
| 124 | RAJAM | ADAPAKA ASHOK | 4649242 | 1 | 27774.67 | 5.6 |
| 125 | RAJAM | DONDAPATI KRISHNAVENI | 4650469 | 1 | 111358.77 | 26.5 |
| 126 | RAJAM | KOTLA RAGHU | 4656261 | 1 | 102447.64 | 24.51 |
| 127 | RAJAM | ARASADA VIJAYAKUMAR | 4657083 | 1 | 172618.42 | 35.78 |
| 128 | RAJAM | VADDIPALLI ANAND | 4658825 | 1 | 123698.4 | 29.56 |
| 129 | RAJAM | POGIRI SURESH | 4659411 | 2 | 267514.45 | 55.64 |
| 130 | RAJAM | YANDMURI SRAVANI | 4661283 | 1 | 196885.51 | 40.35 |
| 131 | RAJAM | JARAJANA ESWARARAO | 4661843 | 1 | 105110.15 | 26.3 |
| 132 | RAJAM | BELLALA MOHANARAO | 4664257 | 1 | 167666.37 | 45.05 |
| 133 | RAJAM | AGURU NANI BABU | 4664536 | 1 | 43880.98 | 9.81 |
| 134 | RAJAM | SUVVADA HARI KRISHNA PRASAD | 4665378 | 2 | 172064.2 | 35 |
| 135 | RAJAM | REGIDI NARAYANARAO | 4666154 | 2 | 271937.4 | 55.55 |
| 136 | RAJAM | BAMMIDI RAJESWARI | 4666684 | 1 | 107672.62 | 27 |
| 137 | RAJAM | PADALA SURESH | 4667533 | 1 | 11064.07 | 2.88 |
| 138 | RAJAM | IPPILI VARADARAJU | 4668854 | 1 | 43729.72 | 9 |
| 139 | RAJAM | BONELA RAJU | 4669327 | 1 | 54594.71 | 11.2 |
| 140 | RAJAM | ATHMAKURI GOVINDARAJULU | 4670811 | 3 | 233938.37 | 48.98 |
| 141 | RAJAM | PARISARLA SAI RAM | 4672600 | 3 | 481653.33 | 99.35 |
| 142 | RAJAM | DONI VENKATESWARA RAO | 7327299 | 2 | 424014 | 87.86 |
| 143 | RAJAM | SASAPU VENKATARAMANA | 7329094 | 1 | 209575.09 | 52.49 |
| 144 | RAJAM | PILLALA SATYANARAYANA | 7343240 | 1 | 362927.17 | 91.96 |
| 145 | RAJAM | VAJJIPARTHI RAMANA | 7344135 | 1 | 98969.27 | 24.5 |
| 146 | RAJAM | KATIKI SIVA | 7357517 | 1 | 36306.23 | 7.38 |
| 147 | RAJAM | KARNENA RAVIKUMAR | 7368881 | 2 | 394371.68 | 93.27 |
| 148 | RAJAM | CHELLAPILLA LEELA SIVANI | 7384866 | 1 | 532622.22 | 109.2 |
| 149 | RAJAM | VANJARAPU VENU GOPAL | 7386032 | 1 | 313409.27 | 78.13 |
| 150 | RAJAM | BOTCHA VARAPRASADHRAO | 7406083 | 1 | 422206.76 | 85.08 |
| 151 | RAJAM | VELURU SUNDARAM | 7416669 | 1 | 63404.59 | 12.88 |
| 152 | RAJAM | ADAPAKA SURENDRA KUMAR | 7435131 | 1 | 262367.21 | 53.65 |
| 153 | RAJAM | MAMIDI RAVI KUMAR | 7437536 | 1 | 227691.95 | 46 |
| 154 | RAJAM | PONDURU SRINIVASARAO | 7437827 | 1 | 534118.87 | 107.65 |
| 155 | RAJAM | MANAM GOPI | 7454428 | 1 | 88947.7 | 18.21 |
| 156 | RAJAM | KOPPALA NAGABABU | 7466857 | 2 | 652932.89 | 133.05 |
| 157 | RAJAM | SHIK DEVI BEGAM | 7468819 | 1 | 304146.97 | 62.6 |
| 158 | RAJAM | POLAKI ADITYA PRASAD | 7473516 | 1 | 696639.96 | 141.9 |
| 159 | RAJAM | LAVETI LAKSHMANA RAO | 7509250 | 3 | 754469.58 | 154.25 |
| 160 | RAJAM | CHAPANA RAMANA | 7550014 | 1 | 214223.48 | 44 |
| 161 | RAJAM | BATTULA VENKATARAMANA | 7578584 | 1 | 467495.03 | 94.19 |
| 162 | RAJAM | LUKALAPU PAKEER NAIDU | 7592991 | 1 | 235115.11 | 47.82 |
| 163 | RAJAM | BALIVADA KRISHNA ASHOK PATNAIK | 7605892 | 2 | 295765.28 | 60.02 |
| 164 | RAJAM | VADAPALLI SUSEELA | 7607439 | 1 | 577275.06 | 116.99 |
| 165 | RAJAM | JAVVADHI BABU RAO | 7609630 | 1 | 240682.77 | 53.1 |
| 166 | RAJAM | BOORADA JANARDHANA BABU NAIDU | 7682094 | 1 | 75442.68 | 21.92 |
| 167 | RAJAM | PALLA CHANDINI | 7695767 | 1 | 171610.06 | 35 |
| 168 | RAJAM | KARNENA NARAYANA RAO | 7698958 | 1 | 102930.45 | 21 |
| 169 | RAJAM | KANDANA BHASKARA RAO | 7729258 | 1 | 234649.6 | 47.4 |
| 170 | RAJAM | SUNKARA DHANUJAYA RAO | 7733801 | 1 | 259108.95 | 53.44 |
| 171 | RAJAM | AKULA GIRIBABU | 7742275 | 1 | 189597.37 | 38.7 |
| 172 | RAJAM | JALLA RAMAKRISHNA | 7744841 | 1 | 585097.23 | 119.23 |
| 173 | RAJAM | POTNURU SRI HARSHA | 7745883 | 4 | 727187.72 | 148.79 |
| 174 | RAJAM | KUNA RAJA SEKHAR | 7751630 | 1 | 305010.39 | 62.3 |
| 175 | SALUR | BONU LAXMI | 4340247 | 1 | 45376.23 | 9.9 |
| 176 | SALUR | MANGALASETTI BALARAM | 4340486 | 1 | 21947.46 | 5.2 |
| 177 | SALUR | RAVUTU RAMESH | 4354195 | 1 | 17521.23 | 4.2 |
| 178 | SALUR | KALLAMPALLI UDAYA BHASKAR | 4360582 | 1 | 61280.06 | 13.3 |
| 179 | SALUR | BONELA RAMBABU | 4370536 | 1 | 73817.14 | 16.2 |
| 180 | SALUR | NALLA NARASINGA RAO | 4376395 | 1 | 46564.7 | 11.2 |
| 181 | SALUR | GUDUPURU SATYANARAYANA | 4384701 | 1 | 154617.95 | 34 |
| 182 | SALUR | BARATAM RAMANA | 4386347 | 1 | 168599.75 | 38.7 |
| 183 | SALUR | THAMMANA SAMBAMURTHI | 4403717 | 1 | 54221.56 | 11.2 |
| 184 | SALUR | M V UMADEVI | 4405576 | 1 | 136417.92 | 29 |
| 185 | SALUR | SRIKAKULAPU VARAPRASAD | 4420831 | 1 | 194058.72 | 41.4 |
| 186 | SALUR | RUNKANA DHARMARAO | 4430056 | 1 | 151010.97 | 32.5 |
| 187 | SALUR | SURYA BHAHADUR THAPA | 4432582 | 1 | 10346.15 | 3.4 |
| 188 | SALUR | KODI RAMAKRISHNA | 4462480 | 1 | 15419.81 | 3.6 |
| 189 | SALUR | SHAIK RAMANI | 4469691 | 1 | 194130.73 | 41.2 |
| 190 | SALUR | GONDELA ARUNA | 4479399 | 1 | 103230.25 | 21.5 |
| 191 | SALUR | SINGAROTHU TULASI PRASAD | 4481198 | 1 | 41108.3 | 9.3 |
| 192 | SALUR | BUDUMURU SURYAPRAKASH | 4491052 | 1 | 46030.93 | 11 |
| 193 | SALUR | BONU PYDIRAJU | 4491561 | 1 | 25623.06 | 5.5 |
| 194 | SALUR | SETTY THULASI PRASADU | 4491609 | 1 | 12135.49 | 2.5 |
| 195 | SALUR | NAGA MANI JANGAM | 4498683 | 1 | 22078.86 | 5.4 |
| 196 | SALUR | MEESALA NARAYANARAO | 4561404 | 1 | 158818.38 | 34.2 |
| 197 | SALUR | MARADANA CHINNA SANKARA RAO | 4562470 | 1 | 52478.95 | 11.1 |
| 198 | SALUR | KASINABOINA GANGARAO | 4564800 | 1 | 24373.04 | 5.1 |
| 199 | SALUR | SINGARAPU SANKAR RAO | 4565832 | 1 | 44009.43 | 10.7 |
| 200 | SALUR | CHALLA NARAYANA MURTHI | 4609421 | 1 | 27949.04 | 5.9 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

SRIKAKULAM | 01 February 2024

# రాహుల్ జోడోయాత్ర వాహనంపై రాళ్లు



## వెనుక అద్దం పగిలినా అదే వాహనంపై రాహుల్ యాత్ర

**పాట్నా, జనవరి 31:** భారత్‌జోడో న్యాయ్ యాత్రలో రాహుల్‌ప్రయాణిస్తున్న కారు విండ్‌షీల్డ్ పగిలిపోవడంతో యాత్రకు కొంతమేర ఆటంకాలు ఏర్పడ్డాయి. కటిహార్‌లోని డిఎస్ కళాశాల సమీపంలో ఉత్సాహం ఎక్కువయిన కార్యకర్తలు వాహనం చుట్టూచేరి నినాదాలు చేయడంతోను, కారు అద్దాలను గుద్దుతూ నాయకుడు కావాలన్న నినాదాలు పెరిగిపోవడంతో కారు విండ్‌షీల్డ్ పగిలింది. అయినా కూడా రాహుల్‌గాంధీ అదే వాహనం టాప్‌పై కూర్చుని యాత్రను కొనసాగించారు. రాహుల్ ప్రయాణిస్తున్న కారుపై రాళ్లురువ్వారని, పశ్చిమ బెంగాల్‌లోని మాల్డాలో ఈ సంఘటన జరిగిందని, ఇదంతా యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనేనని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ ఆధిర్‌రంజన్‌చౌదరి మాట్లాడుతూ మాల్డాలోని హరిశ్చంనరదాపూర్ ప్రాంతంలో గుర్తు తెలీని పురుషులు రాహుల్ కాన్వాయ్‌పై రాళ్లురువారని ఆరోపించారు. వాహనం వెనుక అద్దం రాళ్ల తాకిడికి పూర్తిగా పగిలిపోయిందని ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని చౌదరి అన్నారు. బీహార్‌లో ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఇండియా కూటమికి విఘాతం కలిగిస్తాయని భావించినా యాత్రకు భారీ ఎత్తున స్పందన లభించింది. పార్టీ నాయకుడు జైరామ్‌రమేష్ యాత్రకు లభించిన ఆదరణనుచూసి విస్మయాన్ని వ్యక్తంచేసారు. బీహార్ రాజకీయాల్లో ఒక్కసారిగా నితీష్‌కుమార్‌చేసిన జంపింగ్‌కు కూటమి కుదుపునపడింది. పూర్ణియాలో హాజరయిన కార్యకర్తలుప్రజలనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడుతూ నితీష్‌కుమార్ మళ్లీ ఎన్డీయే కూటమిలోకి వెళ్లడంపై మాట్లాడుతూ బీహార్ రాజకీయాల వాస్తవరంగులు అర్థం అవుతున్నాయన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రం నుంచి ఒత్తిళ్లు పెరగడం వల్లనే ఆయన జెండా మార్చారని సామాజిక న్యాయ సాధనలో నితీష్‌కుమార్ బీహార్‌కే కాదు జాతీయ రాజకీయాలకు సైతం ఎంతమాత్రం అవసరం లేదని అన్నారు. పూర్ణియా తర్వాతనుంచి ఆరారియా జిల్లాలోని అంబేద్కర్‌చౌక్‌నుంచి మళ్లీ యాత్రను కొనసాగించారు. కటిహార్‌లో రోడ్‌షోతోపాటు మార్గం పొడవునా లభించిన జనాదరణకు కాంగ్రెస్ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.



# సోరెన్ 'అదృశ్యం' వెనుక కేజ్రీవాల్

## బిజెపి తీవ్ర ఆరోపణలు

**రాంచీ, జనవరి 31:** కొన్ని గంటల పాటు కనిపించకుండా పోయిన జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తిరిగి రాంచీ చేరుకోవడంపై బిజెపి విమర్శలు గుప్పించింది. ఆయన ఢిల్లీ నుంచి రాంచీకి వచ్చేందుకు సిఎం అరవింద్ కేజ్రీవాల్ సహాయం చేసినట్లు ఆ పార్టీ నేత నిషికాంత్ దూబే ఆరోపించారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరెన్‌ను విచారించేందుకు ఇడి అధికారులు ఢిల్లీలోని ఆయన నివాసానికి సోమవారం వచ్చారు. రాత్రి వరకు ఎదురుచూసినా ఆయన రాలేదు. దీంతో ఆయనకు చెందిన రెండు కార్లు, రూ.36 లక్షల నగదు, కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకుని అధికారులు వెళ్లిపోయారు. ఆ తర్వాత ఢిల్లీ నుంచి రాంచీకి సోరెన్ చేరుకున్నారు. సంకీర్ణ ప్రభుత్వ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. 'హేమంత్ సోరెన్ తిరిగి రాంచీ చేరుకోవడానికి సిఎం అరవింద్-కేజ్రీవాల్ సహాయం చేసినట్లు మాకు సమాచారం అందింది.
ఢిల్లీ నుంచి వారణాసికి చేరుకున్న సోరెన్‌ను అక్కడి నుంచి జార్ఖండ్ మంత్రి ఒకరు రాంచీకి తీసుకెళ్లారు' అని ఎక్స్‌లో నిషికాంత్ దూబే ఆరోపించారు. ఇద్దరు నేతలు కలిసి కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సోరెన్ ఏర్పాటు చేసిన సమావేశానికి 35 మంది ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారని, ఆయన సతీమణి కల్పనా సోరెన్‌కు సిఎం బాధ్యతలను అప్పగించే ప్రతిపాదనపై సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదని పేర్కొన్నారు.



# బస్సు, ట్రక్కు ఢీ 19 మంది మృతి

**మెక్సికో, జనవరి 31:** మెక్సికోలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకుంది. ఓ బస్సు, ట్రక్కు ఢీకొన్న ఘటనలో 19 మంది మరణించారు. మరో 18 మంది గాయపడ్డారు. దీంతో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వివరాల్లో వెళితే, ఉత్తర మెక్సికోలోని సినలోవాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, ట్రక్కు ఢీకొనడం వల్ల 19 మంది మృతి చెందగా, మరో 22మంది గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 43 మంది ప్రయాణికులు ఉన్నారు. కాగా పసిఫిక్ తీర రాష్ట్రం సినాలోవాలోని జాతీయ రహదారిపై సరుకులను రవాణా చేసే ట్రక్కు, బస్సు ఢీ కొనడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రమాద ఘట నకు సంబంధించి సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

# వీసాలమోసాలకు అమెరికా చెక్!




**వాషింగ్టన్, జనవరి 31:** హెచ్‌వన్‌బీ వీసాల రిజిస్ట్రేషన్‌ప్రక్రియలో మోసాలను అరికట్టేందుకు అగ్రరాజ్యం అమెరికా కీలకనిర్ణయం తీసుకుంది. 2025 ఆర్థిక సంవత్సరానికి జారీచేసే వీసాల ఎంపికప్రక్రియకు కొత్త నిబంధనలు ప్రకటించింది. ఇకపై ఒక లబ్దిదారు బహుళ దరఖాస్తులు చేసుకున్నా ఒకే దరఖాస్తుగా పరిగణిస్తారు. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో సంబంధం లేకుండా దరఖాస్తుదారులందరికీ సమాన అవకాశాలు కల్పించడంకోసం ఈ కేంద్రీకృత ఎంపిక ప్రక్రియ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా పౌరసత్వ వలస సేవల విభాగం యుఎస్‌సిఐఎస్ వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను మొదలయ్యే వీసాల రిజిస్ట్రేషన్‌ప్రక్రియలో ఈ నిబంధనలను అమలుచేయనున్నారు. అంతేకాకుండాప్రతి లబ్దిదారు సరైన పాస్‌పోర్టు వివరాలు ప్రయాణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. తప్పుడు సమాచారం ఇస్తే ఆ పిటిషన్లను తిరస్కరించే లేదా రద్దుచేసే అధికారం యుఎస్‌సిఐఎస్‌కు ఉంది. పాస్‌పోర్టు, ఇతర గుర్తింపు వివరాల ఆధారంగా దరఖాస్తుదారడి రిజిస్ట్రేషన్‌ను పరిగణనలోనికి తీసుకుంటారు. హెచ్‌వన్ వీసాలకోసం మొదటి రిజిస్ట్రేషన్ పీరియడ్ మార్చి ఆరునుంచి మార్చి 22వరకూ కొనసాగుతుంది.
ఈ వ్యవధిలో పిటిషనర్లు, సంస్థలు రిజిస్ట్రేషన్ దరఖాస్తు రుసుము చెల్లింపులకోసం తప్పనిసరిగా యుఎస్‌సిఐఎస్ ఆన్‌లైన్ అకౌంట్‌ను వినియోగించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 28 నుంచి కంపెనీలు తమ ఖాతాలు తెరుచుకునేందుకు అనుమతిస్తారు. ఫామ్ ఐ129, నాన్ క్యాప్‌హెచ్‌వన్‌బి పిటిషన్లకోసం ఫామ్ ఐ907 పత్రాలను ఆన్‌లైన్‌లోనమోదుచేయాల్సి ఉంటుందని యుఎస్‌సిఐఎస్ వెల్లడించింది. వృత్తి నిపుణులకు ప్రతి ఏడాదిపరిమిత సంఖ్యలో హెచ్‌వన్‌బీ వీసాలుజారీచేసానతరు. ఇందుకోసం ఏటా కొత్తగా దాదాపు 65 వేల వీసాలతోపాటు అమెరికాలో మాస్టర్స్ డిగ్రీకోసం మరో 20 వేల వీసాలను కేటాయిస్తారు. అమెరికాలో కొంత కాలం ఉండేందుకు ఇచ్చే హెచ్‌వన్‌బీ వీసాలు పొందేవారిలో ఎక్కువగా భారతీయులే ఉంటారు. కంప్యూటరైజ్డ్ లాటరీ విధానంతో వీటిని జారీచేస్తుంటారు. గత కొంతకాలంగా ఈ విధానాన్ని కొందరు దుర్వినియోగంచేస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. గత ఏడాది ఈ వీసాలకోసం ఏకంగడా 7.80 లక్షల దరఖాస్తులువచ్చాయి. ఒకే లబ్దిదారుని తరపున బహుళ రిజిస్ట్రేషన్లు సమర్పించి కొన్ని సంస్థలు లాటరీ విధానంలో అనుచితప్రయోజనం పొందేందుకు యత్నిస్తున్నాయి. దీనితో వీటిని అరికట్టేందుకు తాజా నిబంధనలు తీసుకువచ్చారు.

# ప్రధాని మోడీ 190 అడుగుల కాంస్య విగ్రహం!

**న్యూఢిల్లీ, జనవరి 31:** దేశంలో ఎన్నో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎన్నో వంతెనలను కూడా ప్రధాని ప్రారంభించారు. దేశంలో తొలిసారిగా ప్రధాని మోడీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. అది కూడా 190 అడుగుల కాంస్య విగ్రహం. 200 కోట్ల రూపాయలతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ఈ విగ్రహం మొత్తం 60 అడుగుల పీఠభాగంతో కలుపుకొని విగ్రహం ఎత్తు 250 అడుగులు ఉంటుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై తనకున్న అభిమానాన్ని అస్సాంకు చెందిన ఓ వ్యాపారవేత్త ఈ విధంగా తీర్చుకుంటున్నారు. మోడీపై తనకున్న అభిమానంతో 190 అడుగుల ఎత్తైన ప్రధాని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సోమవారమే ఆ వ్యాపారవేత్త భూమి పూజ కూడా ప్రారంభించారు. అస్సాంకి చెందిన వ్యాపారవేత్త నవీన్‌చంద్ర బోరా. గువాహటి నగరానికి సమీపంలో ఉన్న తన స్థలంలోనే ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. దీని శంకుస్థాపన కార్యక్రమాన్ని కూడా ఆయన మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ విగ్రహం మెడ భాగంలో అస్సాం సంస్కృతికి చిహ్నంగా గమోసా ఉంటుందని నవీన్‌చంద్ర బోరా తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన వివరాలతో గత సంవత్సరం ప్రధాని కార్యాలయానికి లేఖ కూడా పంపినట్లు ఆయన చెప్పారు. నవీన్ చంద్ర బోరా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వీరాభిమాని. ఆయన చేతుల మీదుగా 2016లో ప్రశంసాపత్రాన్ని కూడా అందుకోవడం జరిగింది. ఆ సమయంలోనే మోడీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సొంతడబ్బులతో, గౌహతిలోని జలుక్‌బరిలోని బస్టాండ్ సమీపంలోని తన సొంత స్థలంలో ఈ విగ్రహ ఏర్పాటుకు ఆయన పనులు ప్రారంభించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరవుతారని ఆశిస్తున్నానని నవీన్‌చంద్ర వెల్లడించారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో భారీ హిమపాతం

## అటల్ టన్నెల్ వద్ద 300 మందిని రక్షించిన పోలీసులు




**సిమ్లా, జనవరి 31:** భారీ హిమపాతం కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోహ్‌తంగ్‌లోని అటల్ టన్నెల్ సౌత్ పోర్టల్ సమీపంలో భారీ మంచు కారణంగా చిక్కుకుపోయిన దాదాపు 300 మంది పర్యాటకులను పోలీసులు రక్షించారు. ఎటిఆర్ సౌత్ పోర్టల్ సమీపంలో దాదాపు 50 వాహనాలు, ఒక హిమాచల్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సు చిక్కుకుపోయాయి. వీటిలో దాదాపు 300 మంది పర్యాటకులుఉన్నారని, ఈ క్రమంలో ఎటిఆర్ నుంచి వాళ్లను ఖాళీ చేయించినట్లు కులు ఎస్పీ సాక్షివర్మ తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లో తనతోపాటు మనాలీ ఎస్డీఎం, తహసీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సహా ఇతర అధికారులు పాల్గొన్నట్లు చెప్పారు. అంతకుముందు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 3 వరకూ హిమాచల్‌ప్రదేశ్‌లోని ఎత్తైన ప్రాంతాలలో భారీ హిమపాతం, వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. ఫలితంగా లాహౌల్, స్పితి, కిన్నౌర్, చంబా, కులు, మండి, సిర్మౌర్, సిమ్లా జిల్లాల్లోని ఎత్తైన ప్రాంతాలు సిమ్లా, పరిసర ప్రాంతాలలో భారీ హిమపాతం, వర్షాలు కురిసే అవకాశం ఉందని ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని దిగువ కొండలు, మైదానాల్లోనూ ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే ఛాన్స్ ఉందని, ఎత్తైన పర్వతాల్లోని పలుప్రాంతాల్లో ఈ కాలంలో ఈదురు గాలులను రావచ్చని అంచనా వేసింది. రాబోయే ఆరు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని ఎత్తైన ప్రాంతాలలో వర్షం కురిసే అవకాశం ఉంది. జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీల్లో చంబా, లాహౌల్,స్పితి, కిన్నౌర్, కులు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ మంచు కురిసే అవకాశం ఉంది. ఈ ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశాం. కాంగ్రా, బిలాస్‌పూర్, సిమ్లా జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశాలు ఉన్నాయని ఐఎండి సీనియర్ శాస్త్రవేత్త సందీప్‌కుమార్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఇండిగో విమానం రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం

**న్యూఢిల్లీ, జనవరి 31:** ఇండిగో విమానం ఆలసనయం అవడంతో కొందరు ప్రయాణికులు ఢిల్లీ ఎయిర్‌పోర్టులో నిరసనకు దిగారు. ఈ దృశ్యాలు వైరల్‌గా మారాయి. దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రమంలో కొందరు ప్రయాణికులు బుధవారం నిరసనకు దిగి ఎయిర్‌లైన్‌సకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేవగఢ్‌కు వెళ్లాల్సి న ఇండో విమానం ఆలసనంయకాకడమే ఇందుకు కారణం. ఢిల్లీ నుంచి ఝార్ఖండ్‌లోని దేవగడ్‌కు బుధవారం విమానం వెళ్లాల్సి ఉంది. కొన్ని కారణాలవల్ల రద్దు చేయడంతో ప్రయాణికులు నిరసరకు దిగడంతో గందరగోళ వాతావరణం నెలకొంది. దీనిపై ఎయిర్‌పోర్టు అధికారులు స్పందిస్తూ ఎయిర్‌పోర్ట్ టేకాఫ్, ల్యాండింగ్ జరుగుతున్న ప్పడు క్యాట్ త్రీలో లేని విమానాలకు సమస్యలు తలెత్తవచ్చు. ప్రయాణీకులు ఎయిర్‌లైన్స్ ను సంప్రదించి సమాచారం తెలుసుకోవాలని కోరు తున్నాం. అసౌకర్యానికి చింతిస్తుంది. ఇటీవల పొగమంచు కారణంగా విమానాల అంతరాయం కలిగిన టేకాఫన ఆలస్యంకావడంతో ఓ ప్రయాణి కుడు ఆగ్రహం చేస్తే పైలట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో పొగమంచు కారణంగా విజిబిలిటీ పడిపోయింది. వీటలో 11 విమానాలు రద్దు చేశారు. ఎయిర్‌పోర్టు అంత రాయ సూచిక 3.0కి పెరిగింది. ట్రాకర్‌ప్రకారం వాతావరణ ప్రతికూల పరిస్థితుల వ్ల 94 విమా నాలు

# రాజ్యసభ ఎంపిగా రెండు సార్లు ప్రమాణం చేసిన స్వాతి మలివాల్



**న్యూఢిల్లీ,జనవరి 31:** ఆమ్ ఆద్మీ పార్టీ నేత, డిసిడబ్ల్యూ మాజీ చీఫ్ స్వాతి మలివాల్ పార్లమెంటు సభ్యురాలిగా రాజ్యసభలో బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిరోజు ఆమె ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ, ఒకసారి కాకుండా రెండుసార్లు ప్రమాణం చేయాల్సి వచ్చింది. తొలుత ప్రమాణ స్వీకారం అనంతరం చివర్లో 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ స్వాతి మలివాల్ ముగించారు. దీనిపై బిజెపినేత పీయూష్ గోయల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఆమె ప్రమాణ స్వీకారాన్ని రద్దు చేశారు. అనంతరం సభా విధానాలకు అనుగుణంగా స్వాతి మలివాల్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగి ఢిల్లీ రాజ్యసభ ఎన్నికల్లో అప్ అభ్యర్థిగా స్వాతి మలివాల్ ఆ పార్టీ నిలబెట్టగా, ఆమె ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మాల్దీవుల ప్రాసిక్యూటర్ జనరల్‌పై పట్టపగలే దాడి

**మాలె, జనవరి 31:** మాల్దీవుల్లో కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మొదలైన రాజకీయ ఘర్షణలు పతాక స్థాయికి చేరాయి. ప్రతిపక్షం నియమించిన ప్రాసిక్యూటర్ జనరల్ హుస్సేన్ షమీమ్‌ను రాజధాని మాలెలో గుర్తు తెలియని దుండగుడు పదునైన వస్తువుతో దారుణగా పొడిచాడు. ఆయన ఉదయం పూట వ్యాయమం చేస్తుండగా ఈ దాడి చోటు చేసుకొంది. షమీమ్ ఎడమ చేతికి గాయమైనట్లు స్థానిక పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుత రాజకీయ సంక్షోభం నేపథ్యంలో ఈ దాడి కలకలం సృష్టిస్తోంది. 2019లో ఎంపిడి అధికారంలో ఉన్న సమయంలో నాటి అధ్యక్షుడు ఇబ్రహీం సోలి, షమీమ్‌ను ప్రాసిక్యూటర్ జనరల్‌గా నియమించారు. ఆయన పదవీకాలం నవంబర్ వరకు ఉంది. ఇప్పటికే ఆ దేశంలో గ్యాంగులు పలు మార్లు రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకున్నాయి. అధ్యక్షుడు మహమ్మద్ ముయిజుపై అభిశంసనకు విపక్షాలు పట్టుబట్టిన సమయంలో ఈ ఘటన జరగడం విశేషం. మరోవైపు ప్రతిపక్ష ఎంపీలు అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానానికి అవసరమైన సంతకాల సేకరణలో తలమునకలయ్యారు. త్వరలోనే ఈ తీర్మానాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఇటీవల ముయిజు 'ప్రభుత్వంలో ముగ్గురు మంత్రుల నియామకాన్ని పార్లమెంట్ తిరస్కరించిన విషయం విదితమే. ఈ క్రమంలో అక్కడే ఉన్న అధికార పక్షమైన పిఎన్‌సి-పిపిఎం సభ్యులు ఎండిపి ఎంపిలతో ఘర్షణకు దిగారు. ఈ ఘటనలో పలువురు సభ్యులు గాయపడడంతో వారిని చికిత్స నిమిత్తం తరలించారు. ఈ దృశ్యాలు వైరల్‌గా మారాయి.
అధ్యక్షుడు ముయిజు' చైనాకు దగ్గరయ్యే క్రమంలో భారత్ వ్యతిరేక వైఖరిని అవలంభిస్తున్నారు. ఆయన అండ చూసుకొని ఇటీవల కొందరు మంత్రులు భారత ప్రధానిపై హద్దులు మీరి వ్యాఖ్యలు చేయడంతో అక్కడ రాజకీయ వివాదం మొదలైంది. ఆతర్వాత సదరు మంత్రులను పదవుల నుంచి తప్పించారు. అధికార పక్ష వైఖరిని ప్రతిపక్ష ఎండిపి తప్పు పడుతోంది. న్యూఢిల్లీతో విరోధం మాలెకు ఏ మాత్రం క్షేమం కాదని చెబుతోంది.

# తైవాన్‌కు డ్రాగన్ వేధింపులు

**బీజింగ్, జనవరి 31:** ద్వీపదేశం తైవాన్‌ను వేధించేందుకు చైనా మరో ఎత్తుగడ వేసింది. ఆ దేశ పౌర వైమానిక భద్రతను ప్రశ్నార్థకంగా మార్చేందుకు ప్రయత్నించింది. ఇందుకోసం అత్యంత సున్నితమైన తైవాన్ జలసంధిలోని మీడియన్ లైన్‌కు సమీపంనుంచి తమ పౌర విమానాలు ఎగిరేలా ఏర్పాట్లు చేసింది. ఈ చర్యతో తైపీ వైమానిక రంగం, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై ఒత్తిడి పెరిగిపోతుంది. చైనా పౌర విమానయానశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. వైమానిక మార్గంలో తమ విమానాలు తైవాన్ జలసంధి వద్ద మీడియన్ లైన్‌కు ఆరు నాటికల్ మైళ్లదూరంలో వెళ్లాల్సి న అవసరం లేదని పేర్కొంది. దీంతో చైనా విమానాలు ఆ రేఖకు అత్యంత సమీపంలోకి వెళ్లేఅవకాశం లభించింది. వాస్తవానికి 2015లో ఆ రేఖకు ఆరు నాటికల్ మైళ్ల దూరంలో ప్రయాణించేలా ఇరు పక్షాలు ఒప్పందం చేసుకొన్నాయి. ఎం503 మార్గాన్ని అనుసంధానించేలా ఫుజియాన్ ప్రావి న్స్‌లోని ఫుజువా, షియామిన్‌నగరాలనుంచి మరో రెండు అనుబంధ మార్గాలనుకూడా ప్రారంభిస్తున్నట్లు బీజింగ్ తెలిపింది. ఈ నిర్ణయంతో తైవాన్‌లోని మట్సు, కిన్మెన్ ద్వీపాల మీదుగా ప్రయాణించే పౌరవిమానాలు ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొంటాయి. ఈ నిర్ణయంపై తాము తీవ్రంగా ఆందోళన చెందుతూ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తైపీ ప్రకటించింది. తైవాన్‌లో చైనా వ్యవహారాలను పర్యవేక్షించే మెయిన్ ల్యాండ్ అఫైర్స్ కౌన్సిల్ స్పందిస్తూ వైమానిక రంగం భద్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేయడమేనని పేర్కొంది.

# కేజ్రీవాల్‌కు ఇడి మళ్లీ సమన్లు

## రేపు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనంరేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)మరోసారి సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి రెండవ తేదీన విచారణకు రావాలని ఇడి అధికారులు సమన్లలో కోరారు. ఇడి అధికారులు లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేయడం ఇది ఐదవసారి. ఇంతకు ముందు నాలుగుసార్లు సమన్లు దాఖలు చేసినా ఒక్కసారి కూడా ఆయన విచారణకు హాజరు కాలేదు. కేజ్రీవాల్‌కు నవంబర్ రెండవ తేదీన మొదటిసారి, డిసెంబర్ 21వ తేదీన రెండవసారి, జనవరి మూడవ తేదీన మూడవసారి, జనవరి 13వ తేదీన వరుసగా ఇడి సమన్లు జారీ చేయడం తెలిసిందే. నాలుగుసార్లు విచారణకు రాకపోవడంతో ఈసారి విచారణకు తప్పకుండా హాజరు రావాలని ఇడి అధికారులు కోరారు. ఈసారి విచారణకు కేజ్రీవాల్ రాకుంటే అరెస్టు వారంట్ జారీ చేసే వీలుందని ఢిల్లీలో వార్తలు వెలువడుతున్నాయి.

# ఇమ్రాన్ ఖాన్ ఇక జీవితాంతం జైల్లోనే!



## తోడుగా భార్య..ఎన్నికల్లో పోటీకీ అనర్హుడు

**ఇస్లామాబాద్, జనవరి 31:** పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ అధినేత, ఆ దేశ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు ప్రత్యేక న్యాయస్థానం బిగ్ షాక్ ఇచ్చింది. ఊహించినట్టే సంచలనం రేపిన సైఫర్ కేస్ ఆయనకు మెడకు చుట్టుకుంది. ఈ కేసులో ఆయనను దోషిగా తేల్చింది ప్రత్యేక న్యాయస్థానం. ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఆ దేశ విదేశాంగ శాఖ మాజీ మంత్రి షా మహ్మద్ ఖురేషీ ఇదే కేసులో దోషిగా తేలారు. వారిద్దరికీ 10 సంవత్సరాల కారాగార శిక్షను విధించింది. ఈ మేరకు ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి అబ్దుల్ హస్నత్ మహ్మద్ జుల్కర్ తుది తీర్పును వెలువడించారు. దీని నుంచి తేరుకోకముందే మరో బిగ్ షాక్ తగిలిందాయనకు. మరోకేసులో కూడా ఇమ్రాన్ ఖాన్ దోషిగా తేలారు. అత్యంత వివాదాస్పదమైన తోషాఖానా కేసులో దోషిగా గుర్తించింది న్యాయస్థానం. 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విధించింది. ఇదే కేసులో ఆయన తొలి భార్య బుష్రా బీబీకి కూడా 14 సంవత్సరాల జైలు శిక్షను వర్తింపచేసింది. అక్కడితో ఆగలేదు న్యాయస్థానం. 10 సంవత్సరాల పాటు ఏ ప్రభుత్వ కార్యాలయంలోకూడా ఏ రూపంలో అయినా ఇమ్రాన్ ఖాన్ పని చేయడానికి అనర్హుడని తేల్చింది. అలాగే 787 మిలియన్ల జరిమానాను విధించింది. దీన్ని బట్టి చూస్తే ఫిబ్రవరి 8వ తేదీన జరగబోయే పాకిస్థాన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన పోటీకి అనర్హుడని స్పష్టం చేసినట్లయింది. వెంటవెంటనే రెండు కీలక కేసుల్లో ఇమ్రాన్ ఖాన్ దోషిగా తేలడం సంచలనం రేపింది.
పాకిస్థాన్ రాజకీయాల్లో ప్రకంపనలను పుట్టించింది. ప్రస్తుతం ఆయన పిటిఐ తరపున సార్వత్రిక ఎన్నికలకు సిద్ధపడుతున్న పరిస్థితుల్లో రెండు కేసుల్లో కలిపి 24 సంవత్సరాల పాటు జైలు శిక్షను ఎదుర్కోవాల్సి రావడం కలకలం సృష్టించింది. తాజా తీర్పులపై పిటిఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్‌కు వెళ్తామని తెలిపింది. ఫిబ్రవరి 8వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇమ్రాన్ ఖాన్‌పై అక్రమ కేసులను బనాయించి, రాజకీయంగా లబ్ధి పొందాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు ఆరోపించింది.

# డిపాజిట్లు సేకరించవద్దని పేటిఎంకు ఆర్బీఐ ఆదేశాలు!




**ముంబయి, జనవరి 31:** పేటిఎం పేమెంట్స్ బ్యాంకును డిపాజిట్లు సేకరించడం చెల్లదని ఆర్బీఐ ఆదేశాలు జారీచేసింది. ఎలాంటి కస్టమర్ ఖాతానుంచి కూడా డిపాజిట్లు సేకరించడానికి వీలులేదని ఆదేశాలు జారీచేసారు. వాలెట్లు, ఫాస్టాగ్‌లు ఎలాంటిప్రీపెయిడ్ వ్యవస్థలనుంచి అయినా డిపాజిట్లు సేకరించడానికి వీలులేదని ఫిబ్రవరి 29వ తేదీనుంచి ఈ సేకరణను వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీచేసింది. ఎలాంటి డిపాజిట్లుకానీ, క్రెడిట్ లావాదేవీలు కానీ, టాప్‌అప్‌లుకానీ పేటిఎంలోకి అనుమతించబోమని ఆర్బీఐ స్పష్టంచేసింది. అంతేకాకుండా వడ్డీ క్యాష్‌బ్యాక్‌లు, రీఫండ్లు మాత్రం అనుమతించింది. నిల్వలను విత్‌డ్రాచేసుకోవడం లేదా ఉన్న నిధులను వినియోగించుకోవడం అనేది కస్టమర్లపైనే ఆధారపడి ఉంటుందని, సేవింగ్ బ్యాంకు ఖాతాలు, కరెంటు ఖాతాలు, ప్రీపెయిడ్ వ్యవస్థలు, ఫాస్టాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డులు వంటి వాటిని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనసాగించవచ్చని వారి ఖాతాల్లో ఉన్న నిల్వలకు అనుగుణంగా లావాదేవీలు చేసుకోవచ్చని ఆర్బీఐ సూచించింది. 2022 మార్చినెలలో ఆర్బీఐ పేటిఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌ను కొత్తకస్టమర్లను చేర్చుకోవడం వెంటనే నిలిపివేయాలనిఆదేశాలు జారీచేసిన సంగతి తెలిసిందే. ఆర్బీఐ ఆదేశాలతో ఇపుడు పేటిఎం కస్టమర్ల సంఖ్యకూడా భారీఎత్తున కుప్పకూలే అవకాశం ఉంది. వీరంతా మరో సమాంతర వ్యవస్థలను అన్వేషించుకుంటున్నారు. అంతేకాకుండా సంస్థ ఆర్థిక పరిపుష్టికి కూడా కుదుపులు తప్పవని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

## కాలుష్య రహిత జిల్లాగా అనకాపల్లి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

జిల్లాలో ఎటువంటి కాలుష్యాలు లేకుండా చర్యలు చేపట్టి అనకాపల్లి జిల్లాను కాలుష్య రహిత జిల్లాగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పర్యావరణ ప్రణాళికపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఘన ద్రవ విద్యుత్ సాంకేతిక వ్యర్థాలు ఈ వేస్టులతోపాటు ప్రమాదకర వ్యర్థాల నిర్వహణకు తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. నీరు, ధ్వని కాలుష్యాలను సైతం మోతాదు దాటకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలుష్యాన్ని తగ్గించే లేదా పారద్రోలే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు పారిశ్రామిక ప్రాంతంలోనే కాకుండా అన్ని పట్టణాలు గ్రామాల్లో చేపట్టాలన్నారు. కాలుష్యం లేకుండా ఉండాలంటే లేదా తగ్గిం చాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమల యాజమాన్యాల ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా పర్యావరణహితమైన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శక అనుసరించి ప్రణాళిక ఉండాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్న అనకాపల్లి జోనల్ జీవీఎంసీ యలమంచిలి నర్సీపట్నం పురపాలక సంఘాలలో సమీకరించిన 450 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను జిందాల్ ప్లాంట్‌కు నందున అదేవిధంగా గ్రామాలలో వ్యర్థాలను కూడా సేకరించి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ విషయమై మేజర్ పంచాయతీలలో వర్క్‌షాపులు నిర్వహించాలన్నారు. అంతేకాకుండా నాయకులకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు లేబరేటరీలకు చెందిన బయో మెడికల్ వ్యర్థాలను, ఎలక్ట్రిక్ వ్యర్థాలను (ఈ-వేస్ట్) నిర్వహణపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వివిధ రకాల రసాయన చెడు వాసనలను తగ్గించే మొక్కలు చెట్లు ఆయా ప్రాంతాల్లో నాటే ఏర్పాట్లు చేయాలన్నారు. నీటి కాలుష్యంపై అప్రమత్తత తో ఉండాలని మునిసిపల్ పంచాయితీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక వ్యర్థాలు, స్టోన్ క్రషర్ల వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించేందుకు సామాజిక అడవుల పెంపకం, మొదలగు చర్యలు చేపట్టాలన్నారు. వాహనాలు లౌడ్ స్పీకర్ల ద్వారా కలిగే అవసరం ఎంతైనా ఉందని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జిఎం శ్రీధర్ జివిఎంసి జోనల్ కమిషనర్ ఎస్.వెంకటరమణ డిఎంహెచ్వో డాక్టర్ ఎ.హేమంత్ జిల్లా నీటిపారుదల ఈఈ ఏ.త్రినాథం, పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ పంచాయతీ రాజ్ ఈఈ వీరు నాయుడు ఏపీఐఐసీ డిప్యూటీ జెడ్ఎం ఏ కిషోర్ డిపిఓ ఆర్.శిరీషరాణి డీఎస్ఓ కేవీఎల్ఎన్ మూర్తి డిఎఫ్ఓ జి.లక్ష్మణ్ డి.ఎస్.పి ఏడి మైన్స్ టి.సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని బురిడీ కొట్టించి పదివేలు కొట్టేసిన వాలంటీర్లు...



నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

తోడూ నీడా లేని ఓ వృద్ధురాలిని బురిడీ కొట్టించి వాలంటీర్లు నలుగురు పదివేలు కొట్టేసిన ఘటన మండలంలోని జేవిపాలెంలో జరిగింది. బుధవారం ఉదయం జెవిపాలెం గ్రామానికి చెందిన బాధిత వృద్ధురాలు ఎద్దు లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 21న గ్రామానికి చెందిన వాలంటీర్లు నడిగట్ల శ్రీను, పీలా సూర్య గణేష్, వేమగిరికి చెందిన ఎద్ల రవి, వీసం రామసోమనాయుడులు తన ఇంటికి వచ్చి కాపు నేస్తం, కులగణన చేస్తున్నామని నాచేత వేలి ముద్ర వేయించుకున్నారన్నారు. నేను నిరుపేదనని తెలిసి కేంద్ర ప్రభుత్వం ఆవాస ఇళ్ళు స్కీం మంజూరయిందన్నారు. ఆ స్కీం కింద నా అకౌంట్‌లో డబ్బులు పడినట్లు ఏ హౌసింగ్ ఏ ఈ తెలుపగా యలమంచిలి ఏపి జేవి బ్యాంకు వెళ్ళగా, పదివేల రూపాయలు విత్ డ్రా చేసినట్లు తెలిపారు. ఆ విత్ డ్రా తాను చేయలేదని ఆ రోజు వచ్చిన నలు గురు వాలంటీర్లే నా అకౌంటులో పదివేలు డ్రా చేసినట్లు గుర్తించానన్నారు. ఈ విషయమై స్థానిక ఎంపిడివోకు, ఎస్ఐకు, సిఐకు, ఎస్పిలకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఇదే విషయమై పాయక రావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత వద్దకు స్థానిక తెదేపా నాయకులు వజ్రపు శంకర్రావు తీసుకువెళ్ళగా, వృద్ధురాలికి న్యాయం జరిగి, నిందితులకు శిక్షపడే వరకు తెదేపా ఆమెకు భరోసా ఇచ్చారు.

## ఎస్.రాయవరం ఎస్ఐగా ఎ.విభీషణరావు బాధ్యతలు



నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండల ఎస్ఐగా ఎ.విభీషణరావు బుధవారం ఉద్యోగభాధ్యతలు చేపట్టారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎస్ఐ విభీషణరావు తెలిపారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల బదిలీలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ప్రసాదరావు మునగపాక పోలీసుస్టేషనకు బదిలీపై వెళ్ళారు.

## వృత్తినైపుణ్య విద్యలో రాణించాలి




నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

గొడిచెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని 9,10 తరగతుల విద్యార్థులకు ఒకేషనల్ ఎద్యుకేషన్‌లో భాగంగా ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా దొండకాడ నందు గల వివేకజలం ప్యూరీఫైడ్ వాటర్ ప్లాంట్‌ను సందర్శించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎన్.రామప్రతాప్‌రావు మాట్లాడుతూ ఒకేషనల్ టెక్నికల్ కోర్సెస్ ద్వారా ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయన్నారు. వృత్తి విద్య ఉపాధ్యాయులు ఎం.సాయిచందు, విష్ణు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళ ఆత్మహత్య



హుకుంపేట, జనవరి 31, ప్రభాతవార్త

హుకుంపేట మండలం శోభకోట పంచాయతీ కాంగుడువ గ్రామంలో బుధవారం మతిస్థిమితం లేని గిరిజన మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తుల అందించిన వివరాల ప్రకారం ఎమ్మెల్ల లక్ష్మి(30) అనే గిరిజన మహిళ గత ఐదు నెలల నుండి మతిస్థిమితం సరిగ్గా లేక అప్పుడప్పుడు పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ గ్రామం చుట్టూ తిరిగేదని తెలిపారు. బుధవారం తన భర్త ఎమ్మెల్ల వెంకటి తమకు కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు అయినా కొత్త ఇల్లు కొలతలు ప్రక్కనలో తీస్తుండగా ఈ లోపు తమ ఇంట్లో దూలానికి చున్నీతో ఉరి వేసుకుని వేలాడుతుండగా దీనిని గమనించిన గ్రామస్తులు వెళ్లి చూసేసరికి విగతా జీవిగా ఉంది. ఈ విషయం తెలుసుకున్న శోభకోట సర్పంచ్ సుమన్, గ్రామస్తులు హుకుంపేట పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాడేరు ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ కేసు నమోదు చేసి వివరాలను సేకరిస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలవండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, జనవరి31, ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆకాంక్షించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి ఆడుదాం- ఆంధ్ర ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ, గత నెల రోజులుగా గ్రామ స్థాయి నుండి, మండల, నియోజకవర్గ స్థాయి వరకు పోటీలు ఘనంగా జరిగాయని, అందరూ ఎంతో కష్టపడి పని చేశారని పేర్కొన్నారు. గెలుపు, ఓటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహ పడకుండా మరింత ఉత్సాహంతో చైతన్యవంతులు కావాలని సూచించారు. జిల్లా స్థాయిలో గెలుపొందినవారు మరింత కృషి చేసి రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించాలని కలెక్టర్ కోరారు. పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆడుదాం-ఆంధ్ర అందరి ఆట అని, ఇందులో ప్రజలందరూ భాగస్వామ్యం కావటం సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా దేశంలోనే మొదటి సారిగా ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టడం గర్వకారణమని అన్నారు. ప్రతి క్రీడాకారుడు తనలో దాగి ఉన్న క్రీడాస్ఫూర్తిని బయటకు తీసి సత్తా నిరూపించుకోవాలని ఎంఎల్ఎ సూచించారు. ఆటల వల్ల మానసిక ఉల్లాసం పెంపొందటమే కాకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ముందుగా జ్యోతి ప్రకాశనం గావించిన కలెక్టర్, ఎంఎల్ఎలు అనంతరం జిల్లా స్థాయి క్రీడలను ప్రారంభించి క్రీడాకారులతో పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిఓ శాంతకుమ్మ, జిల్లా క్రీడా అధికారి జగన్మోహన రావు, ఎండిఓ సాయినవీన్, వైసిపి నియోజక వర్గ సమన్వయకర్త ఎం.విశ్వేశ్వర రాజు, ఎంపిపి రత్నకుమారి, వైస్ ఎంపిపి కనకాలమ్మ, సర్పంచులు సీదరి రాంబాబు, వంతాల రాంబాబు, జి.నీలకంఠం, ఎఎంసి చైర్మన్ సూరిబాబు, ఎంపిటిసిలు ఎల్.రామకృష్ణ పాత్రుడు, సన్యాసిరావు, ఆహార సలహా మండలి చైర్మన్ సరస్వతి, పీడిలు పాంగి సూరిబాబు, పాంగి సింహాచలం, బల్లా సత్యవతి, అదనపు ప్రభాకర్, కె.అప్పలరాజు, లకే సీతారాం, బాకురు లింగరాజు, పీఈటీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలపై ఫిర్యాదు చేయండి : సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి



పాడేరు,జనవరి31,ప్రభాతవార్త

ప్రజా పంపిణీ వ్యవస్థపై ఫిర్యాదులకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు పాడేరు డివిజన్ సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి వెల్లడించారు. పాడేరు డివిజన్ పరిధిలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిర్వహిస్తున్న బియ్యం పంపిణీ, ఇతర రేషన్ సరుకుల సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగినా, సక్రమంగా పంపిణీ జరగకపోయినా, బియ్యం పక్క దారి పట్టినా, ఇతర సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చును, తగు సలహాలు సూచనలు ఇవ్వవచ్చని ఆమె తెలిపారు. ఫిర్యాదులకు 94409 33450 నంబరుకు ఫోన్ ద్వారాగాని, వాట్స్ యాప్ సందేశం ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదు దారులు పూర్తి వివరాలు, ఫోన్ నంబరు తెలియజేయాలని ఆమె సూచించారు.

## అల్లూరి జిల్లా నూతన జేసిగా భావన వశిస్ట్ బాధ్యతలు స్వీకరణ



పాడేరు,జనవరి31,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా నూతన సంయుక్త కలెక్టర్‌గా భావన వశిస్ట్ భాధ్యతలు బుధవారం స్వీకరించారు. భావన జేసిగా జిల్లాకు రాకముందు గ్రామ, వార్డు సచివాలయ శాఖ అదనపు సంచాలకులుగా పని చేశారు. 2019 బ్యాచ్‌కు చెందిన భావన వశిస్ట్ సహాయ కలెక్టర్‌గా కృష్ణా జిల్లాలో శిక్షణ పొందిన అనంతరం పార్వతీపురం సబ్ కలెక్టర్‌గా పని చేశారు. తదుపరి గ్రామ, వార్డు సచివాలయ శాఖకు బదిలీపై వెళ్ళిన ఆమె ఇటీవల జరిగిన బదిలీలలో ప్రస్తుత జేసి కార్తిక్ స్థానంలో నూతన జేసిగా బదిలీపై వచ్చి జాయిన్ అయ్యారు.

## ఉచిత గ్యాస్‌ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి : అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

### ముంచింగిపుట్టులో ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



ముంచింగిపుట్టు, జనవరి 31, ప్రభాతవార్త

ప్రతి ఒక్క లబ్ధిదారులు ఉచిత గ్యాస్ కనెక్షన్లను సద్వినియోగం చేసుకోవాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అర్హులైన లబ్ధిదారులకు ఆయన చేతులు మీదుగా గ్యాస్ కనెక్షన్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాలకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి అర్హులకు ఈ స్కీం వర్తిస్తుందన్నారు, ఉజ్వల స్కీమ్ దరఖాస్తు దారు తప్పనిసరిగా మహిళ అయి ఉండాలని, 18 సంవత్సరాలు దాటి ఉంటే అర్హులు అవుతారని అన్నారు. లబ్ధిదారులు ఎవరు కూడా గ్యాస్ అమ్మ రాదన్నారు. నిత్యం వినియోగిస్తూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం జిసిసి మేనేజర్ సిహెచ్ మోహన్ మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం 1144 దరఖాస్తులు అందాయని, అయితే ఈ దరఖాస్తుల్లో 538 మంది మహిళ లబ్ధిదారులకు ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 477 దరఖాస్తులకు సంబంధించి రెగ్యులేటర్లపై నుంచి వచ్చిన వెంటనే సంబంధిత లబ్ధిదారులకు కేవైసీలు తీసి లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. 53 దరఖాస్తులు కేవైసీ అప్లోడింగ్ పెండింగ్‌లో ఉన్నాయని, అదేవిధంగా 76 దరఖాస్తులు కేవైసీ పెండింగ్ ఉన్నాయని మేనేజర్ తెలిపారు. ఈ పథకానికి లబ్ధి పొంద దలిచే మహిళలు సంబంధిత లబ్ధిదారిని ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రెండు పాస్ పోటో సైజ్ ఫోటోలు, బ్యాంక్ అకౌంట్‌కు సంబంధించిన జిరాక్స్ కాపీలతో మండల కేంద్రంలో గల గిరిజన సహకార సంస్థ కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ గ్యాస్ కనెక్షన్ పొందే లబ్ధిదారులు గతంలో ఎటువంటి గ్యాస్ కనెక్షన్లు పొంది ఉండరాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ అరిసెల సీతమ్మ, ఎంపిడిఓ కె.కిరణ్ కుమార్, జిసిసి సూపర్డెంట్ పి కుమారస్వామి, వైసీపీ మండల అధ్యక్షుడు పి మల్లికార్జున్, వైసీపీ జిల్లా కార్యదర్శి అరబీరు జగబంధు నియోజకవర్గ కో-కన్వీనర్ కూడా దాసు, మండల కన్వీనర్ గొల్లూరి సన్యాసిరావు, జోలపుట్టు ఎంపీటీసీ కమల, జరెల సర్పంచ్ భాగ్య సృజన కోట ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి పెద్ద గూడ ఎంపీటీసీ తమర్భ గణపతి, సుజన కోట సర్పంచ్ వెంగడ. రమేష్, పెదగూడా సర్పంచ్ బాబురావు, మండల వైసీపీ కార్యకర్తలు సోనియా తిరుపతిరావు, అర్జున్ రాంప్రసాద్, పద్మారావు, సీనియర్ నాయకులు కూడా మచ్చెలింగం, గాసిరావు, జనం తిరుపతితో పాటు మండల గిరిజన సహకార సంస్థ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ ఎస్ శంకర్, బి.ప్రసాద్ రావు, గ్యాస్ గోదాం ఇంచార్జ్ రొయ్యల మురళీమోహన్రావుతో పాటు మండలంలో గల అన్ని డిఆర్డిపోలా సేల్స్ మెన్లు, సిబ్బంది, మహిళలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తెదేపాను ఓడించడానికి వైకాపా సిద్ధం?

### వైఎస్సార్ సీపీ పార్టీ గెలుపే లక్ష్యం : అరుకు నియోజకవర్గం శాసనసభ్యులు -వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు : చెట్టి ఫాల్గుణ



ముచంగిపుట్టు, జనవరి 31, ప్రభాతవార్త

వైఎస్సార్ సిపి పార్టీ కార్యాలయంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులతో అరుకు నియోజకవర్గం శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు తమ నాయకత్వంలో (అడుగుజాడలలో) నడుస్తూ తమ ఆదేశాలను అనుసరిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషిచేసి ప్రభంజనం సృష్టించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించుటలో పాలుపంచుకుంటామని ఈ సందర్భంగా తెలిపిన వైసిపి పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్. వైసిపి పార్టీ జిల్లా కార్యదర్శి జగబంధు. మండల జేసీ కన్వీనర్ కొండలరావు పెద్దగుడ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ బాబురావు గణపతి సుజానకోట సర్పంచ్, ఎంపిటిసి రమేష్, సుబ్బలక్ష్మి జోలాపూట్ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ నీలకంఠం, కమల జర్రెల సర్పంచ్ భాగ్యవతి సీనియర్ నాయకులు కూడా మత్యలింగం గాసిరం, నాయకులు కూడదాసు పద్మారావు, రాంప్రసాద్, సోనియా తిరుపతిరావు, సన్యాసిరావు, పనసపుట్టు సూపర్ సర్పంచ్, తిరుపతిరావు, క్రర్రీ ముకీపుట్ సూపర్ సర్పంచ్ అర్జున్ కించాయిపుట్టు సచివాలయ కన్వీనర్ సన్యాసిరావు తదితరులు అనేకమంది పాల్గొన్నారు.

## అనిత పరామర్శ...



నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

మండలం రాజయ్యపేట గ్రామంలో సెప్టిక్ ట్యాంక్ గొయ్యి తవ్వుతుండగా ఇసుక మేటల్లో ఇరుక్కు పోయి మరణించిన రంగాల జగదీష్ కుటుంబ సభ్యులను రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత బుధవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆమెతోపాటు పరామర్శించిన వారిలో మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఉండగా ఆయన ఆధ్వర్యంలో అనితమ్మ జగదీష్ కుటుంబానికి పార్టీ తరఫున పదివేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఆమెతోపాటు ఎంపిటిసి పిక్కి సత్తయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిక్కి గంగరాజు తదితరులు ఉన్నారు.

## గుల్లిపాడులో టిడిపి ప్రచారం...



నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

మండలంలోని గుల్లిపాడు గ్రామంలో బాబూ ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ, టీడీపీ, జనసేన ఉమ్మడి మ్యాను పేస్టోని ప్రతీ ఇంటికి తిరిగి టిడిపి, జనసేన కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు కోమర్తి సోమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కొప్పిశెట్టి వెంకటేష్ పాల్గొని పార్టీ మేనిఫెస్టోను తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి వై.బోయన రమణ, గొల్లపల్లి సత్యనారాయణ, కోమర్తి శివ, కోమర్తి పాపారావు, నాగేశ్వరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ పాంగి సౌభాగ్యవతి మరణించడం దురదృష్టకారం

### సౌభాగ్యవతి కుటుంబాన్ని పరామర్శించిన అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



ముంచంగిపుట్టు, జనవరి 31, ప్రభాతవార్త

మండలం దారెలా పంచాయతీ దారెలా గ్రామంలో ఇటీవల అంగన్వాడీ సమస్యలపై ముంచంగిపుట్టు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమంలో పాల్గొని స్పృహ తప్పిపడి పోయి మరణించిన పాంగి సౌభాగ్యవతి కుటుంబాని మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ సౌభాగ్యవతి మరణం దురదృష్టకరమని శోభాగ్యవతి కుటుంబాని ఆదుకోవాలని ధైర్యంగా ఉండాలని సౌభాగ్యవతి కుటుంబాన్ని కి అండగా ఉంటామని ప్రగాఢ సానుభూతి తెలిపి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట అరకు పార్ల మెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, టీడీపి నాయకులు మండి కిషోర్, పృథ్వి రాజు, త్రినాథ్, సమారెడ్డి ఆనంద్ చవిటియ గోపాల్, కామేష్, స్వామి, భాస్కర్, మురళి, రాజు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్తమ సేవలు అందించి పదవి విరమణ చేసిన ఎండి గాలీబ్



నర్సీపట్నం, జనవరి 31,ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సేవలు అందించి బుధవారం ఎండి గాలీబ్ పదవీ విరమణ చేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లికి చెందిన ఎండి. ఇబ్రహీమ్, మథిన్ బీబీ కుమారుడు ఎండి గాలీబ్ పెదబడ్డేపల్లి ఆర్సియం స్కూల్‌లో పదో తరగతి వరకు చదువుకున్నారు. అనంతరం కాకినాడ ప్రభుత్వ ఐటిఐలో ఎలక్ట్రిషియన్ కోర్సు చేసి బిలాయ్ స్టీల్ ప్లాంట్‌లో అప్రంటీస్ చేశారు. అనంతరం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగంలో చేరారు. అప్పటి నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన గాలిబ్‌అనేక సార్లు ఉత్తమ ఉద్యోగిగా బహుమతులు అందుకున్నారు. ఫోర్ మేన్‌గా బుధవారం పదవీ విరమణ చేసారు. స్టీల్‌ప్లాంట్‌లో అయనకు, ఆయన భార్య రజీయాను అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం అయన సేవలను కొనియాడారు. ప్రతి పనిలోను తనదైన ముద్రవేసారని, ఆయన సేవలు మరవలేనివని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది. కుమారులు వసిమ్, సధిమ్, బంధువులు పాల్గొన్నారు.

## పరికరాలను ఏర్పాటు చేయండి...



నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించే విధంగా నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులకు వినతి పత్రం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు ఎం.అప్పలరాజు నాయకత్వంలో వినతి పత్రం బుధవారం అందజేశారు.

## ఎన్ఎంఎంఎస్ ప్రతిభా పరీక్షల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తీర్ణత




నర్సీపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం వేములపూడి ఏపి మోడల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న 11 మంది విద్యార్థులు డిసెంబరులో జరిగిన ఎన్ఎంఎంఎస్ ప్రతిభా పరీక్షలో ఉత్తీర్ణత సాధించి స్కాలర్ షిప్‌కు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ సంధ్య తెలిపారు. వీరికి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఏడాదికి రూ.12వేలు చొప్పున స్కాలర్ షిప్ వస్తుందన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్ : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్ నిలబెట్టుకున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ స్టేడియంలో వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముందుగా సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంగా జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగేళ్లుగా డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేశారన్నారు. వైఎస్సార్ ఆసరాలో భాగంగా 56వేల మంది డ్వాక్రా మహిళలకు రూ.160కోట్లు నియోజకవర్గంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతీ ఇంటికి పథకాలు అందజేస్తున్నారన్నారు.మున్సిపాలిటీ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ. తమరాన అప్పలనాయుడు, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి టౌన్ అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, మెప్మా అధికారులు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, మహిళలు పాల్గొన్నారు.

## వైసిపి నుంచి టీడీపీలో చేరికలు



నర్సీపట్నం, జనవరి 31,ప్రభాతవార్త

నాతవరం మండలం శృంగవరం గ్రామంకు చెందిన సుర్ల శ్రీను ఆధ్వర్యంలో 40 వైసిపి కుటుంబాలు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాతవరం మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, నాతవరం మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మండలంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డాగ్స్ స్క్వాడ్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ



నర్సీపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

నర్సీపట్నం ఏఎస్పి కార్యాలయంలో కెన్నిస్ కెనాల్ (డాగ్స్ స్క్వాడ్)ను బుధవారం జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ డాగ్స్ సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నివారణకు పోలీస్ డాగ్స్ కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గంజాయి రవాణా నివారణకు డాగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సీపట్నంలో ప్రత్యేకంగా ట్రైనింగ్ అయిన డాగ్ స్వాడ్ శాశ్వతంగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీలు ఆడ్మినిస్ట్రేషన్ విజయ భాస్కర్, నర్సీపట్నం ఏ.ఎస్పి అధి రాజ్‌సింగ్ రాణా, క్రైమ్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణరావు, నర్సీపట్నం పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు తులసిరావు ఘాట్లో విగ్రహ ప్రతిష్ట భారీ తీర్థ మహోత్సవం, భారీ అన్నసంతర్పణ

### పలు సాంస్కృతి కార్యక్రమాలు



యలమంచిలి, జనవరి 31, ప్రభాతవార్త

దివంగత విశాఖ డైరీ చైర్మన్ ఆడారి తులసీరావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని యలమంచిలి పెండి పొలం ఆయన ఘాట్లో భారీ కాంస్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరిపేందుకు కుటుంబ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అదే ప్రాంగణంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించి తీర్థ మహోత్సవం ఏర్పాటు చేసి, రాష్ట్ర స్థాయి ఎడ్లబళ్ళు పందాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తులసిరావు తనయుడు డైరీ చైర్మన్ ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా నుండి మంత్రులు ఎమ్మెల్యేలు డైరీ డైరెక్టర్లు పలు పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.

## ఓట్లు దండుకోవడానికే టెట్, డిఎస్సి : గిరిజన సంఘం నేత ఎంఎం శ్రీను



ముంచంగిపుట్టు, జనవరి 31, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల నుంచి ఓట్లు దండు కోవడానికే టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదల చేశాయని గిరిజన సంఘం నేత ఎంఎం శ్రీను ఆరోపించారు. బుధవారం అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండి ఉంటే ఎన్నికల మేనిఫెస్టో భాగంగా ప్రతి ఏడాది జాబ్ కేలండర్ విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగులకు మభ్య పెట్టారని, ఐదు సంవత్సరాలు లేని డీఎస్సీ నోటిఫికేషన్ ఇప్పుడు ఎందుకు విడుదల చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ నోటిఫికేషన్ ద్వారా కోచింగ్ సెం టర్లుకు లబ్ధి చేకూర్చి, నిరుద్యోగుల నుంచి దరఖాస్తుల ఫీజు రూపంలో కోట్లు దండుకోవడంలో భాగమేన ని ఆయన మండిపడ్డారు. నిజంగా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిరుద్యోగుల నుంచి ఒక్క రూపా యి వసూలు చేయకుండా ఉచితంగా టెట్, డీఎస్సీ దరఖాస్తులను స్వీకరించాలని ఆయన అన్నారు.

## ఘనంగా చలపతిరావుకి సత్కారం



నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

పదవీ విరమణ చేసిన మండలంలోని బంగారమ్మపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లల చలపతిరావు దంపతులను జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మమ్మతో పాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పిటిసి గోసల కాసులమ్మ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, సర్పంచ్ గోసల నరసమ్మతోపాటు పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు సమతా సంస్థల అధినేత రాయి రమేష్ బాబు, గ్రామస్తులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున చలపతిరావు దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ చలపతిరావు లాంటి నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులు ఉండడం విద్యార్థి లోకానికే అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ ఉపాధ్యక్షులు కొవ్వూరి రమణ, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోపీనాథ్, గోసల శ్రీకాంత్, ఎంపిటిసి రాజగురువులు, గునుపూడి సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు), వైబోయిన వెంకటరమణతో పాటు ఏపీటీఎఫ్, యుటిఎఫ్, పిఆర్టియు నాయకులు ఉన్నారు.

## గోడ పత్రిక విడుదల...



నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

ఈనెల 4న జరిగే విశాఖ సాగర సంగ్రామ దీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఓట్ ఫర్ ఓపిఎస్ ఏపీసిపిఎస్ ఈఏ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమం గోడపత్రికను పిఆర్టియు మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు శివాజీ, వెంకటరమణులు బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు.



పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు పదవి విరమణ చేసిన బంగారమ్మపేట ప్రధానోపాధ్యాయులు నల్లల చలపతిరావు దంపతులు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మను ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేసిన దృశ్యం. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోపీనాథ్, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, విశ్రాంతి ఉపాధ్యాయులు రాయి రమేష్‌బాబు ఉన్నారు. (నక్కపల్లి: ప్రభాతవార్త)



## ఆరిలోవ సీఐగా గోవిందరావు బాధ్యతలు స్వీకరణ

ఆరిలోవ, జనవరి 31, ప్రభాతవార్త

నగర పోలీసు కమీషనర్ అదేశాలు మేరకు ఆరిలోవ శాంతిభద్రతల సీఐగా గంగుల గోవిందరావుకు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో బుధవారం గోవిందరావు నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆరిలోవ సీఐగా పనిచేసిన సోమశేఖర్‌ను శ్రీకాకుళంకు బదిలీ చేశారు. అదే విధంగా ఆరిలోవ శాంతిభద్రతల ఎస్.ఐ. సూర్యనారాయణను దువ్వాడ లా అండ్ అర్డర్ ఎస్.ఐ గా బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన స్థానంలో శ్రీకాకుళం నుంచి వై. కృష్ణ శాంతిభద్రతల ఎస్.ఐగా రానున్నారు.

## 11వ వార్డులో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం

ఆరిలోవ, జనవరి 31, ప్రభాతవార్త



స్థానిక 11వ వార్డు పరిధిలోగల కైలాసనగర్, శ్రీహరినగర్‌లో బుధవారం వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యంలో 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్ళి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మహాశక్తి, తల్లికి వందనం, దీపం పథకం, మహిళకు ఉచిత బస్ ప్రయాణం పథకాలను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒమ్మి అప్పలరాజు, లింగం సత్యనారాయణ, మూది అప్పారావు, పేపర్ నాయుడు, ఆదినారాయణ తదితర మఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ సిగరెట్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త



డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల విద్యా కమిషనర్ అదేశానుసారం కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ సిగరెట్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయంలో టొబాకో, గంజా, ఎలక్ట్రానిక్ సిగరెట్ మొదలగు వాటికి చాలా దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, డాక్టర్ జి వి ప్రతాప్ డాక్టర్ బి లక్ష్మీ తదితరులు పాల్గొని విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల వచ్చే దుష్ప్రభావాలను విద్యార్థులకు తెలియజేశారు ఈకార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయాలన్నింటిని వైసీపీ కార్యాలయాలుగా మార్చేశారు

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మానం ప్రణవ్‌గోపాల్

విశాఖసిటీ, జనవరి 31 ప్రభాతవార్త



కాకినాడలోని జేఎన్టీయూకేలో జగనన్న కాలేజీ కెప్టెన్సీ పేరిట వైసీపీ సభ నిర్వహించడాన్ని టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి విభాగం ఖండించిందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మానం ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విశ్వవిద్యాలన్నింటిని వైసీపీ కార్యాలయాలుగా మార్చేశారని ఆయన దుయ్యబట్టారు. ఉన్నత విద్యాలయాలుగా ఉండాల్సిన యూనివర్శిటీలు జగన్‌రెడ్డి పాలిట భజనాలయాలుగా మారాయి. ఈ మధ్యకాలంలో స్టేట్ సిలబస్, నిన్న సీబీఎస్ ఈ నేడు ఐబీ పేరుతో విద్యారంగంలో మరో కొత్త రకం ప్రయోగానికి పూనుకుంటున్నారని ఆయన తెలిపారు. గతంలో సీబీఎస్ సిలబస్ కోసం రూ.300 చొప్పున విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజులు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఐబీదేశ వ్యాప్తంగా కేవలం 224 పాఠశాలల్లోనే అమలులో ఉందని అలాంటిది ఏపీలో ఎలా అమలుచేస్తారు అని బైజూస్ ట్యాబుల పేరుతో రూ. 1,200 కోట్లు దోచుకున్నారు. ఇప్పుడు ఈ ఐబీసిలబస్ వెనక ఏ రహస్యం దాగుందో ఇటువంటి ప్రయోగాలతో ఇప్పటికీ నాణ్యమైన విద్యలో 3 వ స్థానం నుంచి 19 వ స్థానానికి పడిపోయాం అని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

## స్వాతంత్ర పోరాటంలో మహోన్నత వ్యక్తి గాంధీజీ

### మానవహక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్



విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

భారత దేశ స్వాతంత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి మహాత్మగాంధీ అని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ అన్నారు. నగరంలో రామ్‌నగర్ లోని హ్యూమన్‌రైట్స్ ప్రధాన కార్యాలయంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళుర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహింస, శాంతి ఆయుధాలుగా ఉపయోగించి బ్రిటీష్ వారిపై పోరాటాలు చేశారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం యువత ప్రజా సమస్యలై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రపంచానికి సత్యాగ్రహం అహింస అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసిన మహనీయుడు గాంధీ అన్నారు. ఆ అస్త్రాలను వాడటానికి కూడా ఎంతో ధైర్యం కావాలన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని అహింసతో ఎదురించి స్వాతంత్రాన్ని గాంధీజీ జీవితాన్ని విడదీసీ చూడలేమన్నారు. మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు రామకృష్ణ, సత్యనారాయణ, సుధీర్, నక్కాన అప్పారావు, సీతామహాలక్ష్మీ లాలం నారీమణి రాజాన నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న డ్వాక్రా బజార్



విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

డ్వాక్రా మహిళలు , చేనేత కార్మికులు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ కల్పించానే ఆలోచనతో డ్వాక్రా బజార్ పేరుతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. బీచ్‌రోడ్డు విశ్వప్రియా ఫంక్షన్ హాల్లో బుధవారం బి వస్తు, వస్త్ర ఉత్పత్తులను ప్రదర్శిచారు దేశ వ్యాప్తంగా మహిళలు తయారు చేసిన వస్తువులను ఒక వేదికపైకి తీసుకురావడానికి ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. పొందూరు, బెంగాలి పోచంపల్లి, గద్వాల్ కశ్మీర్, జైపూర్ లాంటి నగరాల నుంచి డా వ్రాక్రా మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను తెప్పించినట్లు నిర్వాహకుడు మహేష్ తెలిపారు ప్రేక్షకులను నుంచి మంచి ఆదరణ లభిస్తున్న నేపద్యంలో ఫిబ్రవరి 9వవరకు ఎగ్జిబిషన్ పొడిగించినట్లు తెలిపారు.

## నగర ప్రజలకు మౌళిక వసతుల కల్పనే లక్ష్యం

7వ పేజీ తరువాయి..

హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 6వజోన్ గాజువాక పరిధిలోని సుమారు 6.80కోట్ల రూపాయలతో బీటీ రోడ్లు సీసీ కాలువలకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ అభివృద్ధే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని ప్రజలకు మౌలిక వసతులుతో పాటు సంక్షేమ పథకాలు వైయస్సార్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. 73వ వార్డు సామనగర్ బ్రిడ్జి నుంచి వంటిల్లు జంక్షన్ వరకు బీటీ రోడ్లు హార్ట్‌మిక్స్ సిసి కాలువల నిర్మాణానికి సుమారు 4.80కోట్ల రూపయాలు వెచ్చించామని అలాగే 64నుంచి 75వార్డుల అనుసంధానం అయ్యే బీసీ రోడ్ద కాకతీయ ఐటిఐ జంక్షన్ నుంచి స్టీల్ ప్లాంట్ పై పై ఓవర్ వరకు బీటీ హాట్ మిక్స్ రోడ్డు నిర్మాణానికి సుమారు రెండు కోట్లు వెచ్చించి ఆ పనులకు శంకుస్థాపన చేసామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. గాజువాక అభివృద్ధి కొరకు కోట్లాది రూపయాలు జీవీఎంసీ నిధులతో పాటు ఎమ్మెల్యే నిధులను జోడించి అభివృద్ధి చేశామన్నారు. ప్రజలకు అవసరమ్యే మౌలిక వసతులు జగనన్న ప్రభుత్వం అమలు చేస్తుందని ఈసందర్భంగా శాసన సభ్యులు తెలిపారు. ఈకార యక్రమంలో ఆయా వార్డు కార్పొరేటర్లు సుజాత, గోవిందరెడ్డి వంశీరెడ్డి, గాజువాక వైయస్సా ర్ సీపీ పార్టీ నాయకులు, దేవాన్ష్ రెడ్డి, జోనల్ కమిషనర్ సింహాచలం జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు ప్రసాద్ బాబు ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదతరులు పాల్గొన్నారు.

## వాల్తేరు డివిజన్‌ను సందర్శించిన ఈస్ట్‌కోస్ట్ రైల్వే జీఎం మనోజ్‌శర్మ

విశాఖసిటీ, జనవరి 31 ప్రభాతవార్త

ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్‌మేనేజర్ మనోజ్‌శర్మ వాల్తేరు డివిజన్‌లో సౌకర్యాలు బుధవారం తనిఖీ చేరు. ఆయన తోపాటు డివిజనల్‌రైల్వే మేనేజర్ సౌరభ్‌ప్రసాద్, డివిజన్‌లోని ఉన్నతాధికారులు పాల్గోన్నారు. డివిజనల్‌లో పి.వే శిక్షణా కేంద్రంలో తనిఖీ ప్రారంభమైంది. జీఎం మనోజ్‌శర్మ అక్కడ సౌకర్యాలు పరిశీలించారు. శిక్షణా సంస్థలోని ట్రైనీలు, రైల్వే అధికారులతో ఆయన సంభాషిం చారు వివిధ అంశాలపై అభిప్రాయాన్ని తీసుకుని హరితహారం కార్యక్రమంలో భాగంగా సంస్థలో మొక్కలు నాటారు. అనతరం జీఎం ఇకోఆర్ మనోజ్‌శర్మ డిబిజనల్ రైల్వే ఆసుపత్రిని సందర్శించారు. అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి సౌకర్యాలు అవసరాలపై వారితో చర్చించి అభిప్రాయాలను తీసుకున్నారు.

## జగనన్నకే జనం జేజేలు పలుకుతున్నారు : ముత్తంశెట్టి

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 4వ విడత ఆసరా కార్యక్రమం 1వ వార్డులో ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈకార యక్రమంకి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో 1వార్డు నాయకులు ఘనంగా సాదర స్వాగతం పలకడం జరిగింది. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ముత్తంశెట్టి ప్రారంభించగా డ్వాక్రా ఉద్యోగులు జగనన్న ఫోటోతో కలిపి నవరత్నాలు రూపంలో అల్లిన ముగ్గును అందరినీ ఆకర్షితులును చేసింది. ఈకార్యక్రమంలో భాగంగా 1వ వార్డు కొండపేట నందు సామాజిక భవనం నిర్మాణంకై 30లక్షలు, పార్కును అభివృద్ధి చేయుటకు 19.50 లక్షలు రూ,బంగ్లామెట్ట జంక్షన్ ఉంచి వైయస్సార్ విగ్రహం వరుకూ సెంట్రల్ మీడియన్ ను పునరు ద్ధరణ చేయుటకు 30.30లక్షలు రూ. అంచనా విలువ జీవీఎంసీ సాధారణ నిధులు తో పలు అభివృద్ధి పనులకు ముత్తంశెట్టి చేతులు మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. 1వ వార్డు లో 4వ విడత ఆసరా పథకం ద్వారా 9,96,23,116 రూలబ్ధి చెక్కును ముత్తంశెట్టి చేతుల మీదుగా మహిళలకు అంది వ్వడం జరిగింది. జగనన్న పాలనలో లబ్ధి పొందిన మహిళలు సంతోషంతో వారు పొందిన లబ్దికోసం జగనన్న పాలనపై హర్షం వ్యక్తం చేస్తూ తెలిపారు. అనంతరం ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా మడం తిప్పకుండా ఆసరా తమ ఖాతాల్లో జమ చేసినందుకు సంతోషం తో మహిళా అక్కాచెల్లెళ్ళు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి జై జగన్ జై ముత్తంశెట్టి శ్రీనివాసరావు అంటూ నినాదాలతో హోరెత్తించి మళ్ళీ జగనన్నే రావాలి మా బ్రతుకులు మారాలి అంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలన జనరంజకంగా ఉందని ఆయన పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని దానికి ప్రధాన కారణం మేనిఫెస్టో హామీల్లో 99.5 శాతం అమలు చేసి నిబద్ధత చాటుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అందించే ఆ సంక్షేమ పథకాలు కూడా అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంతృప్తి స్థాయిలో అందిం చడం ఆయన ధ్యేయం అని ఆయన ఈ నాలుగున్నర ఏళ్ళలో 99.5శాతం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పదకాలు అందించిన జగనన్నకు సంతృప్తి లేదు ఇంకా పదకం అందని ఒక్కరైనా ఉన్నారేమా అనే ఆలో చనలతో జగనన్న సురక్ష జగనన్న ఎందుకు కావాలి. జగనన్న భవిష్యత్తు అనే నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని తక్షణ పరిష్కారం చేయడం జరిగిందని జగనన్న పాలనలో డిబిటీ నాన్ డిబిటీ రూపంలో పేదలకు రూ. 4.21లక్షల కోట్ల మేర పాలనను వికేంద్రీకరణ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సేవలన్నీ అందిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి విప్లవాత్మక సంస్కృకరణలుతో ప్రగతి పథంలో ప్రతీ గ్రామంలో వార్డులలో సుపరిపాలనతో అగ్రభాగాన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలబెట్టిన గొప్ప నాయకులు జగనన్న అని ఆయన పాలన కోసం మనం చెప్పుకోవడం విదితమే అయిన ఆయన పాలనను పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా చేశారని దేశ ప్రధాని మంత్రి మోదీ సైతం మెచ్చుకోవడం జరిగింది. ప్రజలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్న కు ఉందని తండ్రి సంపాదించిని ఆస్తులకు వారసులు ఉన్న ఈరోజుల్లో తండ్రి ప్రజాపాలన ఆశయాలకు అనుగుణంగా సేవా వారసత్వం పునతిపుచ్చుకున్న గొప్పనాయకుడు జగనన్న అని కరోనా సమయంలో కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అందించారని మహిళలు సాధకారికత తో మహిళలే మహరాణులు ని చేసిన ఘనత ఒక్క జగనన్నదే అని ఆయన మహిళా పక్షపాత కనుక వైసీపీ ప్రభుత్వం లో అన్నింటా మహిళలకు పెద్దపీట వేసారని రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయన పక్షాన నిలబడి ఫ్లాన్ గుర్తుపై ఓటేసి ఆయన్ని గెలిపించాలని జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలిలో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం 3వేల మంది మహిళా అక్కాచెల్లెళ్ళు కోసం ముత్తంశెట్టి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును ఆయన మొదటి నుంచి చివరి వరకు ఉండి వడ్డన చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు 1వ వార్డు వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్ గృహసారథులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## 3వ రోజు త్యాగరాజు ఆరాధన ఉత్సవాలు

విశాఖసిటీ, జనవరి 31 ప్రభాతవార్త

త్యాగరాజు ఆరాధన ఉత్సవాలలో 3వ రోజు అనేక మంది వర్ధమాన కళాకారులు పాల్గొన్నారు. ద్వారం అకాడమీ విద్యార్థులు చక్కటి ప్రతిభ చూపించేరు 8 వయస్సు నుంచి 84సంత్సరాల కళాకారులు అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొని శ్రావ్యంగా పాడి నివాళులు అర్పించేరు. చిన్న వయస్సులోనే ప్రతిభ బాగా ఉన్నందున నిబంధనలను సడలించి 12 సంవత్సరాల లోపు పిల్లలకు అవకాశం కలిగించడం జరిగింది. అలాగే 12 ఏళ్లలోపు అనుకుల ఆశ్రీత్, ఆర్ణవ్ అన్నదమ్ములిద్దరూ 10 కచేరిలో అత్యంత ఉన్నత ప్రతిభ చూపించి కీర్తనలు గానం చేసిన తీరు చాలా ప్రశంసనీయం కార్యదర్శి డాక్టర్ రాంబాబు. పంతుల గోపాలరావు, వారిద్దరినీ ప్రశాంసించగా శ్రోతలు కారతాల ధ్వనులతో అభినందించారు. 84 సంవత్సరాల వృద్ధురాలు అయినప్పటికీ వారణాసి సరస్వతి ,సర్గీయ మంగళంపల్లి బాలమురళి కృష్ణ శిష్యురాలు చేసిన కచేరిలో రాగాలాపన తోపాటు పాడిన కృతి తీరు ఇప్పటి కళాకారులకు ఒక ప్రేరణగా ఉంది హల్‌లో అందరు నిలబడి కారతాల ధ్వనులతో ప్రణమిల్లేరు. సంగీతం ఆనందంతో పాటు ఆరోగ్యాన్ని కూడా ఇస్తుందని నిరూపించేరు. గోపాలరావు ఫలాలతో సత్కరించేరు. బుధవారం 10 నిమిషాలులు 65 కచేరిలు, 15 నిమిషాల కచేరిలు 3, సీనియర్ విభాగంలో 5 కచేరిలు జరిగాయి. మొత్తం 167 కళాకారులు పాల్గొన్నారు. ఎక్స్‌ఫోన్ పై శ్రీకాకుళం కళాకారులు అద్భుతంగా వాయించి మెప్పించేరు.



## భారతీయ నౌకాదళ నౌక సంధాయక్

విశాఖసిటీ, జనవరి 31 ప్రభాతవార్త

భారతీయ నౌకాదళ నైక సంధాయక్ ఈ నెల 3న నిర్వహించనున్నారు. నేవల్ డాక్‌యార్డ్‌లో ఐఎన్ఎస్ సంధాయక్ ఈ వేడుకకు అధ్యక్షత వహించడానికి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పాల్గోడానికి విశాఖపట్నం రానున్నారు. ఈ వేడుకలకు చీఫ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ ఆర్.హరి కుమార్ పాల్గొనున్నారు. ప్రముఖులు సీనియర్ నౌకాదళం జీఆర్ఎస్ఈ అధికారులు పాల్గోంటారు. ఈ నౌక జీఆర్ఎస్ఈ కోల్‌కత్తాలో నిర్మించబడ టంతోపాటు డిజైన్ యుద్ధనౌక నిర్మాణంలో భారతదేశం యొక్క నైపుణ్యాన్ని పునరుద్ధాటించే 80 శాతం పైగా స్వదేశీ కంటెంటేను కలిగి ఉంది. 110 మీటర్లు ఓడ సుమారు 3800 టన్నుల స్థానభ్రంశం రెండు డిజీల్ ఇంజన్‌ల ద్వారా ఓడకు కావలసిన శక్తి అందిస్తూంది. 2021లో జూన్ 4 నిలివేసిన పూర్వపు సంధాయక్ నుండి దాని ప్రస్తుత అవతార్‌లో తిరిగి అవకాశం కల్పించారు. ఈ ఓడ 25 రోజులకు పైగా పనిచేయనుంది వేగాం 18 నాట్‌లకు పైగా జలాలను మ్యాపింగ్‌చేయడానికి విదేశీ సహకార సర్వేల నిర్వహణ ద్వారా హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారతదేశం యొక్క విస్తరణలో ఒక ముఖ్యమైన భాగం కావడానికి బలీయమైన ఆస్తిగా మారింది.

## మూడు నూతన శాఖలను ప్రారంభించిన కరూర్ వైశ్యా బ్యాంక్

జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త

కరూర్‌వైశ్యా బ్యాంక్ బుధవారం మూడు నూతన శాఖలను ప్రారంభించింది. వీటిలో తమిళనాడులోరెండు ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి ఉనానయి. దీంతో బ్యాంక్ యొక్క మొత్తం బ్రాంచ్ నెట్‌వర్క 834కి పెరిగింది. ఆత్మకూర్, నంద్యాల్‌జిల్లా, ఆంధ్రప్రదేశ్ (832వ శాఖ), దీనిని ఆత్మకూర్‌మున్సిపల్ కమిషనర్, శ్రీనివాసరావు ప్రారంభించారు. ఉసిలంపట్టి, మధురై జిలాల, తమిళ నాడు (833వ శాఖ, దీనిని ఉసిలంపట్టి మున్సిపల్ కమిషనర్ జె.గాంధీప్రారంభించారు. మాధుర్, చెన్నై సీనియర్ ప్రనిసపాల్, డాక్టర్ పురుషోత్తమన్ ప్రారంభించారు. వృదిధ, లాభదాయకత ఆస్తి నాణ్యత అనేమూడు స్తంభాలపై బ్యాంక్ తన ఆర్థిక వ్యవస్థను నిర్మించింది. బ్యాంకు మొత్తం వ్యాపారం 31.12.2023నాటికి రూ.1,58,357 కోట్లు కాగా, వీటిలో డిపాజిట్‌లు రూ.85,665కట్లు, అడ్వాన్సులు రూ,72,692కోట్లు. ఇతర కీలక ఆర్థిక నిష్పత్తులుగా ఉన్నాయని కెవిబిప్రతినిధి చెపా ్పరు.



## అలరించిన వేటూరి రచించిన సినీ గీతాలు

### గాయని సాహతీకి వేటూరి పురస్కారం ప్రదానం

జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త

వర్థమాన సినీ నేపథ్యగాయని సాహితికి వేటూరి యుగాని పుర స్కారం ప్రదానం చేయడం అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు జివిఎల్‌నర సింహారావు అన్నారు. సినీగయే రచయిత వేటూరి సుందరరామ్మూర్తి 98వ జయతి సందర్భంగా డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో ఆత్రేయ స్మారక కళాపీఠం ఆధ్వర్యం లోఎదలోమెహన లాహిరి శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రిగంటాశ్రీనివాసరావు మాట్లాడుతూ తెఉగు ఆన్ని, జానపదం, వేణువై వచ్చనుభవనానికి, రాలిపోయే వ్వా, నీకు వర్ణాలెందుకేవంటి గీతాలతో తెలుగుప్రజల గుండెల్లో నిలిచిన వేటూరి పేరిట పురస్కారం సాహతికి ఎంపికచేయడం హర్షణీయమన్నారు. అనంతరం శంబర జోగారావు సారథ్యంలో జరిగిన సంగీత విభావరలో సాహితి, రమేష్‌పట్నాయక్‌పాడి వేదం అణువణువున నాదం, జోగారావు హారిక పాడిన శ్రీలక్ష్మి పెల్లికి, బాలగణేష్, లిపక పాడిన కిన్నెరసాని వచ్చిందమ్మా తదితర వేటరి గీతాలు ఆలపించి ప్రేక్షకలను ఆకట్టుకున్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి గంటి మురళీ అధ్యక్షతవహించిన కార్యక్రమంలో విజయనగరం కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు అవనాపువిజ్జే, పైడాకృష్ణప్రసాద్, పీఠం అధ్యక్షులు ఉసిరికాయల చద్రశేఖర్, సుహాసినీ ఆనంద్, దాడిసత్యనారయణ, కళాసంస్థల అధినేతలు చెన్నాతిరుమలరావు, ఎస్ఎస్ఎన్‌రాజు పాల్గొన్నారు.

## విశాఖలో గుజరాతీ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించిన గుజరాత్ టూరిజం

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద నగరంగా గుర్తించబడిన విశాఖలోని భోజన ప్రియులను ఆకట్టుకుంటూ గుజరాతీ ఫుడ్ ఫెస్టివల్ గుజరాత్ టూరిజం నిర్వహించింది ఈ ఫెస్టివల్ లో ప్రామాణికమైన గుజరాతీ వంటకాలను నగర వాసులు ఆస్వాదించారు. హోటల్ నోవాటెల్ విశాఖ వరుణ్‌బీచ్ వద్ద నిర్వహించిన ఈ ఫుడ్ ఫెస్టివల్ గుజరాత్ మహోన్నత పాక శాస్త్ర వారసత్వంలోకి అతిధులను తీసుకువెళ్లింది. అసలైన గుజరాతీ వంటకాలు రుచిని అందించింది. హంద్వో, పత్రా, ఖాండ్వీ, ధోక్లా, ఖమాన్ ఫుల్వవాడి, బటాటా వాడా మెధినా గోటా వంటి సంప్రదాయ గుజరాతీ స్నాక్స్‌ని అందించడంతో ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభమైంది.

## షర్మిల లేకుంటే జగన్ సీఎం అయ్యేవారు కాదు

### -కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త



షర్మిల లేకుంటే జగన్ సీఎం అయి ఉండేది కాదు అని ఏపీ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్ అన్నారు. జగదాంబ వద్ద ఓ భవనం లో జరిగిన విలేకరుల సమావేశం లో గుత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి వరకు ప్రశాంతంగా ఉన నటువంటి కాంగ్రెస్ పార్టీ రాజకీయ సునామీని సృష్టిస్తూ ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటిస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ రాజకీయ సునామీని సృష్టిస్తూ ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటిస్తున్నటువంటి మా రాజన్న బిడ్డ షర్మిలమ్మ పై కొందరు వైసీపీ నేతలు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. ముఖ్యంగా వైసీపీ మహిళా నేతలు నోటికి షర్మిలమ్మ సాటి మహిళ అని కూడా చూడకుండా నోరు జారుతున్నారని అన్నారు. ఇది కరెక్ట కాదు అని మండిపడ్డారు. షర్మిల పర్యటన పట్ల జగన్, బాబు, పవన్ కు ఇతర పార్టీలన్నీటికీ కూడా వణుకు పుడుతుందన్నారు. నేడు వైసీపీ అదికారంలో ఉందంటే కేవలం షర్మిల పాదయాత్ర కారణం అన్నారు. మానవత్వాన్ని మర్చిపోయి కష్టకాలంలో పార్టీని ఆదుకున్నటువంట షర్మిలమ్మ విమర్షలు చేస్తుంటే ప్రజలు ఓటు రూపంలో బిజెపికి చమర గీతం పాడతారు అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా బుద్దేలకండ్ ప్యాకేజ్‌ను ఉత్తరాంధ్ర జిల్లాలకు రైల్వే జోన్‌స్టీల్‌ప్లాంట్ ప్రేవేటీకరణ కాకుండా 90శాతం కేంద్ర నిధులతో పోలవరం ప్రాజెక్టు ను పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ప్రజలు నేడు కాంగ్రెస్ ని నమ్ముతున్నారు అని అధికారంలోకి రాగానే హామీలు అమలు చేస్తామని చెప్పారు.

## పోలీసు వారికి లాస్ ల్యాబ్ వారు వాహనం అందజేత



అనకాపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

లారస్ ల్యాబ్స్ కంపెనీ జె ఎన్ ఫార్మా సిటీ పరవాడ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా అనకాపల్లి జిల్లా పోలీసు లకు బొలెరో నియో వాహనాన్ని కంపెనీ ప్రతినిధులైన ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ హ్యూమన్ రిసోర్సెస్ సిహెచ్ నరసింహా రావు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ ఎస్ శ్రీనివాస్‌రావు జిల్లా ఎస్సీ కెవి మురళికృష్ణ చేతల మీదుగా బొలెరో నివాహనాన్ని పరవాడ సబ్ డివిజన్ ఆఫీసు వద్ద అందజేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ కంపెనీ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ వాహనంతో పారిశ్రామిక ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించడం రోడ్డు భద్రత తదితర ప్రజలకు ఉపయోగపడే విధంగా వాడడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ కెవి సత్యనారాయణ, ఏఆర్ డిఎస్పి పి నాగేశ్వరరావు, పరవాడ ఎస్ హెచ్ ఓ బాలసూర యరావు, ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, వెంకట్రావు, సతీష్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన తెలుగు, హిందీ సినీ గీతాలు

జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త



జామీస్ ఇండియా గీత మాలిక పేరిట బుధవారం సాయంత్రం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన తెలుగు, హిందీసినీ గీతాల సినీ సంగీత విభావరి ఆద్యంతం ఆకట్టుకుంది. దీనిలో నగరానికి చెందిన గాయనీ గాకులూలపించిఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియా స్టేట్ చైర్మన్‌సన్‌మూర్తి జ్యోత ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పెమ్మరాజు రామ్, భయ్యా శ్రీనివాస్, లక్ష్మీసాత్విక, శ్రీదేవి, దుర్గాప్రసన్న, అపాపరావు, ఏబీ లిఖిత, సత్యనారాయణ, పివిఎస్వీ ప్రసాద్ తదితరులు పాల్గొని తెలుగు, హిందీ గీతాలతో అలరించారు. లక్ష్మీ స్వరూప వాగ్‌ఖ్యానంతో కార్యక్రమం ఆద్యంతం రక్తికట్టించింది. కళారంగ ప్రముఖులు పివిఎస్వీ ప్రసాద్, కొణతాలరాు, గంటిమురళీ, రాంబాబు, పిబిఖాన్ పాల్గొని అభినందించారు.


ఇండియన్ బ్యాంక్ — సరస్వతీ పార్క్ శాఖ
డి.నెం.30-15-176, సరస్వతీ పార్క్ జంక్షన్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్: 0891-2567933

బంగారు నగల వేలము నోటీసు

ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై మా బ్యాంకు తాలూక దిగువ దాఖలా నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున, వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికీని వారు ప్రతిస్పందించనందున, సదరు బంగారు నగలు ది.12-02-2024, సోమవారం సాయంత్రం గం॥ 4-00 లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.12-02-2024 మధ్యాహ్నం 3 గం॥లలోపు రూ.10,000/-లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| క్రమ సంఖ్య | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | నిలువు తూకం మొత్తం గ్రాములలో |
|---|---|---|---|
| 1. | 7041039053 | ముదునూరి సత్యనారాయణ రాజు, ఫ్లాట్ నెం.301, 2వ ఫ్లోర్, సాయిశ్రీ నిలయం, ఎస్‌జీఓస్ కాలనీ, శాంతిపురం, అక్కయపాలెం, విశాఖపట్నం. | 119.700 |

ప్రదేశం : సరస్వతీ పార్క్
తేది : 31-01-2024
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ శాఖ



ఇండియన్ బ్యాంక్ — గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్: 0891-2700200

స్వాధీనత ప్రకటన

(Appendix - IV) రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

[illegible]

తేది : 29-01-2024
ప్రదేశం : గాజువాక
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 1 ఫిబ్రవరి, 2024




## ఏపీ విద్యుత్ బిసి ఉద్యోగుల
# సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



# నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యం



## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలో వార్డు ప్రజలకు మౌలిక వసతులతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని మిగతా 6లో

# మరో రెండు వారాల్లో ఎన్నికల నోటిఫికేషన్ ....

ఇప్పుడు టెట్, డీఎస్సీ అంటూ ఓట్ల రాజకీయం మొదలు పెట్టేశారు -ఇది ముమ్మాటికి ఫేక్ నోటిఫికేషన్ -దీన్ని నిరుద్యోగులు నమ్మే పరిస్థితులల్లో లేరు... -ఎన్నికల సీజన్ వచ్చింది... ఇప్పుడు డీఎస్సీ అంటూ షో చేస్తున్నారు... -ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు


8లో

# టెస్టు మ్యాచ్‌కు అంతాసిద్ధం

## ప్రాక్టీసుతో భారత్ -ఇంగ్లాండ్ క్రికెటర్ల సందడి


8లో



# ఆధునిక హంగులతో సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున


8లో



# జగనన్నకే జనం జేజేలు పలుకుతున్నారు : ముత్తంశెట్టి


6లో



## దుర్గమాంబ కుంచుమాంబ అమ్మవార్ల పండుగ మహోత్సవంలో పాల్గొన్న ఆడారి

# అచ్చుతాపురం మండలం సెజ్ కాలనీలో పలు ప్రారంభోత్సవాలు


8లో

## యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు



# మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం...రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది



## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం ఎగ్జిబిషన్ గ్రౌండ్ నక్కవానిపాలెం వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం దగ్గర సెల్ పెట్రోల్ బంక్ పక్కన వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ , పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ ఎ రెహమాన్ పాల్గొన్నారు. ఈమేరకు పారిశ్రామిక ప్రాంతం 7వవార్డులు కు సంబంధించి జగనన్న ప్రభుత్వం డ్వాక్రా సంఘాల అక్కచెల్లిమ్మలకు అందిస్తున్న వైయస్సార్ ఆసరా కింద 20162 మంది లబ్దిదారులకు 39,36,34,291 రూపాయల చెక్కును మొత్తం అందజేశారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం ద్వారా రహస్యం సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళ అభివృద్ధి కి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు.మహిళా సంక్షేమమే ధ్యేయంగా దేశంలో పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని ప్రజలకు తెలియజేశారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పనిచేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ని అన్నారు. అక్క చెల్లెలు అమ్మలే నా నమ్మకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారని ఆయన తెలియజేశారు. చంద్రబాబునాయుడ అధికార దాహంతో ప్రజలను మల్ల మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మిగతా 8లో

# రూ.1,62,211 కోట్ల ఎగుమతులు నమోదు చేసిన విఎస్ఇజెడ్

జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త



విఎస్ఇజెడ్ ఏప్రిల్-డిసెంబర్ 2023 కాలంలో రూ.1,62,211 కోట్ల ఎగుమతులను నమోదు చేసి 24 రెటు పెరుగుదల నమోదుచేసిందని (విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్‌జోన్ (విఎస్ఇజెడ్) జోనల్‌డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్‌ముప్పాల తెలిపారు. సంబంధిత కాలానికి అంటే, 2022-23కి మునుపతి సంవత్సరం కంటే శాతం ఇందులో సేవల ఎగుమతు రూ॥1,17, 300 కోటు మరియు సరుకుల ఉమతులు రూ.44,911 కోట్ల. సేవల ఎగుమతులు 23 వాతం పెరిగాయి. అదే సమయంలో సరుకుల ఎగుమతులు మునుపలి సంవత్సరంతో పోలిస్తే 27 శాతం పెరిగాయ. విఎస్ఇజెడ్ రూ.1,04,961 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది, 30.6.2023 నాటికి 6,61,579 మందికిఉపాధిని కల్పించిందన్నారు. 3వ త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్-2023) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక కొత్త సెజ్ ప్రతిపాదన, 4 కొత్త సెజ్ యూనిట్ ప్రతిపాదనలకుఆమోదం లభించిందని ఆయన తెలియచేసారు. ఎస్ఇజెడ్ పెట్టుబడి రూ.980 కోట్లు , 10,240 మందికి ఉపాధి కల్పిస్తాం.కొత్తగా ఆమోదించబడిన సెజ్ యూనిట్లు రూ.67.89 కోట్లతో 732 మందికి ఉపాధి కల్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో వేర్‌హౌసింగ్ మరియ సహాయకమిగతా 8లో

# విద్యుత్ సంస్థల ప్రతిపాదనలపై ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

## ఏపీజెన్కో ప్రతిపాదనపై గురువారం కొనసాగనున్న ప్రజాభిప్రాయ సేకరణ


8లో

## వైసీపీ అరకులోయ నియోజక వర్గ సమన్వయ కర్తగా రేగం మత్స్యలింగం నియామకం 9లో

# మచ్చలేని మహానేత సీఎం జగన్..

## అంబరాన్నంటిన ఆసరా నాల్గోవ విడత సంబరాలు -దక్షిణంలో డ్వాక్రా మహిళలకు 65కోట్ల 59 లక్షల 39వేలు అందజేత -జగనన్నకు పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్





విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అధ్యక్షతన టర్నర్ చౌల్ట్రీ వేదికగా నిర్వహించిన నాలుగో విడత ఆసరా సంబరాలు అంబరాన్నంటాయి దక్షిణ నియోజకవర్గం కార్పొరేటర్లు, వైసీపీ నేతలు, వైసీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కొండా రాజీవ్ జోనల్ కమిషనర్ 4సమక్షంలో జరిగిన ఈ వేడుకను డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పోటెత్తారు. జై జగన్ జై వాసుపల్లి అంటూ... ప్రాంగణమంతా నినాదాలతో హోరెత్తింది వక్తలు మాట్లాడిన అనంత రం దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రసంగించారు ముఖ్యమంత్రి మిగతా 8లో

## ఆధునిక హంగులతో సీతమ్మధార తహాశీల్దార్ కార్యాలయం

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా యంత్రాంగం సమకూర్చిన నిధులు, దాతలు అందించిన ఆర్ధిక సహాయంతో ఆధునిక హంగులతో తీర్చిదిద్దిన సీతమ్మధార తహాశీల్దార్ కార్యాలయం భవనాన్ని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున బుధవారం ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాధన జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్ ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతమ్మధార తహాశీల్దార్ కార్యాలయం ఆధునికీకరణ పనులు చేపడతామని స్థానిక అధికారులు తెలిపిన వెంటనే రూ. 5లక్షలు మంజూరు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వ నిధులకు తోడుగా స్థానిక దాతలు కొంతమేర ఆర్ధిక వనరులు సమకూర్చేందుకు ముందుకు వచ్చారని ఆయా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. స్థానిక అధికారులు చూపిన చొరవ కూడా ప్రశంసనీయమని అన్నారు. ఈ ఆధునిక కార్యాలయం నుంచి ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలందించాలని అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ సూచించారు. రానున్నది ఎన్నికల కాలం కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలని మంచి పనితీరు కనబరచి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## దుర్గమాంబ కుంచుమాంబ అమ్మవార్ల పండుగ మహోత్సవంలో పాల్గొన్న ఆడారి

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

శ్రీహరిపురంలో జవహర్ నగర్లో దుర్గమాంబ కుంచుమాంబ అమ్మవారి పండగ మహోత్సవంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్కుమార్ బుధవారం ఉదయం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ముందుగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి అమ్మవారు తీర్ధప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్ధికంగా ఎదిగినప్పుడే దేశం...రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

7వ పేజీ తరువాయి..

విమర్శించారు. దేశంలో అన్ని రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూసే విధంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ ఇళ్లను లబ్దిదారులకు అతి త్వరలో అందించడం జరుగుతుందని అదేవిధంగా వన్సెంట్ భూములకు కూడా పట్టాలు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు తెలియజేశారు.ప్రజలకు సంక్షేమ ధకాలు కొనసాగాలంటే రాష్ట్ర ంలో వైఎస్ జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసి పశ్చిమ నియోజకవర్గంలో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. సమస్య అంటూ నా దగ్గరికి వచ్చిన వాళ్ళు సంతోషంగా తిరిగి వెళ్లాలన్నది నా లక్ష్యం అని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిగా కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమానికి వచ్చిన మహిళల సౌకర్యార్ధం ఆడారి ఆనంద్కుమార్ మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పిడి పాపనాయుడు, జోనల్ కమిషనర్ ఆర్ వి కృష్ణ,ఏడువార్డులకు సంబందించిన వార్డు కార్పొరేటర్లు మండల కమిటీ ప్రెసిడెంట్ వార్డు అధ్యక్షులు క్లస్టర్ కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు సీనియర్ నాయకులు, యువత, సోషల్ మీడియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని మహానేత సీఎం జగన్..

7వ పేజీ తరువాయి..

వైయస్ జగన్మోహన్రడెడ్డి తోనే మహిళ అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. కేవలం దక్షిణ నియోజకవర్గంలో ఉన్న 2678గ్రూపులకు గాను 26,906 మంది సభ్యులకు 65కోట్ల 59లక్షల 39వేలు రూపాయలు అందజేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అక్కచెల్లెమ్మలకు 6,900కోట్లు 80లక్షల కుటుంబాల ఖాతాల్లోకి నేరుగా అందజేసిన ఘనత జగన్మోహన్రెడ్డి దేనని కొనాయాడారు. ఒక్క రూపాయి అవినీతి లేకుండా పారదర్శకంగా అందిస్తున్న సుపరిపాలనను చూసి ఓర్వలేనీ ప్రతిపక్షాలు చేస్తున్న కుటిల రాజకీయాలకు మీరంతా 2024 ఎన్నికలలో జగన్మోహన్రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. చంద్రబాబు చేస్తున్న కమ్మ రాజకీయాలు కుటిల రాజకీయాలతో ప్రజలు నుంచి దోచుకోవడం దాచుకోవడం పచ్చ మీడియాతో అవాస్తవాలు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నాలుగున్నర ఏళ్ళలో రెండేళ్ళు కరోనాతో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ మిగిలిన రెండున్నర ఏళ్ళలోనే ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఏ ధనిక రాష్ట్రంలో లేని విధంగా విద్య, వైద్యానికి పెద్ద పీట వేసిన ఘనత జగనన్నదేనన్నారు. ఐబి లాంటి నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి అంతర్జాతీయ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చి దిద్దడానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అలాగే ఐదు లక్షల లోపు ఆదాయం కలిగిన ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేటర్ వైద్యం అందే విధంగా పాతిక లక్షల రూపాయలు ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా కార్పొరేటర్ వైద్యం అందిస్తున్నారని వెల్లడించారు,. కేవలం తన నియోజకవర్గంలోనే పాత పట్టణానికి కొత్త రూపు రేఖలు వచ్చే విధంగా 140కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జగరుతున్నాయని వెల్లడించారు. జగదాంబ నుండి పాతపోస్టాఫీస్ కనిపించే విధంగా విశాలవమైన 60అడుగుల రోడ్డు విస్తరణ పనులు సరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు పోర్టుల నిర్మాణాలు పేద ప్రజలు సంక్షేమం మహిళల సాధికారత, విద్య వైద్యానికి జగనన్న చేస్తున్న అభివృద్ధి కనబడటం లేదా అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. ఇంత గొప్ప నాయకత్వం కలిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డినీ మళ్లీ 2024లో మీరంతా ఆశీస్సులు అందజేసి కుటిల కుతంత్ర రాజకీయాల చేస్తున్న ప్రతిపక్షాలకు గట్టి గుణపాఠం చెప్పాలనీ కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్టేట్ అధికార ప్రతినిధి గ్రంథాలయ చైర్మన్ కొండా రాజీవ్ గాంధీ, దక్షిణ నియోజకవర్గం కార్పొరేటర్లు కోఆప్షన్ మెంబర్స్ వార్డు అధ్యక్షులు మండల ప్రెసిడెంట్స్ దేవాలయాల చైర్మన్లు జేసీఎస్ క్లస్టర్ ఇన్చార్జులు వైసీపీ సీనియర్ నాయకులు ఏపీడీపుణ్యవతి, కార్యకర్తలు అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## అచ్చుతాపురం మండలం సెజ్ కాలనీలో పలు ప్రారంభోత్సవాలు

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు (కన్నబాబు), మీజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) చేతుల మీదుగా అచ్చుతాపురం మండలం సెజ్ కాలనీలో పలు ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా 10లక్షల రూపాయలు వ్యాయామం నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ఎస్సి కాలనీ నుందు 5లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం 20లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించుచున్న ఇండోర్ స్టేడియం అదేవిధంగా వేదురవాడ గ్రామం నందు 17.67 లక్షల రూపయాలతో బల్క్ మిల్క్ సెంటర్ 23.94 లక్షల రూపాయలతో వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీ 20.80లక్షల రూపాయలతో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ సెంటర్ (వెల్నెస్ సెంటర్) మండల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మరో రెండు వారాల్లో ఎన్నికల నోటిఫికేషన్ ....

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

ఈ ఐదేళ్ల పాటు ఒక్కటంటే ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా అదిగో డీఎస్సీ, ఇదిగో డీఎస్సీ అంటూ మీరు చెప్పిన మాయ మాటలు నమ్మిన నిరుద్యోగులు విసిగిపోయారు. మాట తప్పను మడమ తిప్పను అంటూ అధికారం చేజిక్కించుకున్న జగన్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నాక మాటా తప్పేశారు. మడమా తిప్పేశారు....ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అన్నారు. మీరు చెప్పినట్లుగా ఒక ఏడాది జనవరి 1 పోతే మళ్లీ వచ్చే ఏడాది వస్తోంది తప్ప....జాబ్ క్యాలెండర్ మాత్రం రాలేదు. 25వేల టీచర్ పోస్టులతో మీరు అధికారంలోకి రాగానే మోగా డీఎస్సీ అని పదే పదే ఊదరగొట్టారు. గత అసెంబ్లీ సమావేశాల్లో 18,520పోస్టులు ఖాళీగా ఉన్నాయని త్వరలో డీఎస్సీ అన్నారు. మరోసారి అసలు స్కూళ్లలో ఎక్కడా ఖాళీలే లేవని చెప్పుకొచ్చి ఖాళీలపై గందరగోళాన్ని సృష్టించారు. గత 5ఏళ్లగా డీఎస్సీ కోసం లక్షలాది మంది నిరుద్యోగుల కళ్ళు కాయలు కాసేలా చూస్తుంటే ఇప్పుడు కేవలం 6,100 పోస్టులకు కేబినెట్ ఆమోద ముద్ర అంటూ కొత్త ప్రచారానికి తెర లేపారు. ఈ ఫేక్ నోటిఫికేషన్ డ్రామాలన్నీ నిరుదో గ్యులు గమనిస్తున్నారు. ఈ ఆరాచక జగన్మోహన్రెడ్డి ప్రభుత్వాన్నీ గద్దె దించేందుకు రాష్ట్రంలోని నిరుద్యోగులు అధైర్య పడాల్సిన అవసరం లేదు అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు అదైర్యపడాల్సిన అవసరం లేదు అని రానున్నది చంద్రన్న రాజ్యం భవిష్యత్తు మనదే అని రాష్ట్రంలో మిగిలి ఉన్న పోస్టులన్నీ భర్తీ చేసి మీ ఉద్యోగాలను మీకు ఇచ్చే బాధ్యత చంద్రన్నదే అని అన్నారు.

## రూ.1,62,211 కోట్ల ఎగుమతులు నమోదు చేసిన విఎస్ఇజెడ్

7వ పేజీ తరువాయి..

సేవలను అందించడం కోసం కాకినాడ ఎస్ఇజెడ్ లిమిటెడ్లోని ఎం/ఎస్.తన్మయి లాజిస్టిక్స్ కు ఒక కొత్తఎస్ఇజెడ్ యూనిట్ ప్రతిపాదనలను ఆమోదం పొందాయి. తెలంగాణలో ఒక కొత్త ఎస్ఇజెడ్-ఎంఎస్ ఎవర్టాప్ లండ్ అపరల్ అండ్ కాంప్లెక్స్ ప్రైవేట్ టెక్స్టైల్ /అప్పరల్ సంబంధిత యూనిట్లకోసం పరిమితం చేయబడింది. మూడు కొత్త ఎస్ఇజెడ్ యూనిట్ ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. అందులో 1.కుమారి ఎఫ్ఎంఐ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (యు-2), (2).కుమారి.మెడ్ట్రానిక్ ఇంజనీరింగ్ మరియు ఇన్నోవేషన్ సెంటర్ ప్రై.లిమిటెడ్ (యు-3),(3).కుఠరి మాక్సిమ్ ఇన్ఫోటెక్ ప్రైవేట్,లిమిటెడ్.పైన పేర్కొన్న అన్ని యూనిట్లు ఐటి/ఐటి ప్రారంభించబడిన సేవలను అందించడం కోసం ఏర్పాటు చేయబడతాయి.

## ప్రాక్టీసుతో భారత్ - ఇంగ్లాండ్ క్రికెటర్ల సందడి

విశాఖసిటీ, జనవరి 31 ప్రభాతవార్త

డాక్టర్ వైఎస్ఆర్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం బుధవారం భారత్ -ఇంగ్లాండ్ ఆటగాళ్లతో సందడి నెలకొంది. ఏసీఏ - ఏడీసీఏ బి గ్రౌండ్లో టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్శర్మ, సిరాజ్, శుభ్మన్, కెఎస్ భారత్ తదితర ఆటగాళ్లు ప్రాక్టీసు చేశారు. ఆదే విధంగా ఇంగ్లాండ్ క్రికెటర్లు కూడా ప్రాక్టీసులో మునిగిపోయారు. డాక్టర్ వైఎస్ఆర్ ఏసీఏ- వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్న రెండో టెస్టు మ్యాచ్లో భారత్ - ఇంగ్లాండ్ జట్లు తలపడనున్నాయి.

## వైసిపి అరకుపార్లమెంట్ 'సమన్వయకర్త',

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మికి అంతా'పాజిటీవ్':-అరకు పార్లమెంట్ పరిధిలో ఎమ్మెల్యేలతో సఖ్యత:-వైసిపి శ్రేణుల్లో నూతనోత్సాహం

పాడేరు,జనవరి31,ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టాణం ఆదేశాలు..ప్రాంతీయ సమన్వయ కర్త ఆదేశాలు చేస్తున్న దిశనిర్ధేశాలు తుచా తప్పకుండా పాటిస్తూ పాలనలో తన దైన ముద్రవేసుకుంటూ నియోజకవర్గ ప్రజలు మన్ననలు పొందుతూ ఉన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మిని పాడేరు ఎమ్మెల్యేఅభ్యఇర్ధగానే కొనసాగిస్తారనే పార్టీ శ్రేణులు అనుకున్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలను మార్చడం..అంతేకాకుండా మంత్రులను సైతం ఎంపి,అలాగే వారి స్థానాలను మార్చి వేరే నియోజకవర్గాలకు సమన్వయ కర్తలుగా నియమిస్తూ 'వైనాట్ 175' లక్ష్యంతో వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్న వైసిపి అధినేత,రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహాన్రెడ్డి వ్యూమాంలో భాగంగా నియోజకవర్గంలోనే కాకుండా అల్లూరి జిల్లా వ్యాప్తంగా మంచి పట్టు ఉన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మిని అరకు పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా చేసుకుని వైసిపి అరకుపార్లమెంట్ సమన్వయకర్తగా పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని పార్టీ అదిష్టాణం నియమించడంతో అల్లూరి జిల్లా వైసిపి శ్రేణుల్లో నూతనోత్స హం నెలకొంది.ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షురాలుగా గత ఏడాది అధిషా ్టణం నియమించింది.దీంతో ఎమ్మెల్యే అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న రంపచోడవరం,అరకు,పాడేరు,పాలకొండ,కురుపాం,సాలూరు నియోజక వర్గాల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి విసస్తృతంగా పర్యటించి ఆయా ఎమ్మెల్యేలు నాగులాపల్లి ధనలక్ష్మి,చెట్టి పాల్గుణ,కళావతి,డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర,మాజీ మంత్రి పాముల పుష్పశ్రీవాణిలతో తరుచూ కలుస్తూ ఆయా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులపై చర్చిస్తూ అప్పటిలోనే ప్రత్యేక దృష్టి పెట్టారు.పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సఖ్యత తో ఉంటూ వారితో స్నేహపూర్వకంగా మెలుగుతూ ఉన్నారు.దీంతో పాడేరు ఎమ్మెల్యేభాగ్యలక్ష్మిని వైసిపి అరకు పార్లమెంట్ సమన్వయ కర్తగా(ఎంపి అభ్యర్థిగా) పార్టీ అధిష్టాణం నియమించడంతో పార్టమెంట్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలను కలుస్తూ వస్తున్నారు.ఇటీవల డిప్యూటీ సిఎం రాన్నదొరను,మిగిలిన ఎమ్మెల్యేలను స్వయంగా కలుస్తూ పార్టీ ఆదేశాలు మేరకు అందరూ సమన్వయంతో పార్టీ విజయానికి ఏవిధంగా ముందుకు వెళ్లాలనే దానిపై చర్చిస్తూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ముందుకు సాగుతున్నారు.పాడేరు నియోజకవర్గంలో గతంలో ఏ ఎమ్మెల్యే పర్యటించని మారుమూల ఉన్న గిరిజన గ్రామాల్లో పర్యటిస్తూ గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో ప్రతీ ఇంటి గడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న అబివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ అర్హులైన వారికి పథకాలు అందక పోతే వెంటనే వారికి అందేలా చర్యలు తీసుకుంటూ పాడేరు నియోజకవర్గంలో వైసిపి ని మరింత పటిష్టం చేసిన ఘనత పాడేరు భాగ్యలక్ష్మి దక్కుతుంది.ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పనితనం పార్టీ కోసం శ్రమిస్తున్న సేవలను గుర్తించి అరకు పార్లమెంట్ సమన్వయ కర్తగా అధిష్టాణం నియమించింది.అధిష్టాణం నిర్ణయాన్ని స్వాగతిస్తూ అరకు పార్లమెంట్లో ఏవిధంగా వైసిపి జెండా మళ్లీ ఎగురవేయాలనే వ్యూహరచనతో ఎమ్మెల్యే ముందుకు వెళుతున్నారు.అరకు సమన్వయ కర్తగా భాగ్యలక్ష్మిని నియమించిన అధిష్టాణం నిర్ణయాన్ని వైసిపి శ్రేణులు స్వాగతిస్తూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయడానికి పార్టీ శ్రేణులు నూతనోత్సాహంతో సమాయత్తం అవుతున్నారు.అరకు పార్లమెంట్ పరిదిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల పార్టీ శ్రేణులు,నాయకులు,ప్రజా ప్రతినిధులు భాగ్యలక్ష్మిని సమన్వయ కర్తగా నియమించడంతో అందరూ స్వగతిస్తూ ఉన్నారు.పార్లమెంట్ నియోజకవర్గంలో ఎక్కడా భాగ్యలక్ష్మి నియామకంపై వ్యతిరేకత కనిపంచకుండా ఉంది.కొన్ని నియోజకవర్గాల్లో బహిరంగానే సమన్వయ కర్తల నియామకాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా భాగ్యలక్ష్మి విషయంలో పార్లమెంట్ స్థాయిలో ఎక్కడా వ్యతిరేకత కానరాలేదు.దీంతో వైసిపి అధిష్టాణం కూడా భాగ్యలక్ష్మి అభ్యర్థత్వం విషయంలో మంచి నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ శ్రేణుల మద్దతు కూడా బాగానే ఉందనే అభిప్రాయానికి వచ్చారు.రానున్న ఎన్నికల్లో అరకు పార్లమెంట్లో తన సత్తా చాటడానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సమాయత్తం అవుతున్నారు.

## టెస్టు మ్యాచ్కు అంతాసిద్ధం - నిర్వహణ ఏర్పాట్లు పూర్తి

### 2వ తేదీ నుంచి విశాఖ వేదికగా మ్యాచ్ -రోజుకు 2 వేల మంది చొప్పున 5 రోజులకు 10 వేల మంది విద్యార్థులకు ఉచిత ప్రవేశం -క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు రోజుకు 2,850 మంది చొప్పున 5 రోజులకు 14,250 మందికి కూడా ఉచితమే -ఇప్పటి వరకు ఆన్లైన్లో 15వేలు, ఆఫ్లైన్లో 5వేల టికెట్లు విక్రయం : ఏసీఏ కార్యదర్శి ఎన్.ఆర్.గోపినాధ్రెడ్డి

విశాఖసిటీ, జనవరి 31 ప్రభాతవార్త

భారత్ -ఇంగ్లాండ్ రెండో టెస్టు మ్యాచ్కు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్ఆర్.గోపినాథ్ రెడ్డి వెల్లడించారు. వైజాగ్లోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీఏ-ఏడిఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం నుంచి 6వతేదీ వరకు నిర్వహించనున్న టెస్టు మ్యాచ్ను దృష్టిలో ఉంచుకొని ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో భారీ భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు ఆన్లైన్లో 15 వేలు, ఆఫ్లైన్లో 5 వేల వరకు టికెట్లు విక్రయించినట్లు వెల్లడించారు.

### విద్యార్థులు, క్లబ్ క్రీడాకారులకు ఉచితం ....

విద్యార్థులకు ఈ మ్యాచ్కు ఉచిత ప్రవేశం కల్పిస్తామని రోజుకు 2 వేల మంది చొప్పున 5 రోజులకు 10,000 మంది విద్యార్థులు మ్యాచ్ చూసే అవకాశం కల్పిస్తామని అన్నారు. అయితే విద్యార్థులు యూనిఫాంతో రావాలి లేదా ఐడీ కార్డులు తప్పనిసరిగా చూపించాలని విద్యార్థులను గేట్ నంబర్ 14 నుంచి కె స్టాండ్లోకి అనుమతిస్తారని అన్నారు. అదేవిధంగా రోజుకు 2,850 మంది చొప్పున క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు 5 రోజులకు కలిపి 14,250 మందికి ఉచిత ప్రవేశం కల్పిస్తామని తెలియజేశారు.

### పార్కింగ్ ప్రాంతాలు ఇవే.......

ప్రేక్షకులు తమ వాహనాలను కల్యాణ్కుమార్ పార్కింగ్ లేఅవుట్ బి గ్రౌండ్లో ప్రతేకంగా ఏర్పాటు చేసిన స్థలంలో పార్కింగ్ చేసుకోవాలి. స్టేడియం పరిసర ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్కు అవకాశం లేదు.

### ఉచితంగా తాగునీరు......

ప్రేక్షకులకు ఉచితంగా త్రాగునీరు అందిస్తారు. కొనుగోలు చేసేందుకు ప్యాకింగ్వాటర్ బాటిళ్లు అందుబాటులో ఉంటాయి. ఆదేవిధంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన రకరకాల ఫుడ్స్టాల్స్ అందుబాటులో ఉన్న వంటకాలను కొనుగోలు చేసుకోవచ్చు.

### వీటిని స్టేడియంలోకి తీసుకెళ్లకూడదు......

స్టేడియంలోనికి బయట నుంచి నీళ్ల బాటిళ్లతో సహా ఎలాంటి తినుబండారాలను ప్రేక్షకులు తమ వెంట తీసుకురావద్దని సూచించారు. వీటితోపాటు కెమెరాలు, బ్యానర్లు , జెండాకర్రలు, స్కూలు బ్యాగులు, లాప్టాప్స్, అగ్గిపెట్టెలు, బైనాక్యులర్స్, బ్యాటరీలు, సిగరెట్లు, లైటర్లు, హెల్మెట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు.

### 8 గంటల నుంచి స్టేడియంలోని అనుమతి ......

మ్యాచ్ ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతుంది. ప్రేక్షకులను ఉదయం 8 గంటల నుంచి స్టేడియంలోకి అనుమతిస్తారు. 5 రోజుల పాటు జరిగే మ్యాచ్ ప్రశాంతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. స్టేడియంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమే బయటకు వెళ్లి తిరిగి రావడానికి అవకాశం ఉంటుంది.

### టికెట్ ధరలు రూ.100 నుంచి అందుబాటులో .....

జనవరి 15 వ తేదీ నుంచి ఆన్లైన్ 26 నుంచి ఆఫ్లైన్టికెట్లు విక్రయాలు ప్రారంభమయ్యాయి. టికెట్ ధరలు రూ100 నుంచి రూ1,500 వరకు ఉన్నాయి. వీటిలో కూడా 5 రోజులకు (సీజన్) ప్యాకేజీ రూపంలో తక్కువ ధరకే ఇస్తున్నాంఅని నిర్వాహకులు తెలిపారు. రోజువారి టికెట్లు రూ.100 ,రూ200 ,రూ300, రూ500 కాగా సీజన్ మొత్తం (5 రోజులకు కలిపి) రూ.400 , రూ800, రూ 1000 చొప్పున విలువ చేసే టికెట్లు అందుబాటులో ఉన్నాయి. టికెట్లు ఇన్సైడర్ ఇన్ వెబ్సైట్ లోనూ, పేటీఎం యాప్లో టికెట్లు లభిస్తాయి. ఫిబ్రవరి 6వ తేదీ వరకు పీఎం పాలెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీఏ- వీడీసీఏ క్రికెట్ స్టేడియం ఫిబ్రవరి 1వ తేదీ వరకు స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రతేకయక ఏర్పాటు చేసిన కౌంటర్లలో టికెట్లును కొనుగోలు చేయొచ్చనితెలిపారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు టికెట్లు విక్రయించేలా ఏర్పాట్లు చేసినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాధ్రెడ్డి వెల్లడించారు.

## ఏపీ విద్యుత్ బిసి ఉద్యోగుల ...

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 18వ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార ్యక్రమం బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి కాంప్ కార్యాలయంలో చైర్మన్జస్టిస్ సివి నాగార్జున రెడ్డి , ఏపీఈఆర్సి కమిషన్ సభ్యులు ఠాకూర్ రామసింగ్, పి వెంకటరామిరెడ్డి, చేతుల మీదుగా ఘనంగా ఏపీఈఆర్సి క్యాంప్ ఆఫీస్లో ఆవిష్కరించబడింది. ఈకార్యక్రమానికి ఎనీజెన్కో ఎండి, ఏపీట్రాన్స్కొ జాయింట్ మేనేజింగ్ డైరెక ర్ పృధ్వీతేజ్ ఇమ్మడి, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్ట ర్ కె సంతోషరావు ఏపీట్రాన్స్కొ డైరెక్టర్ ఏకెవి భాస్కర్ హాజరైనారు ఈకార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సనపల వెంకటరావు ఏపీఈపీడీసీఎల్ కంపెనీ ప్రెసిడెంట్ కె సాయిబాబు విశాఖపట్నం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి కృష్ణ, దాలినాయుడు, సతీష్, చిన్నమనాయుడు, తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శులు కె శివ, కెవి నరసింహారావు విజయనగరం జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు ఆర్ అప్పలనాయుడు, కె సన్యాసినాయుడు ఏపీ ట్రాన్స్కొ అధ్యక్షులు జి రంగారావు శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి చల్లా వెంకటేశ్వరరావు శ్యామల రావు, యం ఎస్ ప్రసాద్ తిరుపతిరావు, రాజులు జగదీష్, ఇతర జిల్లా బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు బీసీ ఉదో ్యగులు పాల్గొన్నారు.

## 2.74 లక్షల మంది ఓటర్లుకు సౌకర్యాల ఏర్పాట్ల పరిశీలన

### పాడేరులో ఓట్ల లెక్కింపు ప్రక్రియ : ఇఆర్ఓ, రంపచోడవరం సబ్కలెక్టర్ ప్రశాంత్కుమార్

రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో గల11 మండలాల్లో ఉన్నటు వంటి 399 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన సౌకర్యాలనుక్షేత్రస్థాయిలో తాను పరిశీలన చేస్తున్నట్లు ఇఆర్ఓ, రంపచోడవరం సబ్కలెక్టర్ ప్రశాంత్కుమార్ అన్నారు. 11 మండలాల్లో గల పోలింగ్ కేంద్రాలను నుండి ఇవియంలకు అల్లూరి జిల్లా కేంద్రం పాడేరుకు తరలించడం జరుగుతుందన్నారు.బుధవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో జెడ్డంగి పిహెచ్సిని ఆకస్మిక తనిఖీ చేసారు. పిహెచ్సిలో ల్యాబ్, రోగులు గది, మందులు నిల్వ చేసే గది, ల్యాబ్ రికార్డులను చూసారు. పిహెచ్సిలో సమస్యలను డా.నాగార్జున సబ్కలెక్టర్కు తెలిపారు. గాయాలతో వచ్చే రోగులను శుభ్రం చేసే డ్రసింగ్ రూమ్ను శుభ్రంగా ఉండాలని, వైద్యపరీక్షలకు వచ్చిన



రోగులకు నిలబెట్టకుండా కుర్చోనేలా ఏర్పాటు చేయాలని సూచించారు. తంటికొండ యంపిపి స్కూల్లో పోలింగ్ కేంద్రాన్ని చూసారు. మరుగుదొడ్డి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అక్కడ పనిచేస్తున్నవారికి సబ్కలెక్టర్ తెలిపారు. తహాశీల్దారు కార్యాలయంలో బియల్ఓలతో జరిగిన సమావేశంలో పోలింగ్పోలింగ్తో సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. సమాచారం ఎప్పుడు అడిగినా వెంటనే తెలుపాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లుతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పాత్రికేయులుతో మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాల్లో గంగవరం, మారేడుమిల్లి, ఎటపాక మండలాల్లో గల పోలింగ్ కేంద్రాలను మాత్రమే ఇంకా తనిఖీలను చేయాల్సి ఉందన్నారు. 59 మందిసెక్టార్ ఆపీసర్లు 11 మండలాల్లో నియమించడం జరిగిందన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్, ర్యాంప్లు, రవాణా వంటి అంశాలనుప్రామాణికంగా చూస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాలకు వికలాంగులు, వృద్ధులను తీసుకుని రావడానికి వాహనాలు వెళ్ళే పరిస్థితిని తెలుసుకోవడం జరిగిందన్నారు. సెల్సిగ్నల్స్ ప్రాంతాలను నమోదు చేసారన్నారు. ఈకార్యక్రమంలో తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ, విఆర్వో నానాజీ, సెక్టార్ ఆఫీసర్లు ఆదినారాయణ, రమేష్నాయుడు, సూరయ్యరెడ్డి బియల్ఓలు, త్రినాద్ పాల్గొన్నారు.

## బూటకపు డీఎస్సీతో ప్రభుత్వం మోసం

చోడవరం, జనవరి 31, ప్రభాతవార్త



ఏపీ ప్రభుత్వం ఈ రోజు క్యాబినేట్లో ఆమోదం పొంది 6100 డీఎస్సీ ఉద్యోగాలతో నోటిఫికేషన్ ఇస్తామని తెలపడం జరిడింది. ఇది ఒక మోసపూరిత నోటిఫికేషన్ అని ఏపీ నిరుద్యోగులను మోసం చేయడానికి ఆమోదించిన నోటిఫికేషన్ మాత్రమే అని ఉత్తరాంధ్ర నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు పుల్లేటి గణేష్ అన్నారు. ఎన్నికల ముందు ప్రధాన సభల్లో స్వయంగా ఏపీ ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి 23నేల టీచర్ ఉద్యోగాలు ఏపీ ఖాళీగా వున్నాయని అధికారం చేపట్టగానే మోగా డీఎస్సీ పేరుతో నోటిఫికేషన్ ఇస్తామని వాగ్దానం చేసి ఓట్లు వేయించుకొని అధికారం చేపట్టి ఇప్పుడు ఐదు సంవత్సరాల కాలయాపన చేసి టీచర్ ఉద్యోగార్తుల ఉద్యమాల తర్వాత ఇప్పుడు ఎన్నికల ముందు నిరుద్యోగులను మోసం చేస్తూ 6100ఉద్యోగాలకు క్యాబినేట్ ఆమోదం పొందిందని నోటిఫికేషన్ ఇస్తామని తెలియజేయడాన్ని ఉత్తరాంధ్ర నిరుద్యోగ జేఏసీ నుంచి తరపునుంచి ఖండిస్తున్నామని ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని కనీసం 15వేల పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేసి పది లక్షల డీఎస్సీ ఉద్యోగార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్లో జరగబోయే ఎన్నికల్లో నిరుద్యోగుల ఆగ్రహ జ్వాలలకు బలికాక తప్పదని హెచ్చరించారు.

## అభివృద్ధి -సంక్షేమం సమానంగా జగనన్న పాలన -ఎమ్మెల్యే గణేష్



మాకవరపాలెం జనవరి 31ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాలనలో సంక్షేమం-అభివృద్ధి సమానంగా సాగుతుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈమేరకు బుదవారం మండంలోని జి.కోదూరు జి.వెంకటాపురం పైడిపాల పాపయ్యపాలెం సచివాలయం పరిదిలో నిర్మించిన రైతుబరోసా కేంద్రాలు అరోగ్యఉపకేంద్రాలను ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారంభించారు.ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండల పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పైడిపాల కాలనీలో నిర్మించిన రైతుబరోసా కేంద్రానికి ప్రారంభించిన అయన విలేకరులతో మాట్లాడారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి వైఎస్,జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలో అన్ని రంగాలవారికి సమాన ప్రాధాన్యత కల్పిస్తూ సమానం సంక్షేమ పథకాలు నేరుగా అందజేస్తున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారన్నారు.సచివాలమాలు ఏర్పాటు వాలంటీర్లు నియామకంతో ప్రజలకు నేరు సంక్షేమ పథకాలు వారి ఇంటి ముంగిట అందిస్తున్న జగనన్నకు మరోసారి అధికారం అప్పగించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పెట్ల బద్రాచలం కన్నూరి నాయుడు(బంకునాయుడు)బొడ్డు గోవిందరావు రుత్తల శ్రీను సర్పంచ్ రుత్తల జ్యోతి జె.కృష్ణంరాజు(జె,కె)పాపయ్యపాలెం వైసిపి నాయకులు యర్రాలోవరాజు రుత్తల రాజుబాబు పంచాయితీరాజ్ డి,ఇ ఈశ్వరరావు ఎండిపిఓ సీతామహలక్ష్మి వ్యవసాయాధికారి చిరంజీవి అధిక బొడ్డేటి రమణ పిల్లా శ్రీను సంఖ్యలో వైసిపి కార్యకర్తలు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ను మర్యధపూర్వకంగాకలిసి

### ప్రెస్ అకాడమీ కార్యదర్శి బాలగంగాధర్తికల్

పాడేరు,జనవరి31,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రెస్ అకాడమీ వైస్ కార్యదర్శి ఎం.బాలగంగాధర్ తిలక్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం పాడేరు వచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్ను కలెక్టరేట్లో మర్యాధపూర్వకంగా కలిసారు.పలు అంశాలపై కలెక్టర్ తో కార్యదర్శి తిలక్ మాట్లాడారు.అనంతరం ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు.వారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాన్ని అందజేసారు. కార్యదర్శి బాలగంగాధర్ తిలక్కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యశర్మ ఘనంగా సత్కరించారు.ప్రెస్ అకాడమీ కార్యదర్శి తిలక్తో ఎస్.రసూల్,పి.దివాకర్రెడ్డి, ఎస్.సత్యనారాయణ,పలక శ్రీను పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల ప్రతిపాదనలపై ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

విశాఖపట్నం,లోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మూగు రోజుల పాటు ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి అధ్యక్షత న సభ్యులు పివిఆర్ రెడ్డి ఠాకూర్ రామసింగ్లతో కలసి విద్యుత్ పంపిణీ సంస్థల ప్రతిపాదనలపై నిర్వహించిన బహిరంగ ప్రజాభిప్రాయసేకరణ బుధవారం తో ముగిసింది. ఈసందర్భంగా జస్టిస్ సి వి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గృహ రాజకీయ వ్యవసాయ పారిశ్రామిక , వివిధ వర్గాలకు చెందిన వినియోగదారులుగాని వారి ప్రతినిధులుగాని రాష్ట్ర వ్యాప్తంగా వ్యక్తిగతంగా వివిధ సర్కిల్ డివిజన్ కార్యాలయాల నుంచి ఈ మూడు రోజులు పాటు మొత్తంగా 57మంది (బుధవారం 20 మంది) ప్రజాభిప్రాయసేకరణకు వర్చువల్ గా హాజరై పలు అంశాలపై సూచనలను అభిప్రాయాలను అభ్యంతరాలను తెలియజేసారన్నారు. ఈ మూడు రోజులు జరిగిన ప్రజాభిసేకరణ కు వర్చువల్ గా హాజరై పలు అంశాలపై సూచనలను అభిప్రాయాలను అభ్యంతరాలను తెలియజేసారన్నారు. ఈ మూడు రోజులు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో చాలా మంది కమిషన్ పరిధిలో ఉన్న అంశాలను లేని అంశాలను కూడా ప్రస్తావించారని కమిషన్ పరిధిలో లేన వాటిని సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకోమని సూచిస్తామని కమిషన్ పరిధిలో ఉన్న వాటిని పరిశీలించి తగు నిర్ణయిం తీసుకుంటామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో అభ్యంతరదారుల నుంచి పలు అంశాలపై వచ్చిన వివిధ రకాల అభిప్రాయాలపై మూడు విద్యుత్ సంస్థలకు చెందిన సిఎండీ లు పృధ్వీతేజ్ ఇమ్మడి ఏపీఈపీడీసీఎల్ కె సంతోషరావు, ఏపీఎస్పీడీసీఎల్ అండ ఏపీసీపీడీసీఎల్ ) ఏపీట్రానో ్కొ డైరెక్టర్ ఏకెవి భాస్కర్ ప్రతి అభ్యంతదారునికి వివరంగా సమాధానమిచా ్చరు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏపీట్రాన్స్కొ జెఎండి ఏపీజెన్కో ఎండి కెవిఎన్ చక్రధరబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనను చదివి వినిపించారు పారిశ్రామిక రంగం వేగంగా అభివృద్ధి చెందడానికి విద్యుత్ రంగం అత్యంత కీలకం అని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గృహ వాణిజ్య పారిశ్రామిక రంగాలకు 24ఇంటు 7 నిరంతరాయంగా సరసమైన ధరలకు విద్యుత్ ను అందించడానికి వ్యవసాయ రంగానికి పగటిపూట 9గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులలో ప్రకటించిన విధంగా వివిధ రంగాలకు సబ్సిడీ పై విద్యుత్ ను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ పథకానికయ్యే వ్యయం రూ. 1,622.64 కోట్లను గ్రాంటు రూపంలో కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఈ పథకానికియ్యే వ్యయం రూ. 6,888.03కోట్లలో రూ. 5,265, 40 కోట్లను ప్రభుత్వం భరింస్తుందన్నారు. అంతేకాకుండా విద్యుత్ నష్టాలను తగ్గించడానికి విద్యుత్ వ్యవస్థనున ఆధునీకరించడానికి ప్రీ పెయిడ్ మీటర్లను అమర్చడానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ను సుమారుగా రూ.13.404.53కోట్లతో అనుమతించారన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ ట్రాన్స్కొ జెఎండి ఏపీజెన్కో ఎండి కెవిఎన్ చక్రధరబాబు, ఇతర అధికారులు, పాల్గొన్నారు. ఏపీజెన్కో సమర్పించిన బహుళ వార్షిక కాల వ్యవధి 2024 నుంచి 2029 నియంత్రణ కాలానికి సంబంధించిన నెట్వర్క్ ఆదాయ అవసరాలు నివేదికపై జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం గరువారంతో ముగియనుంది ఈకార్య క్రమాన్ని విద్యుత్ వినియెగదారులు ఉదయం 10.30నుంచి మధా ్యహ్నం ఒంటి గంట వరకు 2 గంటల నుంచి 4.30వరకు వుంటుందని తెలిపారు.

## ఆడుదాం-ఆంధ్ర రాష్ట్రస్థాయి క్రీడల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు



జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త

ఫిబ్రవరి 6 నుంచి 10వ తేదీకు శాఖపటనం వేఈకగాజరగనున్న రాష్ట్రస్థాయి ఆడుదాం- ఆంధ్రక్రీడా పోటీల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లాజాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. రాష్ట్రంలోనివివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు రానున్న నేపథ్యంలో వారు బస చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. క్రీడా మైదానాలను పరిశ లించి ఏమైనా చర్యలు చేపటాటల్సి ఉంటేత్వరితగతిగన చేపట్టాలని చెప్పారు. బుధవారం నూతన జాయింట్ కలెక్టర్గాబాధ్యతలు స్వీకరించిన అనంతరం తన ఛాంబర్లో జిల్లా రెవెన్యూఅధికారి, విశాఖ పట్నం,భీమిలి ఆర్డీఒలు, డిఎస్‌డిఇలతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. జిల్లాస్థాయి ఆడుదాం- ఆంధ్ర క్రీడాపోటీల నిర్వహణ, ఇతర అంశాలగురించి అడిగి తెలుసుకున్నారు. అందరు సమన్వయం వ్యవహరించి రాష్ట్రస్థాయి క్రీడలను విజయవంతంగా నిర్వహిం చాలని జాయింట్‌కలెక్టర్ సూచించారు. నిర్వహణా పరమైన లోపాలు లేకుండా చూసుకోవాలని పేర్కొ న్నారు. టిడ్కో కాలనీలు, జివిఎంసికమ్యూనిటీ భవనాల్ల క్రీడాకారులకు వసతి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లారెవెన్యూఅధకారి కె.మెహన్‌కుమార్, విశాఖపట్నం, భీమిలి ఆర్డీఒలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్‌రెడ్డి, డిఎస్‌డిఒ జాన్ గ్యాలియెట్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే ప్రాంతాలు

జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త

ఎల్క్ట్రిసిటి జోన్-2 డివిజన్ నిర్వహణా పనుల నిమిత్తం 33/11 కెవి ఎస్ఎస్ విఫిజెడ్, 11 కెవి కాపుజగ్గారావుపేట ఫీడర్ పరిధిలోగల చెట్లు కొమ్మల తొలగింపును ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈ సందర్భంను పురస్కరించుకుని విజ్ఞాన్ కాలేజ్, కాపుజగ్గారావుపేట, ఎస్‌టిబిఎల్, డాక్‌యార్డ్ కాలనీలలో ఉదయం 9 నుంచి 2 గంటల వరకు విద్యు త్ సరఫరాకుఅంతరాయం కల్గుతుందని ఆపరేషన్ జోన్2 ఎగిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## ఘనంగా గోయంకా శతజయంతోత్సవం



జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త

ఇండస్ట్రియల్‌కాలనీ ఉపాలి బుద్ధవిహార్ ధమ్మ సంఘం వద్దభీమరావు,పెయ్యిల సిద్ధార్థ అధ్యక్షతన గోయంకా శతజయం తోత్సవ సందర్భంగా రావూరి విజయకుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాం జలి ఘటించారు.లైఫ్ మెంబర్ బోరవేణు గోపాల్ గౌతం, వెంకటరావు బుద్ధ వందనం మెడిటేషన్ చేసారు.బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియ విశాఖ జిల్లా కార్యదర్శి కర్రి సత్యఆరాయణ మాట్లాడుతూ సత్యనారయణ గోయంకాజీ భారత దేశంలో మచ్చుకైనా లేకుండాపోయిన విపశ్యనాధాయన విద్యను మాతృభూమికి తీసుకువచ్చి, మానవాళి దు:ఖ నిర్మూలన కోసం విపాసనను ప్రపంచం నలుమూలలకు వ్యాప్తి చేసిన సుప్రసిద్ధ అంత ర్జాతీయ విపస్సనా ధ్యాన విద్యగురుజీ, గ్లోబల్ విపాసనా పగోడా (ముంబై)లో నిర్మాణం చేసారన్నారు. ఆనందరావు, ప్రజ్ఞ, టి.చైతన్య, అన్నవరం, యు.వి.రావు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిసిసిలో 21 మందికి పదోన్నతులు



జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త

గిరిజన సహకార సంస్థ కార్యాలయ విశాఖపట్నంలో 20 నుండి30 సంవత్సరాల పైబడి రారష్ట వాయపతంగా మారుమూల గిరిజన ప్రాంతల్లో ఎంసిడబ్ల్యు/, కార్యాలయపు సహాయకులు, క్యాడర్లో పనిచేయుచున్న 21 మందికి సేల్స్‌మేన్‌గా పదోన్నతులు కల్పించి, సంబందించిన ఉత్తర్వులు జారీచేసారు. ఈ కార్యక్రమంలో జిసిసి చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి,జిసిసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్‌కుమార్, జనరల్ మేనేజర్ (పరిపాలన) జె.యూస్టస్, డివిజనల్ మేనేజర్, రంపచోడవరం, ఇ.పార్వతీశ్వర రావు, మరిఉ సంబంధిత జిసిసి అధికారులు పాల్గొన్నారు. పదోన్నతులు పొందిన 21 మందిలో 17 మంద షెడ్యూల్డ్‌తెగలుకుచెంది వారున్నారు. ఈ పదోన్నతి పొంది ఉద్యోఉలు అందరు తమ అర్హతలు, సేలు గుర్తించి ఒన్నతలు కల్పించినందుకు మేనేజ్‌మెంట్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి,గిరిజన సహకారసంస్థలో పెండింగ్‌లో ఉన్న మిగతాక్యాడర్ పదోన్నతులు ప్రక్రియ జరుగుతుందని, వారికూడా పదోన్నతులు త్వరలోకల్పిస్తామని జిసిసి జిఎం పరిపాలన జె.యూస్టస్ తెలిపారు.

## అనకాపల్లి డి1 సెక్షన్‌లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనకాపల్లి ,జనవరి 31, ప్రభాతవార్త

అనకాపల్లి ఎల్క్ట్రిసిటీ ఆపరేషన్ డివిజన్ పరిధిలో రోడ్ వైడెనింగ్ పనుల నిమిత్తం పెరుగు బజార్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం కల్గుతుందని, డి1 సెక్షన్ అనకాపల్లిలో గల ఎల్ఎన్ నగర్, కోట్ని వీధి, మల్లవీధి, గాంధీబొమ్మ సెంటర్, చినవీధి, పప్పుల వీధి, భీముని గుమ్మం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ప్రజలు సహకరించాలని అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కె.రాజశేఖర్ కోరారు.

## సామ్‌సంగ్ బీకేసీ లైఫ్‌స్టైల్ ఎక్స్ పీరియన్స్ స్టోర్ ప్రారంభం

విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త

భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ కంపెనీ అయిన సామ్‌సంగ్ భారతదేశంలో తన మొదటి ఆన్‌లైన్ టు ఆఫ్‌లైన్ లైఫ్‌స్టైల్ స్టోర్ ను ముంబైలో రిటైల్ లీజర్, డ్రైవింగ్ లకు సంబంధించి ఇటీవలే ప్రారంభించబడిన అల్ట్రా లగ్జరీ కేంద్రం జియో వరల్డ్ ప్లాజా మాల్ లో ప్రారంభించింది. భారతదేశం పట్ల సంస్థ నిబద్ధతను ఇది బలపరుస్తుంది. 8వలే చదరపు అడుగుల విస్తీరంలో విస్తరించి ఉన్న సామ్‌సంగ్ బీకేసీ వ్యూహాత్మకంగా బాంద్రా కుర్లా కాంప్లెక్స్ జియో వరల్డ్ ప్లాజాలో నెలకొంది ప్రత్యేకమైన క్యూరేటెడ్ అనుభవాలు నిజ జీవిత దృశ్యాల ద్వారా శామ్‌సంగ్ ప్రముఖ ప్రీమియం ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది. ఈ కొత్త స్టోర్ స్మార్ట్ ఫోన్లు మొదలుకొని టెలి విజన్లు, రిఫ్రిజిరేటర్లు వాషింగ్ మెషీన్లు ఇతర ఉత్పత్తుల వరకు సామ్‌సంగ్ విస్తృత ప్రీమియం పోర్ట్‌ఫోలియో ను ప్రదర్శిస్తుంది ఇది సామ్ సంగ్ ఏఐ ఆవరణ వ్యవస్థ శక్తిని పెంచుతుంది ప్రీమియం వినియోగదారులు సాంకేతిక ఔత్సాహికులు అవసరాలను తీర్చేలా సామ్ సంగ్ బీకేసీ స్మార్ట్ ఫోన్లు మొదలుకొని టెలివిజన్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు ఇతర ఉత్పత్తుల వరకు వాటి తాజా ఏఐ అనుభవాలను అందిస్తుంది.

## హోండా ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన

అల్లిపురం, జనవరి 31, ప్రభాతవార్త

ప్రతి వ్యక్తి భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఉంటుందని హోండా మోటార్స్ స్కూటర్ ఇండియా హెచ్ఎంఎస్ఐ అభిప్రాయపడింది. రోడ్డు భద్రతపై అవగాహన లక్షలాది మంది పౌరులకు చేరేలా చేసేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలలో తరచూ రోడ్డు భద్రత అవగాహన ప్రచారాలను సంస్థ నిర్వహింస్తోంది అటువంటి ప్రచారం ఇటీవల రాజమండ్రి నగరంలో జరిగింది. ఈకార్యక్రమం లో పాల్గొన్న వారిపై శాశ్వత ప్రభావాన్ని చూపించి భాస్యం పబ్లిక్ స్కూల్ మైదానంలో నిర్వహించిన ఈకార్యక్రమం ద్వారా హెచ్ఎంఎస్ఐ అపూర్వమైన మైలురాయిని సాధించింది. ఈ ప్రచారంలో భాగంగా స్లోగన్ రైటింగ్, పోస్టర్ మేకింగ్ పోటీ రోడ్ సేఫ్టీ క్విజ్ ఆర్టికల్ రైటింగ్ కాంపిటీషన్ వంటి కార్యకలాపాలను నిర్వహించారు. ఇది తరచూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుంది పిల్లల నుంచి యువత వరకు అనేక రకాల వయస్సు వర్గాలకు ,పాఠశాలలు కళాశాలలు ప్రభుత్వ సంస్థలు ప్రభుత్వేతర సంస్థలలో ఈకార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి

## ఎన్ఎస్‌డి 990 ఈవోను ఆవిష్కరించిన సామ్‌సంగ్

జగదాంబ, జనవరి 31, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారైన ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ ఈరోజు సరికొత్త ఎస్ఎస్‌డి 990 ఈవోను పరిచయం చేసింది. కంపెనీ యొక్క సాలిడ్ స్టేట్ డ్రైవ్‌ల శ్రేణికి సరికొత్త జోడింపు, మెరుగైన శక్తి సామర్థ్యంతో, ఎస్ఎస్‌డి 990 ఈవో గేమింగ్, పని, వీడియో/ఫోటోఎడిటింగ్ వంటి రోజువరీకంప్యూటింగ్ అనుభవాలను మెరుగుపరచడానికి రూపిందించబడిన శక్తవంతమైన పనితీఉను అందిస్తుంది. ఐదు వేలుఎబి/ఎస్‌వరక, 4,200 ఎంబి/ఎస్ వరు సీక్వెన్షియల్‌రీడ్/రైట్ వేగంతో అమర్చ బడి, ఎన్‌విఎంఈఎస్‌ఎస్‌డి విభిన్నశ్రేణి వినియోగదారులకు ఆదర్శవంతమైన పరిష్కారంగా భావిస్తు న్నారు. మేం మా ఉత్పత్తులను విన్యూత, ఆచరణత్మకంగా చుతాం. ఇది వినియోగదారుల కోసం కం ప్యూటింగ్‌అనుభవాలను మెరుగుపరిచే ఉతపత్తులను రూపొందించడానికి మాకువీలుకల్పిస్తుందని సామ్ సంగ్ ఇండియా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఎంటర్‌ప్రైజ్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ సేథి అన్నారు.

## రాహుల్‌గాంధీపై దాడి హేయమైనచర్య : మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్.మహ్మద్‌ఆలీ



రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త

బీహార్ రాష్ట్రంలో కలియాల్ ప్రాంతంలో భారత్ జోడో యాత్ర చేస్తున్న రాహుల్‌గాంధీపై కొందరు దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని అందుకు కారణమైన వారిని పట్టుకుని చట్టపరంగా చర్య తీసుకోవాలని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ మహ్మద్ ఆలీ డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ యాత్రలో ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇలాంటి దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు.

## సీతంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రాంతీయ జాబ్ మేళా



మాధవధార, జనవరి 31, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రాంతీయ జాబ్ మేళా విజయనగరం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎం.డి. వి.వినోద్ కుమార్, సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు పాల్గొన్నారు. ఈ ప్రాంతీయ జాబ్ మేళాలో ఐటీ సెక్టార్, ఫార్మా, మెన్యాఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, బ్యాంకింగ్, ఫైనాన్స్, టూరిజం, హాస్పిటాలిటీ, రిటైల్, మార్కెటింగ్, లాజిస్టిక్స్, రిటైల్ జ్యువలరీ, సేవా రంగాలకు చెందిన 87 సంస్థలు పాల్గొన్నాయి. ఆరు జిల్లాల నుంచి జాబ్ మేళా కు సుమారుగా 8 వేలమంది విద్యార్థులు పాల్గొన్నారు. అభ్యర్థులకు మంచి వసతి సౌకర్యాలు కల్పించినందుకు సీతం యాజమాన్యంకు అధికారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాంతీయ జాబ్ మేళాలో పదవతరగతి నుండి పీజీ వరకు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకుల ను కంపెనీలు ఎంపిక చేసుకున్నాయి. ఎంపిక అయిన అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉద్యోగం ఉంటుందని, అభ్యర్థుల నైపుణ్యాన్ని బట్టి రూ.15వేల నుండి రూ.60 వేల వరుకు వేతనాలు ఉంటాయని అధికారులు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 2000 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు డా.బొత్స ఝాన్సీలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు.

## చింతపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో అత్యవసర సమావేశం

### రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బహిరంగ సభ ఏర్పాట్లపై సమీక్ష



గూడెంకొత్తవీధి, జనవరి 31, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలు వైఎస్ షర్మిల 10న చింతపల్లి పర్యటన నేపథ్యంలో చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లకె వెంకట రమణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో అత్య వసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వంతల సుబ్బారావు మాట్లాడుతూ 10న చింతపల్లిలో నిర్వహించు భారీ బహిరంగ సభ ఏర్పాట్ల ప్రణాళికను రూపొందిం చుటకు 3న చింతపల్లి పార్టీ కార్యాలయం నందు పార్టీ శ్రేణులంతా హాజరుకావాలని ఆయన కోరారు. చింతపల్లిలో నిర్వహించు భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయు చర్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన ఆదేశించారు.

## పంచాయితీలలో తాత్కాలిక ఆధార్ క్యాంపుల నిర్వహణ



### పివిటిజీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి, జనవరి 31, ప్రభాతవార్త

మండలంలో పివిటిజీల నూతన ఆధార్ నమోదు ప్రక్రియలో భాగంగా దేవరపల్లి, దుప్పులవాడ పంచాయితీలో సిహెచ్ గంగవరం, వంచుల, జర్రిల, జీకేవీధి-1 పంచాయితీలో చిడిగొంది, జీకేవీధి-2 పంచాయితీలో ధీకొత్తూరు గ్రామాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని పివిటిజీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు.

## గొలుగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ



గొలుగొండ, జనవరి 31, ప్రభాతవార్త

గొలుగొండ పోలీస్ స్టేషన్ వద్ద నూతనంగా నిర్మించిన భవనాన్ని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ బుధవారం సందర్శించారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నూతన భవనంలో కలియతిరిగి అన్ని రూములను పరిశీలించారు. త్వరలో ప్రారంభించినట్లు ఇందుకు భవనం అన్ని విధాల సిద్ధంగా ఉన్నది లేనిది పరిశీలించేం దుకే వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోనే ఈ భవనం మోడల్గా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. స్టేషన్ పరిసర ప్రాంతాలు సంసిద్ధం చేయాలని భవనంలో అసంతృప్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని ఏ.ఎస్.పి అధిరాజ్ సింగ్‌ను ఆదేశించారు. కూడా స్టేషన్ వెలుపల కూడా ఇటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి శబ్దం చేయాలన్నారు. అలాగే జిల్లాలోనే మొట్టమొదటిగా గోల్కొండ స్టేషన్లోనే నూతన భవనం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. అటవీ అధికారులను సంప్రదించి మొక్కలు నాటేందుకు ప్రతిపాదించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎస్పి వెంట ఏఎస్ పి.అదిరాజ్ సింగ్, రూరల్ సిఐ హరి, ఎస్సైలు భీమరాజు, ఉపేంద్ర, కృష్ణారావుతోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## గొలుగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ



గొలుగొండ, జనవరి 31, ప్రభాతవార్త

గొలుగొండ పోలీస్ స్టేషన్ వద్ద నూతనంగా నిర్మించిన భవనాన్ని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ బుధవారం సందర్శించారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నూతన భవనంలో కలియతిరిగి అన్ని రూములను పరిశీలించారు. త్వరలో ప్రారంభించినట్లు ఇందుకు భవనం అన్ని విధాల సిద్ధంగా ఉన్నది లేనిది పరిశీలించేందుకే వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోనే ఈ భవనం మోడల్గా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. స్టేషన్ పరిసర ప్రాంతాలు సంసిద్ధం చేయాలని భవనంలో అసంతృప్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని ఏ.ఎస్. పిఅధిరాజ్ సింగ్‌ను ఆదేశించారు. కూడా స్టేషన్ వెలుపల కూడా ఇటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి శబ్దం చేయాలన్నారు. అలాగే జిల్లాలోనే మొట్టమొదటిగా గోల్కొండ స్టేషన్లోనే నూతన భవనం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. అటవీ అధికారులను సంప్రదించి మొక్కలు నాటేందుకు ప్రతిపాదించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎస్పి వెంట ఏఎస్ పి.అదిరాజ్ సింగ్, రూరల్ సిఐ హరి, ఎస్సైలు భీమరాజు, ఉపేంద్ర, కృష్ణారావుతోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.


## కల్లు గీత కార్మికులను ఆదుకుంటాం : మాజీ ఎమ్మెల్యే అనిత



నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కల్లు గీత కార్మికులను ఆదుకుంటామని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. నియోజకవర్గం లోని వివిధ గ్రామాల కల్లుగీత కార్మికులు బుధవారం పార్టీ కార్యాలయంలో అనితను కలిసి తమ సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారం లోకి రాగానే సరైన స్థలాన్ని గుర్తించి గీత కార్మిక సోదరులకు రూ.50లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని, గ్రామాలలో సారాను పూర్తిగా నిర్మూలిస్తామని, గీత కార్మికులకు 45 సంవత్సరాలకే పెన్షన్ మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు తెలుగుదేశం జనసేన పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. పార్టీ నాయకులు కార్యకర్తలు, గీత కార్మికులు పాల్గొన్నారు.

## నక్కపల్లి తహశీల్దార్‌కు బదిలీ...



నక్కపల్లి, జనవరి 31,ప్రభాతవార్త

రానున్న ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న తాసిల్దారుల బదిలీల సందర్భంగా నక్కపల్లి తహశీల్దార్ ఎస్వి అంబేద్కర్‌కు శ్రీకాకుళం జిల్లాకు బదిలీ చేశారు. ఇక్కడికి ఎవరిని నియమించలేదు. జిల్లాలో నేపథ్యంలో కొద్దిరోజుల్లో నూతన తహశీల్దార్‌ను నియమించనున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చేయి చేయి కలపండి : సిఐ అప్పన్న



నక్కపల్లి, జనవరి 31, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన ఉన్నవారు మొదలుకొని ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అప్పుడే నివారణకు సహకరించిన వాళ్ళం అవుతామని ప్రధానం గా విద్యార్థులకు గ్రామాల్లో ఉన్న సంబంధాలు బట్టి ప్రజల్లో అవగాహన కల్పించే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ ఆ విధంగా కృషి చేయాలని అన్నారు. ఒక ప్రాణాన్ని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కోరారు. రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా బుధవారం నక్కపల్లి డిగ్రీ కళాశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల నివారణపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎస్‌డబ్ల్యూసీ పీఎం నాగేశ్వరరావు, ఏజీఎం నూని శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్, ఎస్‌డబ్ల్యూసీ సేఫ్టీ మేనేజర్ అశోక్ రావుల్, టోల్ మేనేజర్ కృష్ణ, బవన్ నారాయణ, ఐఎంటీ మేనేజర్ సత్యనారాయణ, అధికారి ప్రేమ్‌కుమార్, ఐఎంటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై తహశీల్దార్ అమ్మాజీ



యలమంచిలి, జనవరి 31, ప్రభాతవార్త

యలమంచిలి తహశీల్దార్ రాణి అమ్మాజీ బదిలీపై వెళ్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తహశీల్దార్ బదిలీలను చేపట్టారు. ఇం దులో భాగంగా యలమంచిలి తహశీల్ధార&పనిచేస్తున్న రాణి అమ్మాజీ శ్రీకాకుళం బదిలీ అయ్యారు.

## వైసిపి అరకులోయ నియోజకవర్గ సమన్వయకర్తగా రేగం మత్స్యలింగం నియామకం



అరకులోయ, జనవరి 31, ప్రభాతవార్త

వైఎస్సార్సీపి అరకులోయ నియోజకవర్గం సమన్వయకర్తగా ఆ పార్టీ అధిష్టానం రేగం మత్స్యలింగంను నియమిస్తూ ప్రకటన చేసింది. ఇటీవల కాలంలో అరకు ఎంపీ గొడ్డేటి మాధవిని వైసీపీ పార్టీ అరకు లోయ సమన్వయకర్తగా నియమించడంపై స్థానికంగా నిరసన కార్య క్రమాలు జరిగిన సంగతి విధితమే. స్థానికులను అరకు అసెంబ్లీ అభ్యర్థి గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీకి చెందిన నాయ కులు, ఆశావాహులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీంతో వైసిపి అధిష్టానం అరకు అసమ్మతిపై ప్రత్యేక దృష్టి సాధించింది. దీనిలో భాగంగా వైసిపి ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి గత నెలలో ప్రత్యేకంగా అరకులోయకు చేరుకొని స్థానిక నాయకులు, అశావాహల అభిప్రా యాలను సేకరిం చారు. సుమారు మూడు గంటల పాటు సేకరించిన అభిప్రాయాల నివేదికను సీఎంకు నివేదించారు. దీంతో అరకు అసెంబ్లీ సమన్వయకర్త మార్పు తధ్యమని తెలిసినప్పటికీ, ఆశావాహల్లో ఎవరికి టికెట్ వరిస్తుందోనన్న టెన్షన్ అందరిలో నెలకొంది. అరకులోయలో నెలకొన్న పరిణామాలతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ నేపథ్యంలో వైసిపి పార్టీ విడుదల చేసిన 5వ జాబితాలో అరకులోయ నియోజకవర్గం అసెంబ్లీ సమన్వయకర్తను మార్పు చేస్తూ, ప్రస్తుత హుకుంపేట జెడ్పిటిసి రేగం మత్యలింగం పేరును ప్రకటించారు. రేగం మత్స్యలింగం గతంలో ఉపాధ్యాయునిగా పనిచేశారు.

## డీసీపీ-1గా బాధ్యతలు స్వీకరించిన మణికంఠ చందోలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ)గా శవం వి.ఎన్. మణికంఠ చందోలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవిశంకర్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వి.ఎన్.మణికంఠ చందోలు అడిషనల్ ఎస్.పి (ఎస్.ఈ.బి) శ్రీకాకుళంగా బాధ్యతలు నిర్వర్తించి, బదిలీపై నగర డి.సి.పి-1గా వచ్చారు. 2018 ఐ.పీ.ఎస్ బ్యాచ్‌కు చెందిన వి.ఎన్.మణికంఠ చందోలు పోలీసుశాఖలో పలు ప్రాంతాలలో కీలక విభాగాల యందు బాధ్యతలు నిర్వహించారు. గతం లో నగరంలో జరిగిన పలు అంతర్జాతీయ కార్యక్రమాలు బందోబస్తు నిర్వహణలో పాలుపంచుకున్నారు.

## స్పర్శ కార్యక్రమంపై అవగాహన



పీఎం పాలెం, జనవరి 31, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ వర్థంతి సందర్భంగా కుష్టు వ్యాధిపై గాంధీ సేవలను కొనియాడుతూ జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అధికారి వారి కార్యాలయంలో వర్థంతి కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జగదీశ్వరరావు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటిం చడం జరిగింది. అనంతరం వ్యాధిగ్రస్తులను ఉద్దేశించి కుష్టు వ్యాధి త్వరగా గుర్తించడం ద్వారా అంగవై కల్యం నివారించవచ్చని ఎండిటి చికిత్స ద్వారా వ్యాధి పూర్తిగా నయమగునని పేర్కొన్నారు. అనంతరం కుష్టు వ్యాధి అంగవైకల్యం కలిగిన వ్యాధి గ్రస్తులకు పోషక ఆహారం రైస్, కందిపప్పు, నూనె, సెల్ఫ్ కేర్ కిట్, పాదరక్షకాలు, ఫ్రూట్స్, వాటర్ డిఎం అండ్ హెచ్ఓ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అధికారి సిహెచ్ పూర్ణేంద్రబాబు, కె.సత్యవేణి, డిఎన్ఎంఓ, కె.వెంకటరమణ, ఎల్. అప్పాలస్వామి, మోహముభాఅతి తదితరులు పాల్గొన్నారు.


### విద్యా సంవత్సరమునకు 5వ తరగతి, ఇంటర్మీడియట్

## మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

పీఎం పాలెం, జనవరి 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యాసంవత్సరమునకు 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరములో (ఆంగ్ల మాధ్యమం) ప్రవేశము కొరకు బాలురు, బాలికలు నుండి దరఖాస్తులు కోరుచున్నామని విశాఖపట్నం, అనకాపల్లి ఉమ్మడి జిల్లాల గురుకుల విద్యాలయాల సమన్వయ కర్త ఎస్.రూపవతి తెలిపారు. విశాఖ పట్నం జిల్లాలో గల బాలికల పాఠశాలలైన 1 సిఓఈ మధురవాడ, మేఘాద్రిగెడ్డ అలాగే బాలురు పాఠ శాల డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, శ్రీకృష్ణాపురం, అనకావల్లి జిల్లాలో గల బాలికల పాఠ శాలలైన కోనాం, నర్సీపట్నం, కొక్కిరాపల్లి, తాల్లపాలెం, నక్కవల్లి అలాగే బాలురు పాఠశాలలైన గొలు గొండ, దేవరాపల్లి, సబ్బవరం మొత్తం 11 పాఠశాలలకు దరఖాస్తులు కోరడమైనది. కావున ఆసక్తి గల విద్యార్దులు తేది 25.01.2024 నుండి 23.02.2024 సాయంత్రం 5గం.ల వరకు ఈ క్రింది పేర్కొన బడిన వెబ్‌సైట్ నందు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవలెనని తెలిపారు. వెబ్‌సైట్ హెచ్‌టిటిపీఎస్?// ఏపిబిఆర్ఎజిసెట్.ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ 5వ తరగతి ప్రవేశం కొరకు వెబ్‌సైట్ హెచ్‌టిటిపీఎస్// ఏపిబిఆర్ఎజిసెట్.ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్.ఇంటర్ఇంటర్మీడియట్ మొదటిసంవత్సరము కొరకు వివరాలకు ఫోన్ నెం. 0891-2799641ను సంప్రదించగలరని వయస్సు 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకొనే విద్యార్థులు తేది 01.09.2011 నుండి తేది 31.08.2015 మధ్య జన్మించి ఉండాలని విద్యా ర్హతలు 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకొనే విద్యార్దులు ప్రభుత్వ, ఏదేని గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరమునకు 4వ తరగతి చదువు పూర్తిచేసి ఉండాలి. ఒక్కో పాఠశాలకు 5వ తరగతిలో 80 సీట్ల చొప్పున 880 సీట్లు కలవు. ఇంటర్మీడియట్ మొదటి సంవ త్సరమునకు దరఖాస్తు చేసుకొనబోవు విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరమునకు 10వ తరగతి పాసై యుండాలి జిల్లాలో గల ప్రతి గురుకుల పాఠశాల యందు ఎంపిసి -40, బైపీసీ -40 కలవు. సబ్బవరం గురుకుల పాఠశాల యందు (సిఈసీ-40, ఎంఈసీ -40 కలవని తెలియచేయడమైనది. తేది 10.03.2024న ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు 5వ తరగతి పరీక్ష నిర్వహించబడునని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి 430 గంటల వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము పరీక్ష నిర్వహించబడునని మిగతా వివరాలకు దగ్గరలో ఉన్న గురుకులాలను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా సమన్వయాధికారి తెలిపారు.

## జెడ్డంగి పిహెచ్‌సిని సబ్‌కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సిని బుధవారం మధ్యాహ్నం రంపచోడవరం సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్‌ఆకస్మిక తనిఖీ చేసారు. ల్యాబ్‌ను చూసి, వ్యాధి నిర్ధారణ వివరాలను నమోదు చేసే రికార్డులను పరిశీలించారు. మందులు నిల్వ చేసి గది, రోగులు వార్డులను చూసారు. గాయాలతో వచ్చేవారికి కట్లు వేసే గదిని అపరిశుభ్రతగా ఉండటంపై తగు సూచనలు చేసారు. వైద్యపరీక్షలకు ముందు రోగులు కుర్చోవడానికి ఏర్పాట్లు చేయాలని డా.నాగార్జునకు సూచిం చారు. సెక్షన్‌కాపిటర్, బిపి మిషన్లు సమస్యలను డా.నాగార్జున సబ్‌కలెక్టర్‌కు తెలిపారు. తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, డా.నాగార్జున, విఆర్వో సీతారపు నానాజీ, యంపిహెచ్ఇఓ లోతా లక్ష్మణరావు, ఆరోగ్యమిత్ర రాజబాబు, యం.యల్.హెచ్.పి భవాని, శ్రీను, రమణమ్మ పాల్గొన్నారు.

### జాతీయ రహదారిలో ఇళ్ళు కోల్పోయిన వారికి పరిహారంపై ఆందోళన వద్దు : సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్

అల్లూరి జిల్లాలో గల రంపచోడవరం డివిజన్‌లో ఇళ్ళు కోల్పయినవారు పరిహారం కోసం ఆందోళన చెందవద్దని రంపచోడవరం సబ్‌కలెక్టర్‌ప్రశాంత్‌కుమార్ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండలంలో పోలింగ్‌బూత్‌ల్లో సౌకర్యాల పరిశీలన వచ్చిన ఆయన నష్టపరిహారంపై పాత్రికేయులు అడుగగా, పైవిధంగా స్పందించారు. ఇళ్ళు కోల్పోయినవారి పేర్లకు 3డిలో పేపరు ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు. వారే కాకుండా ఇళ్ళు కోల్పోయిన వారి పేర్లను కూడా సప్లమెంటరీ అవార్డులు ద్వారా పరిహారం అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహశీల్ధారు అల్లు సత్యనారాయణ, త్రినాద్, సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, జూనియర్ అసిస్టెంట్ సచిన్‌కుమార్, విఆర్వోలు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి తహశీల్ధారు బదిలీ



రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి తూర్పుగోదావరి జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు, ఎన్నికల నేపద్యంలో భాగంగా మూడు సంవత్స రాలు సర్వీసును పూర్తి చేసిన జోన్..2 తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా ఉమ్మడి జిల్లాల పరిధిలోగల 17ఏ మంది బదిలీల జాబితా బుధవారం సాయంత్రం వెలువడింది. వీరిలో రాజవొమ్మంగి తహశీల్దారు ఉన్నారు. 2019సం.లో రాజవొమ్మంగి తహశీల్ధారుగా వై.వి.సుబ్రమ ణ్యాచారి విధుల్లోకి చేరడం జరిగింది. తహశీల్ధారుగా విశిష్ట సేవలను అందిం చారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధారు అల్లు సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, జూనియర్ అసిస్టెంట్ సచిన్‌కుమార్, విఆర్వోలు పాల్గొన్నారు.

# లోకం తెలియని మాధవి...!!.



విజయనగరం, జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి

ఆమె పేరు లోకం మాధవి...జనసేన వీర మహిళ...జనసేనాని పవన్ కళ్యాణ్ బెస్ట్ ఫ్రెండ్ అంటుండే లోకం ప్రసాద్ సతీమణి... వీటన్నింటికీ మించి ప్రస్తుతం జిల్లాలోని నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థిని...ఆమె విద్యావంతురాలే... సంస్కారవంతురాలే...మంచి స్పీకర్ కూడా...కానీ కరడుగట్టిన ప్రస్తుత రాజకీయాలకు మాత్రం ఆమె సూటయ్యే పర్సన్ కాదు... ఎందుకంటే, ఆమె భోళా మనిషి...ముక్కుసూటిగా మాట్లాడే మనస్తత్వం...పాలిటిక్స్ గురించి తెలుసు గానీ పాలిష్డ్‌గా మాట్లాడుతూ జనాన్ని మెస్మరైజ్ చేయగలిగే నేర్పు లేదు...కానీ నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి జనసేన తరపున అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు...నియోజకవర్గం పరిధిలోని జన సైనికులతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తల అండదండలు కూడా పుష్కలంగా ఉన్నాయని ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు...పూర్వాశ్రమంలో తన భర్త ప్రసాద్‌కీ, పవన్ కళ్యాణ్‌కీ ఉన్న సాన్నిహిత్యంతో ఎలాగైనా సీటు వస్తుందనే గంపెడాశతో చెప్పులరిగేలా ఊరూ వాడా తిరిగేస్తున్నారు.. .ఆర్థికంగా సౌండ్ పార్టీయే అనడంలో కూడా ఎలాంటి సందేహం లేదు..కానీ కేవలం డబ్బు, దస్కం ఉంటే సరిపోదు..కుల బలం, పదునైన గళం కూడా ఉండాలి..ఈ రెంటిలో ఆమెకి మైనస్ మార్కులే...ఎందుకూ అంటే, నెల్లిమర్ల నియోజకవర్గ పరిధిలోని భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ, నెల్లిమర్ల మండలాల్లో కాపు సామాజిక వర్గానికి చెందిన వారే అధికులు...పైగా దశాబ్దాలుగా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ రాజకీయాల్లో కాళ్ళూ చేతులూ కొంకర్లు తిరిగిపోయిన పతివాడ నారాయణ స్వామి నాయుడి లాంటి మహామహులెంతో మంది నియోజకవర్గంలో ఉన్నారు...నిజంగా ఆమెకి అభ్యర్థిత్వమే లభిస్తే తెలుగు తమ్ముళ్ళు ఎంత వరకూ సహకరిస్తారనేది కూడా డౌటే...ఎందుకూ అంటే,, ఆమెకి ఆర్థిక బలం ఉన్నా, స్థానికంగానే ఉంటున్నా ఏనాడూ దూకుడుగా వ్యవహరించరు...భౌగోళిక పరిస్థితులకీ, స్థానిక రాజకీయ వాతావరణానికీ అనుగుణంగా, సరిపోయేట్టుగా మాట్లాడరు.. ప్రత్యర్థులపై పదునైన, ఘాటైన విమర్శలు కూడా చెయ్యరు...ఏదో అనాలి కాబట్టి అంటున్నామంటూ పొడి పొడి మాటలతో కాలక్షేపం చేసేస్తారనే అపవాదు ఎలాగూ ఉండనే ఉంది..పైగా పొంతన లేని మాటలతో విసిగిస్తారనే విమర్శ కూడా లేకపోలేదు...ఎందుకూ అంటే,,,మాట్లాడినప్పుడల్లా అధిక సమయం అమెరికా గురించే ప్రస్తావిస్తారు...విజయనగరం జిల్లాని, నెల్లిమర్ల నియోజకవర్గాన్ని అమెరికాలోని లాస్ ఏంజిల్స్, న్యూయార్క్ నగరాల్లా చేయాలనేది, అలా చూడాలనేది తమ అభిమతమని, ఆకాంక్ష అని భార్యాభర్తలిద్దరూ చెబుతూ ఉంటారు...ఇది వాస్తవానికి ఎంతదూరమో అందరికీ తెలిసిందే...అక్కరకు రాని ఇలాంటి మాటలెందుకనేది మిలియన్ డాలర్ల ప్రశ్న...పట్టెడన్నం పెట్టే రైతుని రాజుగా చూడాలని, యువతకి ఉగ్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కూడా వారిద్దరి ఆకాంక్ష...వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు నెలకొల్పడం ద్వారా దీనిలో అంతో ఇంతో సక్సెస్ అయినప్పటికీ చెప్పే మాటలకీ, క్షేత్ర స్థాయిలో వాస్తవం ఏమిటనేది నియోజకవర్గ పరిధిలోని చాలా మందికి తెలిసిందే....నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో భోగాపురం మండలంలో మాత్రం లోకం ఫ్యామిలీకి మంచి గుర్తింపు ఉంది...అలాగే, పూసపాటిరేగ మండలంలో కూడా కాస్తో కూస్తో పలుకుబడి ఉంది..మిగిలిన నెల్లిమర్ల, డెంకాడ మండలాల్లో మాత్రం మాధవి ప్రభావం గానీ ప్రాభవం గానీ పెద్దగా కనిపించదు...కాబట్టే గతంలో పోటీ చేసినప్పుడు పడిన ఓట్లు పట్టుమని పది వేలకు కూడా మించలేదు...నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలకు జనసేన కమిటీ అధ్యక్షులైతే ఉన్నారు గానీ కార్యవర్గాలు లేవు...ఉన్న వాళ్ళు కూడా ఓటర్లను ప్రభావితం చేసే దిశగా నిర్వహించిన ఘన కార్యాలు కూడా పెద్దగా ఏమీ లేవు...పైగా ఆమె మండల స్థాయి నాయకుల్లో కొంత మందిని పెద్దగా పట్టించుకోరనే అప ప్రథ కూడా ఉంది...నియోజకవర్గమంతా కలియదిరుగుతున్నా.... పార్టీకి చెందిన వారందరితో కలివిడిగా కాకుండా విడి విడిగా కొంతమందితో మాత్రమే వెళతారనే విమర్శ కూడా ఉంది...ప్రస్తుత ఎమ్మెల్యే బడుకొండ అప్పల నాయుడి మీద జనానికి పీకల్లోతు అసంతృప్తి ఉందని, పొత్తుల్లో భాగంగా సీటు తనకే వచ్చి గెలిచేస్తానని ఆమె పూర్తి విశ్వాసంతో ఉన్నారు...నిజంగా బడుకొండ మీద అసంతృప్తి ఉందా లేక చాపకింద నీరులా ఎవరైనా వెనకుండి జనాన్ని ఎగదోస్తూ అలా అనిపిస్తున్నారా అనే లోతైన విశ్లేషణ ఆమె



చెయ్యలేకపోతున్నారు..బడుకొండ వెనుక శక్తీ, యుక్తీ ఉన్నవాళ్ళెంతో మంది సైలెంట్‌గా పనిచేస్తారని కూడా ఆమె గ్రహించలేక పోతున్నారు... దీనికి తోడు తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది మాధవి మైండ్ ట్యూన్ చేస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది.. ఎలాగైనా సీటు తెచ్చుకోవాలని, తామంతా అహరహం శ్రమించి గెలిపిస్తామని చెబుతున్నారట...ఎందుకూ అంటే, ఇప్పటి వరకూ చెయ్యికి ఎముక లేనట్టుగా చేతి చమురు బాగా వదిలించుకున్న కర్రోతు బంగార్రాజు ఎమ్మెల్యేగా గెలిస్తే తమ పరపతి ఎక్కడ తగ్గిపోతుందోననే దుగ్ధతో సదరు దేశీయులు మాధవి చెవిన ఇల్లు గట్టుకుని పోరుతున్నారట...వీటన్నింటికీ తోడు మాధవి దంపతులకు వ్యాపార రంగం మీదా, ఆర్థిక అంశాల మీదా ప్రావీణ్యం ఉండొచ్చేమో గానీ పొలిటికల్ మానుప్లేషన్, పోల్ మేనేజ్మెంట్ తెలియదు...కరుడు గట్టిన ప్రస్తుత రాజకీయాల నేపథ్యంలో కావాల్సింది ఇవే...వీటన్నింటినీ అవలోకించకుండా పొత్తు గిత్తూ అంటూ సీటు కేటాయిస్తే బంగారం లాంటి నెల్లిమర్ల నియోజకవర్గాన్ని చేజేతులారా వదులుకోవాల్సి రావడం ఖాయమనే వాదన బలంగా వినవస్తోంది...మరి చంద్రుడు, పవనుడు ఇక్కడి అభ్యర్థిత్వంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి...!!.

## పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## సీతం కళాశాలలో ప్రాంతీయ జాబ్ మేళాకు భారీ స్పందన

విజయనగరం అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త



వచ్చే రెండేళ్ళలో జిల్లాలో యువతకు కనీసం పది నుంచి ఇరవై వేల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం 2020 నాటికి అందుబాటులోకి అవకాశం ఉందని, ఈ ప్రాజెక్టు ద్వారా సేవా రంగంలో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమె తెలిపారు. దీంతో పాటు కొత్తవలస సమీపంలో త్వరలో వెయ్యి ఎకరాలు విస్తీర్ణంలో వస్తున్న జిల్లాలు పారిశ్రామిక పార్కు ద్వారా కూడా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. యువత ఏదైనా ఉద్యోగంలో చేరినప్పుడు దాంతోనే సరిపెట్టుకోకుండా ఆ ఉద్యోగంలో సంపాదించిన అనుభవంతో సాధించిన నైపుణ్యతతో మరింత ఉన్నతస్థాయి ఉద్యోగాలు సాధించే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ప్రాంతీయ జాబ్‌మేళాను కలెక్టర్ బుధవారం నైపుణ్యత అభివృద్ధి సంస్థ ఎం.డి డాక్టర వినోద్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఆరు జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న పరిశ్రమలు డాక్టర రెడ్డిస్, ఆరబిందో ఫార్మ, హెట్రో వంటి సంస్థలు ఇందులో పాల్గొన్నాయన్నారు. యువత ఒక వేళ ఈ జాబ్‌లో ఉద్యోగం సంపాదించినా లేకున్న ఇదే చివరి అవకాశం భావించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు, జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు అదికారి ఎం.గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాయింట్ కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కొల్లా బత్తుల కార్తీక్

విజయనగరం అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఐఎఎస్ అధికారులను బదిలీ చేపట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగా విజయనగరంలో పని చేసి విశాఖపట్నం బదిలీ అయిన మయూర్ అశోక్‌ను రెవెన్యూ సంఘాలు ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ జిల్లాకు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కొల్లా బత్తుల కార్తీక్ పలు రెవెన్యూ సంఘాలు ఆయనకు సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## మాట తప్పని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

విజయనగరం అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త



ఇచ్చిన మాటపై నిలబడే మనస్తత్వం కలిగిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోన్‌రెడ్డి అని విజయనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. అలాంటి వ్యక్తికి ప్రజలంతా అండగా నిలబడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నాలుగో విడత ఆసరా నిధులను జమ చేసిన ముఖ్యమంత్రిని మహిళలంతా అండగా ఉండి ఆశీర్వదించాలన్నారు. బుధవారం నాలుగో విడత ఆసరా సంబరాలను స్థానిక రాజీవ్‌స్టేడియంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోలగట్ల మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు ఏవీ అమలు చేయకుండా ప్రజలను మోసగించారన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పాలనలో ప్రజలు తేడాను బేరీజు వేసుకోవాలన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం తప్ప ప్రభుత్వం గొప్పతనంగా పేర్కొన్నారు. నాడు-నేడు ప్రభుత్వ స్కూల్స్ రూపురేకలు మారాయన్నారు. మధ్యాహ్న భోజనం మెనూతో రుచికరంగా అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఒక్కసారి రుచి చూడాలన్నారు. పిల్లల కంటిచూపు మెరుగుపరించేందుకు వైఎస్సార్ కంటివెలుగు, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, వైఎస్సార్ చేయూత, చేదోడు పథకాలను గుర్తుచేశారు. అనంతరం బదిలీపై వెళుతున్న మున్సిపల్ కమిషర్ ఆర్.శ్రీరాములునాయుడు, సహయ కమిషనర్ ప్రసాదరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి కల్యాణ్‌చక్రవర్తిని కూడా శాలువతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి గంటా వెంకటరావు, నగరపాలక స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఎస్.వి.వి.రాజేష్, జమ్ము శ్రీను, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, డిఆర్‌డిఎ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## కొణతాలను మర్యాద పూర్వకంగా కలిసిన గురాన అయ్యలు

విజయనగరం అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త

జనసేన పార్టీలో చేరిన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన విజయనగరం జనసేన నేత గురాన అయ్యలు బుధవారం విశాఖపట్నంలో కొణతాల రామకృష్ణ కార్యాలయంలో ఆయనను అయ్యలు కలిసి ఉత్తరాంధ్ర జిల్లాల రాజకీయ స్థితిగతులపై ముచ్చటించారు. 2024 ఎన్నికల్లో జనసేనపార్టీతో ఉమ్మడిగా కలిసి పోటీ చేస్తున్న తెలుగుదేశంపార్టీని కూడా అధికారంలోకి తీసుకొచ్చి పేద మద్యతరగతి ప్రజలకు న్యాయం చేసేందుకు తమవంతు కృషి చేయాలని ఇరువురు నాయకులు తన మనస్సులోమాటను సుస్పష్టం చేశారు. కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేయాలని అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని కొణతాల వ్యక్తం చేశారు.

## టీడీపీ విజయమే లక్ష్యంగా కష్టపడి పని చేయాలి

నెల్లిమర్ల, జనవరి 31 ప్రభాతవార్త



రానున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని పార్టీ బూత్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు టీడీపీ విజయమే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనందకుమార్ సూచించారు. నెల్లిమర్లలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయా ఇన్‌చార్జిలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి తెలుగుదేశం అవసరమన్న విషయానిన ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. వైసిపి లోపాలను, పాలన పరంగా ఆ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగరపంచాయతీ అద్యక్షురాలు బైరెడ్డి లీలావతి, ప్రదాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జి అట్టాడ శ్రీదర్ (బుజ్జి) మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, విమలమ్మ పార్టీ నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కరపత్రాలు విడుదల : పిఎంపి సంఘం

విజయనగరం అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త



బుధవారం ప్రైవేటు మెడికల్ ప్రాక్టినర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పేర్ల రామయ్యపంతులు ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన, జిల్లాకు ప్రత్యేక క్యాన్సర్ ఆసుపత్రి మంజూరుపై కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కరపత్రాన్ని విజయనగరం డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.బాస్కరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు క్యాన్సర్ వ్యాధిపై జాగ్రత్తలు, నివారణ చర్యలు తెలుసుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. ఈ విషయాన్ని ప్రైవేటు మెడికల్ ప్రాక్టినర్స్ ప్రజలకు అర్థమయ్యే రీతిలో సూచించారు. గ్రామీణ స్థాయిలో ప్రైవేటు మెడికల్ ప్రాక్టినర్స్, రిజిష్టర్ ప్రాక్టినర్స్ పాత్ర కీలకమని డిఎంఅండ్‌హెచ్ఓ స్పష్టం చేశారు. అందువలన క్యాన్సర్‌పై అవగాహన కల్పించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎంపి అసోసియేషన్ సభ్యుడు కెఎస్‌ఎన్ మూర్తి, ఎస్.బి.రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు ఎంపిడిఓ సాల్మన్‌రాజ్

గుమ్మలక్ష్మీపురం, జనవరి 31 ప్రభాతవార్త



ఉద్యోగ విధి నిర్వహణలో ఆదర్శప్రాయుడు స్థానిక ఎంపిడిఓ సాల్మన్‌రాజు అని పలువురు వక్తలు కొనియాడారు. ఎంపిడిఓ సాల్మన్‌రాజ్ బదిలీపై వెళుతున్న సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఉద్యోగులు, పలువురు ప్రజాప్రతినిధులు ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ సాల్మన్‌రాజ్ అంకిత భావంతో పని చేస్తూ మండల ప్రజలకుప సేవలు అందిం చారని పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సభలో కొనియాడారు. బదిలీపై వెళుతున్న ఎంపిడివో సాల్మన్‌రాజ్‌కు తన సతీమణి దేవ కుమారి దంపతులకు దుశ్శాలువ కప్పి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఎంపిపి కె.దీనమయ్య, జడ్పీటీసీ రాధిక, వైస్ ఎంపిపిలు నిమ్మక శేఖర్, లక్ష్మణరావు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి నిమ్మక గోపాల్, ఏపి బీసీ కార్పొరేషన్ రజక సంఘ డైరెక్టర్ జి.గిరి, గుమ్మలక్ష్మీపురం గ్రామ సర్పంచ బి.గౌరీశంకరరావు, ఈవోపిఆర్‌డి జగదీష్ కుమార్, ఎంఈఓ చంద్ర శేఖర్, మండల వ్యవసాయాధికారి ప్రసాద్, మండల పరిషత్ ఇంజనీరింగ్ అధికారి మురళీధర్, ఉపాధిహామీ ఏపీవో శివరామకృష్ణతో పాటు పంచాయతీ కార్యదర్శులు నరేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులకు వైద్య తనిఖీలు

పాచిపెంట, జనవరి 31 ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంట సచివాలయం పరిధిలోగల కేజీబీవీ పాఠశాల విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో పాటు గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వైద్య తనిఖీలు స్థానిక వైద్యాధికారి రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో ఉన్న సిక్కురూమ్‌ల్లో విద్యార్థులను పరిశీలించారు. అలాగే ఆయా పాఠశాలలో విద్యార్థులకు తనిఖీలు నిర్వహించి అవసరమైన వారికి టాబ్లెట్‌లు అందజేశారు. ఈ తనిఖీల్లో భాగంగా బుధవారం పై రెండు ఉన్నత పాఠశాల విద్యార్థులకు తనిఖీలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈయన వెంట సంబంధిత ఎఎన్‌ఎంలు ఆశలు పాల్గొన్నారు.

## ఒత్తిడి లేని విద్యతో ఆద్భుత ఫలితాలు



బొబ్బిలి, జనవరి 31 ప్రభాతవార్త

విద్యార్థినీ విద్యార్థులకు ఇది పరీక్షా కాలం... ఆహార నియమాలు సమయపాలన పాటిస్తూ మనుసు ఒత్తిడి లేకుండా సమయానికి తగినంత విశ్రాంతి తీసుకుంటే ఎంత మంచి ఫలితాలు సాధిం చవచ్చనని విజయవాడ శ్రీచైతన్యస్కూల్ ప్రిన్సిపాల్ నాగభూషణం తెలిపారు. విద్యార్థులు ఈ పరీక్ష సమయం కావడం వల్ల మరిత ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా మేనేజ్‌మెంటు సలహాలతో పాటు, కొంతమంది మేదాస్సు కలిగిన మేదావుల సలహాలను తీసుకుని వాటి తమ మేదస్సుతో పాటు తమ సిబ్బంది మేదస్సు జోడిస్తే ఎన్నో ఆద్భు తమైన ర్యాంకులుసాధించి వచ్చన్నారు. ఉత్తరాంధ్ర హ్యూమన్‌రైట్స్ ప్రొటక్షన్ కమిషన్ అధ్యక్షుడు వి.జగదీశ్వరరావు నాగభూషణపై తెలిపారు. అంటే ఆయన టీమ్ ఎంత పేరు సాదించారన్నారు. కాబట్టి పిల్లలు జాగ్రత్తలు పాటిస్తూ ప్రశాంతగా ఉంటే ప్రతీ వద్యార్థికి మంచి మార్కులతో పాటు మంచి ర్యాంకులు సాధించడం కష్టమైన పని కాదని ఆయన విద్యార్థులకు సందేశం ఇచ్చారు. పోరంకి ప్రిన్సిపాల్ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ బాగ్యలక్ష్మి, మేనేజ్‌మెంటు ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా పథకాన్ని నాలుగో విడత కార్యక్రమం

బలిజిపేట, జనవరి 31 ప్రభాతవార్త



మండల కేంద్రంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత మండల స్థాయి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వేలాది మంది లబ్దిదారులు స్వచ్ఛందగా పాల్గొని తమకు అండగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావుకు ద్వారా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ఈ నాలుగోవిడతలుగా మొత్తం 30.41 కోట్ల రూపాయల మేర రుణమాఫీ చేయగా ఒక్క నాలుగో విడత ద్వారా మొత్తం 1315 స్వయం సహాయక సంఘాలలో గల మొత్తం 14,789 మంది మహిళ సభ్యులకు 7.59 కోట్ల రూపాయలు నేడు వాళ్ళ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఒక కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టడం, ముందుకు నడపడం అన్నది కుటుంబ మహిళ చేతిలో ఉన్నదని, వారు ఆర్థికంగా ముందుకు సాగితే ఆ కుటుంబతో పాటు యావత్ రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. అలాగే మహిళలు అంతా కలిసి వైఎస్సార్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుడివాడ నాగమణి, జడ్పీటీసీ అలజంగి రవికుమార్, వైస్ ఎంపిపిలు వెలిది సాయిరాం, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు వైసిపి సీనియర్ నాయకులు, స్టేట్ డైరెక్టర్లు, ఎఎన్ఎం డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చౌదంతివలసలో మెగా రక్తదానం శిబిరం



దత్తిరాజేరు, జనవరి 31 ప్రభాతవార్త

మంల పరిధిలోగల చౌదంతివలస గ్రామంలో సహయ స్ఫూర్తి పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సహయ స్ఫూర్తి పౌండేషన్ సభ్యుడు గేదెల సూర్య బాస్కర్ జ్ఞాపకార్థం 25 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి.ఎన్ బ్లడ్ బ్యాంకు వారి సహకారం అందించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, సర్పంచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అధ్యక్ష కార్యదర్శులు సాయికుమార్ సాయి రేవంత్ మాట్లాడుతూ తమ పౌండేషన్ సభ్యుడు సూర్య బాస్కర్ ప్రమాదవశాత్తూ మరణించడం బాధాకరమని పౌండేషన్‌కు ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన చేసిన సేవలు దృష్టిలో పెట్టుకుని పలు సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి యువత ఎక్కువగా పాల్గొని జయప్రదం చేశారు.

## యాప్‌ను ఉపయోగించి ఓటర్ల నమోదు

గజపతినగరం, జనవరి 31 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ ఆ పార్టీ యాప్‌ను ఉపయోగించి ఓటర్ల నమోదు, సర్వే తదితర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న నియోజవకర్గానికి చెందిన ముగ్గురు ప్రతినిధులకు ఆ పార్టీ అదిష్టానం సైకిల్‌గుర్తు జ్ఞాపికలను పంపించింది. ఈ మేరకు గజపతినగరంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు వారికి ఆ జ్ఞాపికలను అందజేశారు. యాప్ వినియోగంలో లక్ష పాయింట్లు సాధించిన నియోజకవర్గానికి చెందిన వేమలి చైతన్యబాబు, వెంపడాపు చంద్రరావు, గొర్లె శ్రీనివాసరావులకు ఈ జ్ఞాపికలను బహుమతులుగా డాక్టర్ అప్పలనాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయితో పాటు సోషల్ మీడియలో కూడా యాక్టివ్‌గా ఉంటూ సమస్యలపై పోరాటం చేయాలనా న్నరు. నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు రేవళ్ల సతీష్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొండపల్లి వంశీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన న్యాయవాదుల నిరసన దీక్ష శిబిరం

గజపతినగరం, జనవరి 31 ప్రభాతవార్త

గజపతినగరం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ భూయాజమాన్య హక్కుచట్టంకు నిరసనగా గత కొద్దిరోజులుగా కొనసాగిన నిరసన దీక్ష శిబిరం బుధవారం ముగిసింది. ఈ శిబిరానికి గజపతినగరం వర్తకసంఘం సభ్యులు నెల్లూరు సురేష్, ఆగూరు సంతోష్, శనపతి రమేష్, గేదెల ఈశ్వరరావు, వి.శ్రీను, తుమ్మలగుంట సర్వేశ్వరరావు, సందీప్‌కుమార్ తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు. బుధవారం న్యాయవాదులు జి.విద్యాసాగర్‌నాయుడు, ఎన్.రాంప్రసాద్, కె.రామునాయుడు, కె.సన్యాసిరావు, జెర్రిపోతుల జగదీష్, ఎన్.లక్ష్మణ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యం

నెల్లిమర్ల, జనవరి 31 ప్రభాతవార్త



బీసీల సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో బుధవారం జరిగిన జయహో బీసీ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీలకు తెలుగుదేశంపార్టీ పెద్దపీట వేస్తోందని తొలి నుంచి బీసీలకు సమున్నతస్థాయిలో నిలబెట్టి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. వైసిపి పాలనలో రెడ్డిల రాజ్యం సాగుతోందని ఈ విషయాన్ని బీసీలు గుర్తించాలన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలు శతశాతం టీడీపీకి మద్దతు ఇచ్చి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. భోగాపురం మండల కమిటీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పలవెలమ సాధికారిక సమితి కన్వీనర్ అల్లు విజయ్‌కుమార్ బీసీ అధ్యక్షుడు వెన్నె సన్యాసినాయుడు, రెడ్డిక సాధికారిక కన్వీనర్ నీలాపు అప్పలరామిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి దాసరి అప్పలస్వామి, ఎంపిటిసిలు పిడుగు వెంకట సత్యం, బాబాజీ, మండల తెలుగుయువత అద్యక్షుడు సరగడ తోగుల రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కోలా రామసూరి, తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు, టీడీపీ సీనియర్ నాయకులు కోరాడ తాతారావు, గరి వెంకటరమణ, గరికిన చినరాములు, బుగత రామ్మోహన్, రీసు రమణ, పోలిపల్లి గ్రామ టీడీపీ అద్యక్షుడు చింతపల్లి రామకృష్ణ, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఆర్థిక సాయం

నెల్లిమర్ల, జనవరి 31 ప్రభాతవార్త

జిల్లాలోని లక్కవరపుకోటలో జరిగిన గ్యాస్‌పేలుడు సంఘటనలో సర్వం కోల్పోయిన బాధితురాలికి నెల్లిమర్ల మండలం కొండవెలగాడ గ్రామానికి చెందిన కెవిడి ఎంప్లాయిస్ అసోసియేషన్ 21 వేల రూపాయలను బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ ఫర్ ఎవర్ గ్రూప్ పదోతరగతి 2007 బ్యాచ్ మరో పది వేల రూపాయలను వితరణగా అందజేశారు. మానవతా దృక్పథంతో బాధితురాలికి సాయం అందించిన ఉద్యోగుల సంఘం ప్రతినిధులను 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులను గ్రామపెద్దలు, గ్రామస్తులు అభినందించారు.

## రహస్యంగా జరుగుతున్న బియ్యం దందా

**ఆమదాలవలస, జనవరి 31 ప్రభాతవార్త**

పట్టణంలో పలు ప్రాంతాల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యాపారం జోరుగా సాగుతుందని ప్రధానంగా చర్చ జరుగుతుంది. పేదల కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యంపై కొందరు దేగకన్ను వేసి కారు చౌకగా కొనుగోలు చేసి మరలా రీసైక్లింగ్ చేసి ఎక్కువ ధరకు అమ్మకాలు సాగిస్తున్నారు. రేషన్ బియ్యం మాటున పెద్ద దందా జరుగుతున్నా విజిలెన్స్, రెవెన్యూ అధికారులు పట్టించుకోపోవడంపై పట్టణ ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. పట్టణంలో లక్ష్మీనారాయణ ఆలయం వెనుక, అండర్ టన్నల్ ఎదురుగా మోనింగివారి వీధిలో చేపల మార్కెట్ వీధిలో పలువురు వర్తకులు ఈ వ్యాపారం రహస్యంగా సాగిస్తున్నారు. వీరికి రేషన్ డీలర్లతో పలు ఒప్పందాలు ఉన్నందున ఈ వ్యాపారం చీకటి రాజ్యంలో యధేచ్ఛగా జరుగుతుంది. పేదల తిండి కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం కిలో రూ.12 చొప్పున కొనుగోలు చేసి మరలా వాటిని ఆటోలు, లగేజి వ్యాన్ల ద్వారా పట్టణంలో ఉన్న మిలర్లకు తరలింపులు చేస్తున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేసి ఈ రేషన్ బియ్యం మరలా మిల్లుల్లో వేసి రీసైక్లింగ్ చేసి తిరిగి పట్టణంలో అమ్మకాలు చేస్తున్నారు. రేషన్ బియ్యం మాటున పెద్దఎత్తున దందా సాగుతుంది. ఈ వ్యాపారం కోసం రెవెన్యూ యంత్రాంగానికి తెలిసినా పట్టించుకోవడం లేదు. ప్రతి నెలా ఎవరికి అందాల్సిన మామూళ్లు వారికి ముట్టజెప్పడంతో ఈ వ్యాపారంపై దాడులు చేసే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదని రేషన్ బియ్యం వ్యాపారం చేసే వర్తకులు బహిరంగంగానే చెబుతున్నారు. పేదల నోటికి అందించే ఈ బియ్యం వారి వద్దకు చేరకుండా ఈ అక్రమ వ్యాపారం చేసే వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే... మళ్లీ సిఎంగా జగన్మోహన్‌రెడ్డి రావాలి

### యువ నాయకుడు తమ్మినేని చిరంజీవి నాగ్



**ఆముదాలవలస, జనవరి 31 ప్రభాతవార్త**

నవరత్న పథకాలు ద్వారా ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తేనే పేద ప్రజలు సుఖ సంతోషాలతో ఉండగలరని యువ నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్ పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం దూసి సచివాలయం పరిధిలోని నెల్లిమెట్ట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చిరంజీవినాగ్ పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను తెలుసుకుంటూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో కరోనా సమయంలో కూడా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అమలు చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చి పేద ప్రజల జీవితాలకు భరోసా ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి సిఎం జగన్ అన్నారు. అమ్మఒడి, చేయూత, వాహనమిత్ర, రుణమాఫీ వంటి దాదాపు 33 సంక్షేమ కార్యక్రమాలు ద్వారా పేద ప్రజల జీవన లబ్ధిదారులను ప్రమాణాలను పెంచేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి అవిశ్రాంతం శ్రమిస్తున్నారు. నిత్యం పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పరితపించే ఇటువంటి సిఎం మరోసారి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలు ఆనందం, సుఖసంతోషాలతో జీవించగలరన్నారు. ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇచ్చే ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దూసి సర్పంచ్ దశరథ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆచార్య పురస్కార అవార్డు పొందిన జవ్వాది రాజేష్‌కుమార్

**నరసన్నపేట, జనవరి 31 ప్రభాతవార్త**



నవంబర్ 30వ తేదీన నెల్లూరులో జరిగిన అమీర్ ఆర్ట్ అకాడమీ చిత్రలేఖన పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ఎంపీయుపి స్కూల్ దేశవానిపేట విద్యార్థులకు 3 గోల్డ్ మెడల్స్, 22 మెరిట్ సర్టిఫికేట్లు వచ్చాయి. డ్రాయింగ్ ఉపాధ్యాయులు జవ్వాది రాజేష్‌కుమార్‌కు ఆచార్య పురస్కార అవార్డు వచ్చింది. వీటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.జయరావు, ఇతర ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.

## మహిళల చేతికిచ్చే ప్రతి రూపాయి సద్వినియోగం అవుతుంది

### -జగనన్న హాయాంలో మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ-కన్నుల పండుగలా వైఎస్సార్ ఆసరా కార్యక్రమం

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



**ఆముదాలవలస, జనవరి 31 ప్రభాతవార్త**

రాష్ట్రంలో మళ్లీ తిరిగి వైకాపా ప్రభుత్వం వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, అందరికీ మంచి జరుగుతుందని సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. మహిళల చేతికిచ్చే ప్రతి రూపాయి సద్వినియోగం అవుతుందని గట్టిగా నమ్మే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆ ధృఢ సంకల్పంతోనే సంక్షేమ పథకాల ఆర్థిక లబ్ధిని నేరుగా మహిళల ఖాతాలలోనే సిఎం జగన్ జమ చేస్తున్నారన్నారు. నాడు చంద్రబాబునాయుడు డ్వాక్రా మహిళలను సమావేశాలకు జన సమీకరణ కోసం ఉపయోగించుకుంటే నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళలను ఆర్థికంగా పైకి తీసుకువచ్చి లక్షాధికారులను చేశారన్నారు. వైకాపా ప్రభుత్వంలో మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించారన్నారు. వైఎస్సార్ ఆసరా సభకు మహిళలు ఉప్పెనలా తరలి రావడంతో సభా ప్రాంగణమంతా జనసంద్రాన్ని తలపించింది. ఈ సభలో అశేష మహిళ లోకాని న్ని ఉద్దేశించి సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడారు. మహిళలను సంఘటిత పర్చి స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేసి వారికి ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ డ్వాక్రా గ్రూపులు ఏర్పడ్డాయన్నారు. తెలుగుదేశం హాయాంలో చంద్రబాబు నిర్వాకంతో అప్పులు, వడ్డీలు, చక్రవడ్డీలు కట్టలేక డ్వాక్రా సంఘాలు ఏ నుంచి డి గ్రేడ్‌కు దిగజారిపోయాయన్నారు. అటువంటి పరిస్థితుల్లో 2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాని న్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో అక్కడ చెల్లెమ్మలకు ఇచ్చిన మామీ ప్రకారం 2019 ఏప్రిల్ 11వ తేదీ నాటికి రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉన్న 25వేల 570 కోట్ల80లక్షల రూపాయల మొత్తం డ్వాక్రా రుణాలను మాఫీ చేశారన్నారు. ఆ మొత్తాన్ని నాలుగు విడతలుగా అక్కా చెల్లెమ్మల ఖాతాలలో జమ చేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు నాలుగో విడత నిధులు కూడా జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్, ఎంపీపీలు కెవిజీ సత్యన్నారాయణ, కర్నెన దీప, కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీలు సురవరపు నాగేశ్వరరావు, లోలుగు కాంతారావు, బెజ్జిపురం రామారావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, పిఎసిఎస్ అద్యక్షులు కొయిలాపు చంద్రశేఖర్, కొంచాడ రమణమూర్తి, బగాది నారాయణమూర్తి, గురుగుబెల్లి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాడాన సునీల్ తదితర వైఎస్సార్‌పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## లైంగిక నేరములు (పోక్సో) చట్టంపై కళాశాల విద్యార్థులకు అవగాహన

**కొత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయతీ పరిధిలో గల నేతాజీ నగర్ కాలనీలోని శ్రీవెంకటసాయి డిగ్రీ కళాశాలలో స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణుగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం లైంగిక నేరాల (పోక్సో) చట్టంపై డిగ్రీ ఇంటర్ విద్యార్థిని, విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు కొత్తూరు సిఐ ఆర్.వేణుగోపాల్ మాట్లాడుతూ లైంగిక నేరములు నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో) గురించి ప్రతి విద్యార్థికి అవగాహన అవసరమన్నారు. పోక్సో చట్టం ప్రకారం ఎటువంటి నేరాలు జరుగుతాయి. అలాగే ఆ నేరాలకు పడే శిక్షలు గురించి సిఐ ఆర్.వేణుగోపాల్ వివరించారు. వీటితో పాటు సైబర్ నేరాల గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

## దాతలు అవకాశం వినియోగించుకోవాలి

**కోటబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త**

మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామ పంచదామ క్షేత్రానికి మహాశివరాత్రి నాటికి శివపార్వతులు, విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్య స్వాముల రాతి విగ్రహాలు కావల్సి ఉందని ప్రధాన నిర్వాహకుడు ఉప్పాడ కనకరాజు తెలిపారు. భక్తులు ఈ విగ్రహాలు దాతలుగా ఏర్పాటు చేయగలిగినవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. పంచరామ క్షేత్ర అభివృద్ధి సేవాసంస్థన్ సెల్ నెంబర్ 6302807802 కి సంప్రదించాలని కోరారు.

## తెదేపా జెండా పండగతో ఎన్నికల శంఖారావాన్ని పూరించిన కలమట



**కొత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త**

నియోజకవర్గం పరిధిలో పాతపట్నం మాజీ శాసనసభ్యుడు కలమట వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో బుధవారం అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జెండా పండుగను ఘనంగా చేపట్టారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి మాట్లాడుతూ పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త నేతల ఇళ్లపై పార్టీ జెండాను ఎగురవేసే కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టాలని పేర్కొంటూ కొత్తూరు మండలంలోని కుద్దిగాం మాకవరం గ్రామ పంచాయతీల్లో లాంచనంగా 11.30 గంటలకు ఎగరవేసినట్లు నియోజకవర్గ తెదేపా వర్గాలు తెలిపాయి. జెండా ఎగరవేయడం ద్వారా పార్టీపై ఉన్న అభిమానాన్ని చాటుకోవచ్చని కలమట పిలుపునిచ్చారు. అలాగే జెండా పండగతోనే సార్వత్రిక ఎన్నికల శంఖారావాన్ని సూచన ప్రాయంగా మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి పూరించినట్లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు పొత్రకొండ మోహనరావు, కుద్దిగాం సర్పంచ్ నెల్లి అచ్యుతరావులతో సహా తెదేపా నేతలు కార్యకర్తలు, మహిళలు, యువత గ్రామస్తులు ఆయన వెంట ఉన్నారు.



## ట్యాబ్‌లు పంపిణీ

**కంచిలి, జనవరి 31 ప్రభాతవార్త**

కంచిలి మండలం డోలగోవిందపురం జెడ్పీహెచ్ స్కూల్‌లో జగనన్న ఇచ్చిన ట్యాబ్‌లను బుధవారం ఎంపీపీ పైల దేవదాసురెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎబి చైర్మన్ లడ్డుకేశవపాత్రో, హెచ్ఎం ఉప్పాడ రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## 2024-25 సంవత్సరంకు 5వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు ధరఖాస్తులాహ్వానం

**పాతపట్నం, జనవరి 31 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం పాతపట్నం నందు 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ పాతపట్నం 1:తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం (ఇంగ్లీష్ మాధ్యమం) ప్రవేశంకు బాలికల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధాన ఆచార్యులు ఆర్.వి.కృష్ణతార తెలిపారు. ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుంది. అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 23 వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు సమర్పించాలని కోరారు. ప్రవేశపరీక్ష మార్చి 10న జరుగుతుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఇంటర్మీడియెట్ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు 9676488008, 8096613777, 9573705525 పాతపట్నం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రధాన ఆచార్యులను సంప్రదించగలరు.

## ఆకట్టుకుంటున్న ప్రకృతి విధాన రాగి పంటసాగు



**పాతపట్నం, జనవరి 31 ప్రభాతవార్త**

ప్రకృతి సేద్య విధానంలో చేపడుతున్న రాగి పంట సాగు విధానం మండల రైతాంగాన్ని ఆకట్టుకుంటుంది. ప్రకృతి వ్యవసాయ మాస్టార్ ట్రైనర్ దుర్గాప్రసాద్ సారధ్యంలో మండలంలో గల గంగువాడ పంచాయతీ గోపాలపురం గ్రామంలో ప్రకృతి సేద్యంలో లైన్ షోయింగ్ విధానాన్ని రైతులతో చేయిస్తూ పంట సేద్యంలో మెళకవలు వివరిస్తున్నారు. సాధారణ నాట్లు వేయడం ద్వారా ఒక ఎకరానికి 6 నుంచి 8 బస్తాలు వరకు దిగుబడి వస్తుందని లైన్ షోయింగ్ విధానం ద్వారా ఎకరానికి 12 నుంచి 14 బస్తాలు వరకు దిగుబడి వచ్చి అధిక ఆదాయం రైతులు పొందవచ్చని దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ విధానం చేయాలంటే నారు వేసిన 12 రోజులు నుంచి 16 రోజులు లోపల లేత నారు శుద్ధి చేసి 400 కేజీల ఘన జీవామృతం వేసి వరుసల్లో నాట్లు వేసుకోవాలి. ఈ విధానం వలన ఒక మొక్కకు 45 నుంచి 50 పిలకలు వస్తాయని రైతులకు వివరించారు. అదే విధంగా ప్రతిరైతు ఎటిఎం మోడల్ వేసుకోవడం వలన 20సెంట్లులో ఒక నెలకు 15 నుంచి 20వేలు వరకు ఆదాయాన్ని పొందవచ్చునని అన్నారు. ఈ విధానంలో ఎడిషనల్ డిపిఎం ధనుంజయ, తిమ్మాటిక్ లీడ్ హేమంత్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## టీచర్లకు సర్దార్ పటేల్ ప్రశంసాపత్రాలు

**రేగిడి, జనవరి 31 ప్రభాతవార్త**



సర్దార్ వల్లభాయ్‌పటేల్ జీవిత విశేషాలతో కూడిన క్విజ్ పోటీలలో ప్రతిభ చూపిన ఉపాధ్యాయులు కుదమ తిరుమలరావు, లక్కోజి శ్రీనివాసరావు, శిష్టి లక్షున్నాయుడులకు ప్రశంసాపత్రాలు సాధించారు. ఈ ముగ్గురికి సర్దార్ యూనిటీ స్వాబిమాని భారత్ అనే ప్రశంసాపత్రాలను మై గవర్నమెంట్ సీఈఓ ఆకాష్ త్రిపాఠి సంతకంతో ధృవీకరించి పంపగా స్వీకరించారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కమిటీ, జీ ట్వంటీ ఇండియా, మై గవర్నమెంట్‌లు సంయుక్తంగా అంతర్జాలం ద్వారా నిర్వహించిన ఈ క్విజ్ పోటీలలో ఈ ముగ్గురు ఉపాధ్యాయులు పాల్గొని సరైన జవాబులను సమాధానపర్చినందుకు జాతీయస్థాయి ప్రశంసాపత్రాలకు ఎంపికయ్యారు. కుదమ తిరుమలరావు పాలకొండ మండలం ఓని పాఠశాలలో, లక్కోజి శ్రీనివాసరావు, రేగిడి మండలం లింగాలవలస పాఠశాలలో పని చేస్తున్న లక్కోజి శ్రీనివాసరావు, మునగలవలస పాఠశాలలో పని చేస్తున్న శిష్టి లక్ష్మున్నాయుడులు ఉపాధ్యాయులుగా సేవలను అందజేస్తున్నారు. వీరు సర్దార్ వల్లభాయ్‌పటేల్ జీవిత విశేషాలతో కూడిన పోటీలలో పాల్గొని ప్రశంసాపత్రాలు పొందుట పట్ల రాజాం రచయితల వేదిక కన్వీనర్ గార రంగనాథం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కమిషనర్‌గా అప్పలనాయుడు బాధ్యతలు స్వీకరణ



**రాజాం, జనవరి 31 ప్రభాతవార్త**

రాజాం నూతన మున్సిపల్ కమిషనర్‌గా రామ అప్పలనాయుడు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో పార్వతీపురం మన్యం కమిషనర్‌గా పని చేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యంపై దృష్టి పెడతానని తెలిపారు. కొత్తగా నియమితులైన కమిషనర్‌కు స్థానిక మున్సిపల్ సిబ్బంది పుష్ప గుచ్చంతో స్వాగతం పలుకుతూ అభినందనలు తెలిపారు.

## ఫిబ్రవరి 15లోగా రుణాలను రెన్యువల్ చేసుకోండి

### పిఎసిఎస్ సీఈఓ పైడిరాజు



**వీరఘట్టం, జనవరి 31 ప్రభాతవార్త**

వీరఘట్టం ప్రాథమిక సహకార సంఘం (పిఎసిఎస్)లో తీసుకున్న రుణాలను ఫిబ్రవరి 15వ తేదీలోగా రెన్యువల్ చేసుకోవాలని సీఈఓ బూరాడ పైడిరాజు బుధవారం విలేకర్లకు తెలిపారు. 15వ తేదీలోగా రెన్యువల్ చేసుకుంటే స్వల్పకాలిక రుణాలకు ఏడు శాతం వడ్డీతో సరిపోతుందన్నారు. 15వ తేదీ దాటితే 13% వడ్డీతో రుణాలు రెన్యువల్ చేసుకోవల్సి ఉంటుందని ఆయన అన్నారు. అలాగే స్వల్ప కాలిక ఇతర రుణాలు, జెఎల్‌జి రుణాలకు సంబంధించి సకాలంలో చెల్లిస్తే 13%, 15వ తేదీ దాటితే 15% వడ్డీతో రుణాలను చెల్లించవల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన తేదీ లోపు రుణాలు చెల్లించి తద్వారా లబ్ధి పొందాలని ఆయన సూచించారు.

## అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



**వీరఘట్టం, జనవరి 31 ప్రభాతవార్త**

అగ్నిప్రమాదం జరిగేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై పాలకొండ అగ్నిమాపక శాఖ అధికారి జామి సర్వేశ్వరరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. బుధవారం స్థానిక మహర్షి హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. అగ్నిప్రమాదంను ప్రాథమిక దశలోనే నిర్మూలించే కార్బన్‌డైఆక్సైడ్, ఎక్సిటింగ్ మిషర్ ఎలా ఉపయోగించాలి, ఏదేని ప్రమాదంలో సంభవించినప్పుడు బాధితులకు సురక్షిత ప్రదేశంనకు తరలించే పద్ధతులు నేరా ్పరు. అలాగే నీటిపై తేలే పరికరాలు ప్రదర్శించి వాటిని ఎలా ఉపయోగించాలి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బూరి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు మర్రాపు విజయలక్ష్మి, బోధన, బోధనేతర సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## సాగర సంగ్రామ దీక్షకు పోస్టర్ విడుదల

**వీరఘట్టం, జనవరి 31 ప్రభాతవార్త**



ఏపీ సీపీఎస్ ఇఎ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4వ తేదీన విశాఖపట్నంలో జరగబోయే సాగర సంగ్రామ దీక్షకు పోస్టర్లును విడుదల చేశారు. బుధవారం వీరఘట్టం ఎంఆర్‌సి ఆవరణలో సాగర సంగ్రామ దీక్ష పోస్టర్‌లను ఎపిసిపిఎస్‌ఇఎ అధ్యక్షులు బొత్స రాజేష్, ప్రధాన కార్యదర్శి పాశపు కాంతారావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఫిబ్రవరి 4న జరగబోయే సాగర సంగ్రామ దీక్షకు పెద్దఎత్తున ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల అన్ని మాతృ సంఘ నాయకులు, సిపిఎస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదిక్ వైద్య సేవలు వినియోగించుకోండి



**రేగిడి, జనవరి 31 ప్రభాతవార్త**

ఆయుర్వేదిక్ వైద్యసేవలు ప్రజలు వినియోగించుకోవాలని ఖండ్యాం ఆయుష్మాన్ భారత్ ఆయుష్ హెల్త్ వెల్సన్ సెంటర్ వైద్యాధికారి ముత్తురాల సునీల్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాజాం నియోజకవర్గం రేగిడి మండలం ఖండ్యాం గ్రామంలో గల ఆయుర్వేదిక్ వైద్య సేవలు రోగులు వినియోగించుకోవాలని అన్నారు. అవసరమైన రోగులకు ఆయుష్ హెల్త్ వెల్సన్ సెంటర్‌లో ఆయుష్ డిపార్ట్‌మెంట్ తరపున వాత రోగానికి, గ్యాస్టిక్, నరాలు, బలహీనత, చక్కెర వ్యాధి, మధుమేహం, కీళ్లనొప్పులు, దగ్గు, జలుబు, శ్వాస రోగాలు, అలాగే మహిళలకు తెల్లబట్ట అవసరమైన మందులు పూర్తిస్థాయిలో ఉన్నాయని తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ సిబ్బంది కొరత వెంటాడుతుందని ఈ సిబ్బంది కొరత వల్ల తమ కార్యాలయంలో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఎఎన్ఎం, కాంపౌండర్, అటెండర్ పోస్టులు ఖచ్చితంగా అవసరమని పై అధికారులు దృష్టి సారించి తమకు ఇబ్బంది లేకుండా ఈ పోస్టులను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ప్రజలకు అవగాహన కలిగించి పూర్తిస్థాయిలో తమ విధులకు న్యాయం చేస్తూ ముందుకు సాగుతున్నామని ఈ సిబ్బంది కొరత వల్ల కాస్త ఇబ్బందులు పడుతున్నామని ఇదే సిబ్బంది పూర్తిస్థాయిలో ఉన్నట్లయితే ప్రజలకు మరింత న్యాయం చేయడానికి ముందు సాగుతామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వైద్యాధికారి సునీల్‌కుమార్‌తో పాటు యోగా టీచర్ కంబాల శైలజ ఉన్నారు.

## 70 రోజుల్లో అధికారం టీడీపీదే

**కోటబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త**



రానున్న 70 రోజుల్లో తెలుగుదేశం పార్టీదే విజయమని నారా చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి అని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం సాయంకాలం మండలంలోని తిలారు పంచాయతీ గవరంపేట, ఎత్తురాళ్లపాడు గ్రామంతో పాటు ఆ పంచాయతీ పరిధిలోని పంతులుపేట, రేగులపాడు పంచాయతీ పరిధి పేటపాడు గ్రామాల్లో ఆయన పర్యటించారు. దారి పొడుగునా ప్రజలు ఆయనకు స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. పూలదండలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 తర్వాత రాష్ట్ర పాలనపై అవగాహన లేని జగన్ 16 నెలలు జైలులో ఉండి వేల కోట్లు దోచుకున్న వ్యక్తి ఒక్కసారి అవకాశం ఇవ్వండని కోరి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మోసం చేశాడని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారపక్షం, ప్రతిపక్షం ఉంటాయన్నారు. అధికారపక్షం తప్పు చేస్తే నిలదీసేది ప్రతిపక్షమన్నారు. అలా కాకుండా ఇంకొక రాజకీయపార్టీ ఉండకూడదని నియంతలా వ్యవహరించడం దుర్మార్గపుచర్య అన్నారు. టీడీపీ హాయాంలో తిలారు, ఎత్తురాళ్లపాడు గ్రామాలకు తారురోడ్డు మంజూరు చేస్తే వైసీపీ ప్రభుత్వం దానిని నిలిపి వేయడం దురదృష్టకరమన్నారు. టీడీపీ విజయం అనంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. టీడీపీ మేనిఫెస్టోలోని పథకాలన్నీ అమలు చేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత ఉపాధి లేక జీవనోపాధి కోసం సుదూర ప్రాంతాలు వలస పోతున్నారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మన ప్రాంతాల్లోనే ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి అవకాశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ సర్పంచ్‌లు దేవాది సింహాద్రి, గొండు లక్ష్మణరావు, కోనారి సింహాచలం, నాయకులు కోరాడ చిన్నగోవింద, పెద్దగోవింద, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ పూజారి శైలజ సత్యన్నారాయణ, టెక్కలి నియోజకవర్గం టిఎన్‌టియుసి అధ్యక్షుడు జి.నర్సింగరావు, పాగోటి ముత్తురాజు, మెట్ట మోహన్, అచ్చయ్యరెడ్డి, తదితరులు ఉన్నారు.

## అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**కోటబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త**



టెక్కలి నియోజకవర్గం పరిధిలోని టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన పలువురునాయకులు, కార్యకర్తలు టెక్కలి శాసనసభ్యుడు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండలపార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, కల్లి లక్ష్మణరెడ్డి, కల్లి నాగయ్యరెడ్డి, అలాగే కురుడు పంచాయతీ రామయ్యపేటకు చెందిన గంగు సుదర్శనరావు, కన్నెవలస, నారాయణవలస, శ్రీజగన్నాధపురం, చిన్నసాన, రామేశ్వరం, గంగరాం, తదితర గ్రామాలకు చెందిన కార్యకర్తలు, అలాగే టెక్కలి మండలం అయోధ్యపురం పంచాయతీ చిన్నడాకరాపల్లి, సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ సున్నాపల్లి, ఆకాశలకవరం తదితర గ్రామాలకు చెందినవారు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అలాగే పశుసంవర్ధకశాఖలో విధులు నిర్వహిస్తున్న గోపాలమిత్రలకు ఉద్యోగభద్రత కల్పించాలని టీడీపీ మేనిఫెస్టోలో ఈ విషయం పొందుపర్చాలని గోపాలమిత్రలు అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందజేశారు.

## వైకాపా నుంచి తెదేపాలోకి

**కోటబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త**



టెక్కలి శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో టెక్కలి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన పలువురు వైకాపాను వీడి తెదేపాలోకి చేరారు. ఈ మేరకు చీపుర్లుపాడు గ్రామానికి చెందిన ఆ పంచాయతీ వైసీపీ సర్పంచ్ అభ్యర్థి చల్ల రాము, రావివలస పంచాయతీ వైసీపీ వార్డు సభ్యుడు దాసరి రాము, నర్తు అమీన్‌లుచేరారు. వీరికి అచ్చెన్నాయుడు పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి, కోటబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషు, బోయిన రమేష్, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, మాజీ సర ్పంచ్ గొండులక్ష్మణరావు, కోరాడ గోవిందరావు, తదితరులు ఉన్నారు.

## సూర్యారావు సేవలు అమోఘం : ప్రిన్సిపాల్ హైందవి

**రాజాం, జనవరి 31 ప్రభాతవార్త**



రాజాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్ధశాస్త్ర ఉపాధ్యాయుడిగా ఎనలేని సేవలు అందించిన డాక్టర్ పిడుగు సూర్యారావుకు బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో వీడ్కోలు సభ ఏర్పాటు చేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హైందవి మాట్లాడుతూ సూర్యారావు మాస్టారు 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి విద్యార్థులను సరైన మార్గంలో నడిపిస్తూ నూతన విద్యా విధానంలో సరికొత్త ఒరవడిని సృష్టించి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ వీడ్కోలు సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు సిపిడిసి ఎకడమిక్ అడ్వైజర్ ఆచార్య హరి శ్రీరాములు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కామేశ్వరరావు, పెంకి చైతన్యకుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

1-2pg10.qxd:1-2pg10.qxd 1/1/02 8:52 AM Page 1





## మూడోసారి ఎసిసి ఛైర్మన్‌గా జైషా

న్యూఢిల్లీ: బిసిసిఐ కార్యదర్శి జైషా మరోసారి ఆసియన్‌క్రికెట్ మండలి అధ్యక్షుడిగా ఎన్నికయానయరు. ఎసిసి ఛైర్మన్‌గా ఎన్నిక కావడంజైషాకు వరుసగా ఇది మూడోసారి. శ్రీలంక క్రికెట్ అధనయక్షుడు షమ్మి సిల్వా జైషా అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా ఎసిసి సభునయలంతా దానికి మద్దతుపలికారు. ఇండోనేషియాలోని బాలి వేదికగా జరిగినెసిసి వార్షిక సమావేశంలో జైషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏసీసి ప్రకటించింది. తొలిసారిగా 2021లో బంగ్లాదేశ్‌క్రికెట్‌బోర్డు అధ్యక్షుడు నజ్ముల్ హాసన్ వారసుడిగా బాధ్యతలు చేపట్టాడు. జైషా హయాంలో ఏసీసీ 2022లో ఆసియాకప్ టి20, 2023లో వన్డే ఫారానమట్‌లలో ఈ టోర్నీలను విజయవంతంగా నిర్వహించారు. ఏసీసీ ఛైర్మన్‌గా ఎన్నికవడంపై జైషా స్పందిస్తూ నాపై నమ్మకం ఉంచినందుకు ధననయవాదా లని, ఆసియాలో ఇంకా ఈక్రికెట్‌ను విస్తరించేందుకు మా వంతు కృషిచేస్తామని చెప్పాడు. జైషా హయంలోబంగ్లాదేశ్, ఇండియా, పాకిస్థాన్, శ్రీలంకలు, క్రికెట్‌పవర్‌హౌస్‌గా మారా యని షమ్మి సిల్వా అన్నాడు.

## విశాఖ టెస్టుకు నలుగురు

# స్పిన్నర్లతో టీమిండియా!




హైదరాబాద్: ఇంగ్లండ్‌తో తొలిటెస్టులో ఘోరపరాభవం చవిచూసిన టీమిండియా రెండో టెస్టుకు మరింత సమస్యలు ఎదుర్కొంటున్నది. ఒవైపు గాయాల బెడద టీమిండియాను వేధిస్తుండగా మరోవైపు టీమ్ కాంబినేషన్ ఎంపిక తలనొప్పిగా మారింది. ముఖ్యంగా స్పిన్‌తోపాటు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వైజాగ్ పిచ్‌పై ఎలాంటి వ్యూహాలతో దిగాలనేది టీమిండియాకు సవాల్‌గానే కనిపిస్తోంది. స్టార్‌ప్లేయర్‌రవీంద్రజడేజా కెఎల్‌రాహుల్‌లుగాయాలతో దూరం కాగా వ్యక్తిగత కారణాలతో కోహ్లీ అందుబాటులో లేడు. మరోవైపు శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్ దారుణ వైఫల్యం ఇబ్బందిగా మారింది. కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వాలా సీనియర్లనే కొనసాగించాలా అనేది తేల్చుకోలేకుండా ఉంది. ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో బరిలోకిరావాలా ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను తీసుకోవాల అనేది కూడా అంతుబట్టకుండా ఉంది. స్పిన్‌పిచ్‌లపై మహ్మద్ సిరాజ్‌పెద్దగానరవభావంచూపించకపోవడంతో ఆతనిస్థానంలో ఒక ఎక్స్‌ట్రా బ్యాటర్‌ను తీసుకోవాలని, నలుగురు స్పిన్నర్లతో బరిలోకి రావాలని మరికొందరు కోరుతున్నారు. మరోవైపు ఇంగ్లండ్‌కోచ్ మెక్‌కల్లమ్ నలుగురుస్పిన్నర్లతో ఆడేందుకు తాము సిద్ధమని చెప్పాడు. ఈక్రమంలోనే టీమిండియా టీమ్ కాంబినేషన్‌పై దృష్టిపెంచింది. తొలిటెస్టు తరహాలో ఇదనదరుపేసర్లు,ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగితే జట్టులో స్వల్పమార్పులుమాత్రమే ఉంటాయి. ఓపెనర్లుగా రోహిత్ జైస్వాల్ ఆడుతుంటే మూడోస్థానంలో శుభ్‌మన్‌గిల్, నాలుగోస్థానంలో రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్‌లు ఆడే అవకాశం ఉంది. శ్రేయస్ అయ్యర్ ఐదోస్థానంలో ఆడవచ్చు. గిల్‌పై వేటువేస్తే సర్ఫరాజ్‌తోపాటు రజత్‌పటీదార్ ఇద్దరూ అరంగేట్రంచేస్తారు. బ్యాటింగ్‌కోచ్ విక్రమ్ రాథోడ్ మాటలుచూస్తే గిల్‌కు ఛాన్స్ వస్తుంది. వికెట్‌కీపర్‌గా కెఎస్‌భరత్ స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్‌లు ఆడతారు. మూడోస్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్, వాషింగ్టన్ ఉందర్‌లలో ఒకరు బరిలోకి దిగుతారు. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను తీసుకుంటే ఈ ఇద్దరూ ఆడతారు. పేసర్లుగా బుమ్రా, సిరాజ్‌లు ఉంటారు.ఎక్స్‌ట్రా బ్యాటర్ స్పిన్నర్‌ణు తీసుకుంటే సిరాజ్ బెంచ్‌కే పరిమితం. తుది అంచనా జట్టుపరంగాచూస్తే రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్; రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్‌లు ఉంటారని

## హాలీవుడ్ వేడుకలా క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డులు పంపిణీ




మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా క్రికెట్ అవార్డుల వేడుకలు ఘనంగాజరిగాయి. సినిమా వేడుకలమాదిరిగా సాగిన ఈ కార్యక్రమంలో ఆటగాళ్లు సతీసమేతంగా హాజరయ్యారు. హాలివుడ్ హీరో హీరోయిన్లను తలపించేలా ఆసీస్ ఆటగాళ్లు తయారయి వచ్చారు. వారిభార్యలు కూడా హాలివుడ్ హీరోయిన్‌ల మాదిరిగా కెమేరాలకు ఫోజులిచ్చారు. గత ఏడాది అసాధారణ ప్రతిభ చూపించిన క్రికెటర్లకు క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు అవార్డులు అందించింది. క్రికెట్ ఆస్ట్రేలియా అందించే అవార్డుల్లో ఉత్తమ అవార్డు అలెన్‌బోర్డర్ మెడల్ మిచెల్‌మార్ష్‌కు దకినకంది. రెండు ఐసిసి టైటిళ్లు గెలిపించిన ప్యాట్‌కమిన్స్‌కు బదులు మిచెల్ మార్ష్‌కు ఈ అవార్డు ఇవ్వడం గమనార్హం.గత ఏడాది క్రికెట్‌కు వీడ్కోలు పలికిన షాన్ మార్ష్, మెగ్ లాన్నింగ్, ఆరోన్‌ఫించ్, డేవిడ్ వార్నర్లను కూడా ఘనంగా సన్మానించారు. ఇక మిచెల్‌మార్ష్‌కు అలెన్‌బోర్డు అవార్డుదక్కితే బెలిండా క్లార్క్ అవార్డును ఆష్లే గార్ట్‌నర్‌కు దకినకంది. షేన్‌వార్న్ పురుషుల బెస్ట్ టెస్ట్‌ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా నాథన్ లయన్‌కు వచ్చింది. పురుషుల వన్డే ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా మిచెల్‌మార్ష్, మహిళల వన్డే ప్లేయర్, టి20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎల్లిస్ పెర్రీ, పురుషుల టీ20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్ జాసన్‌బెహ్రెండార్ఫ్, పురుషుల డొమెస్టిక్ క్రికెట్ ఆఫ్‌ది ఇయార్‌గా కామెరూన్ బెన్‌క్రాఫ్ట్, మహిళల డొమెస్టిక్ క్రికెట్ ఆఫ్‌ది ఇయర్‌గా సోఫీడే, ఎలిస్ విల్లనీ, బ్రాడ్‌మన్‌యంగ్‌క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఫెర్గస్ ఓనీల్‌కు దక్కాయి. ఇక బెట్టీ విల్సన్ యంగ్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ ఎమ్మాడీ బ్రౌఫ్, కమ్యూనిటీ ఇంపాక్ట్ అవార్డు ఆష్లే గార్డనర్, బిబిఎల్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ మాథ్యూషార్ట్, డబ్ల్యుబిబిఎల్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా చమరి ఆటపట్టు, ఫూల్‌వర్స్ క్రికెట్ బ్లాస్టర్ అవార్డు తాజ్‌బోవర్‌కు లభించాయి.




## రెండో టెస్ట్‌కు జాక్‌లీచ్ దూరం

విశాఖపట్టణం: టీమిండియాపై తొలిటెస్టులోజోరుమీదున్న ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జట్టు కీలక స్పిన్నర్ జాక్ లీచ్ రెండోమ్యాచ్‌కు దూరం అవుతున్నాడు. మోకాలి గాయం కారణంగా ఆతడు విశాఖ టెస్టుకు అందుబాటులోకి రాకపోవచ్చు. జాక్ లీచ్ స్థానంలో పాక్‌మూలాలున్న యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ ఇంగ్లండ్ తరపున అరంగేట్రంచేయనున్నట్లు వినవస్తోంది. ఉపఖండ పిచ్‌లపై బంతి బాగా టర్న్ అవుతుందన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ తొలిటెస్టులో ఇంగ్లండ్ ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. సీనియర్ జాక్ లీచ్‌తోపాటు యువ బౌలర్లు రెహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీలను తుదిజట్టులో ఆడించింది. వీరంతా మెరుగ్గా ఆడి జట్టు విజయంలో పాలుపంచుకోగా పార్ట్‌టైమ్ స్పిన్నర్ జోరూట్‌కూడా బాగా రాణించాడు. హార్ట్లీ ఏకంగా తొమ్మిది వికెట్లు తీస్తే రూట్‌ఐదు, రెహాన్‌మూడు, జాక్‌లీచ్‌రెండు వికెట్లు తీసారు. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో జాక్‌లీచ్ ఎడమ మోకాలికి గాయం అయింది. బానయటర్ ఒలిపోప్ మంచి ఇన్నింగ్స్‌కు తోడుగా బౌలర్లు రాణించడంతో తొలిటెస్టులో ఇంగ్లండ్ 28పరుగులతో భారత్‌పై గెలిచింది. ఫిబ్రవరి రెండవ తేదీనుంచి విశాఖ స్టేడియంలో రెండో టెస్ట్ మొదలవుతుంది. ఇప్పటికే ప్రాక్టీస్ సెషన్ మొదలుకాగా జాక్‌లీచ్‌నెట్ సెషన్‌కు దూరంగా ఉన్నాడు.

## ప్యారిస్ ఒలింపిక్స్‌కు శరవణన్ క్వాలిఫైడ్!

న్యూఢిల్లీ: గత ఏడాది హ్యాంగ్‌జౌ వేదికగా ముగిసిన ఆసియా క్రీడల్లో కాంస్యపతకం సాధించిన భారత సెయిలర్ విష్ణుశరవణన్ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. సెయిలింగ్‌క్రీడలో భారత్‌నుంచి అర్హత సాధించిన తొలి సెయిలర్ విష్ణునే కావడం గమనార్హం. ఆస్ట్రేలియాలోని అడిలైడ్ వేదికగాజరుగుతున్న ఐఎల్‌సిఎ-7 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రాణించిన ఆతడు ప్యారిస్ బెర్త్‌ను దక్కించుకున్నాడు. ఈ ఈవెంట్‌లో ఆసియా దేశాలనుంచి ఏడు బెర్త్‌లుండగా ఆసియా గేమన్స్‌తోపాటు ఇటీవలికాలంలో మెరుగ్గారాణిస్తూ ర్యాంకులపంట పండిసునతన్న హాంకాంగ్, థాయిలాండ్, సింగపూర్‌సెయిలర్లను శరవణన్ వెనక్కి నెట్టేశాడు. ఆర్మీలు ప్రస్తుతం సుబేదార్‌గాపనిచేస్తున్న24 ఏళ్ల విష్ణు ఓవరాల్‌గా ఈ ఈవెంట్‌లో 174 స్కోరుచేసాడు. మ ఒత్తంగా 152మంది పాల్గొంటున్నఈ ఈవెంట్‌లో విష్ణు 26వ స్థానంలో ఉన్నాడు. ఆసియా దేశాల తరపున విష్ణు అగ్రస్థానంలోనిలిచాడు. విష్ణు 2019లో అండర్ 21 వరల్డ్‌ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం పొందాడు.

## ఐసిసి టాప్‌టెన్‌లో కోహ్లీ ఒక్కడే!




దుబాయి: అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌ఐసిసి తాజాగా విడుదలచేసిన టెస్ట్ ర్యాంకుల్లో టీమిండియానుంచి విరాట్‌కోహ్లీ ఒక్కడే టాప్ 10లో నిలిచాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ 767 రేటింగ్ పాయింట్స్‌తో ఆరోస్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌తో తొలిరెండు టెస్ట్‌లకు వ్యక్తిగత కారణాలతో కోహ్లీ తప్పుకున్న సంగటతి తెలిసిందే. తొలిటెస్టు ఆడకపోయినా కోహ్లీ ఒకస్థానం మెరుగుపరుచుకుని ఆరోస్థానంలో నిలిచాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ 729 రేటింగ్ పాయింట్స్‌తో ఒకస్థానం దిగజారి 12వ స్థానంలో నిలిచాడు. గత ఏడాది ఆటకు దూరంగా ఉన్న రిషబ్‌పంత్ 721 పాయింట్లతో 13వ స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్ 832, ఆసీసస ట్టర్ బానయటర్ స్టీవ్‌స్మిత్ 818 న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్‌మిచెల్ 786, పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజామ్ 768 వరుసగా టాప్ ఐదుస్థానాల్లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 853 రేటింగ్‌పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇక జస్‌ప్రీత్‌బుమ్రా ఒకస్థానం ఎగబాకి నాలుగోస్థానంలో ఉన్నాడు.రవీంద్రజడేజా నాలుగోప్లేస్‌లో ఉన్నాడు. దక్షిణాఫ్రికా స్టార్ పేసర్‌కగిసో రబాబా ఆసీస్ కెప్టెన్‌ప్యాట్ కమిన్స్ రెండుమూడు ప్లేస్‌ల్లో ఉన్నారు. టెస్ట్ ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్ తమ టాప్-2 రానయంకులు నిలబెట్టుకున్నారు. అక్షరపటేల్ ఒకస్థానం దిగజారి ఆరోస్థానంలో నిలిచాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ తన మూడోస్థానం నిలబెట్టుకున్నాడు.

## వాణిజ్యం

# మారుతిసుజుకి నికరలాభం రూ.3130 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 31: మారుతి సుజుకి మూడో త్రైమాసికం లాభాలు 33శాతం పెరిగాయి. మార్కెట్ నిపుణుల అంచనాలు సైతం అధిగమించి లాభాలు నమోదు చేసింది. ఎస్‌యువిల అమ్మ కాలు భారీ ఎత్తున పెరగ డంతో రాబడులు పెరిగి లాభాలు కూడా పెరిగాయి. నికరలాభాలు రూ.3130 కోట్లుగా డిసెంబరు త్రైమాసికంల నమోదు చేసింది. కంపెనీ అంతకుముందు ఏడాది ఈ సారి మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం రూ.2978 కోట్లుగా ఉన్నప్పటికీ వాటిని అధిగమించి నమోదు చేసింది. రాబడులు కూడా 15శాతం పెరిగి రూ.33,309 కోట్లకు చేరాయి. ఇతర సర్వేల్ల 33,470 కోట్లుగా మాత్రమే అంచనా వేసింది. నిర్వహణ లాభాలు 38శాతం పెరిగి రూ.3908 కోట్లకు చేరాయి. అదే మార్కెట్ అంచనాల్ల రూ.3902 కోట్లు మాత్రమే ఉన్నాయి. పన్నుల చెల్లింపులకు ముందున్న లాభాల మార్జిన్ 11.73శాతం పెరిగింది. అంతకు ముందు కేవలం 9.75శాతం మాత్రమే ఉన్నాయి. మార్కెట్



అంచనాలు 11.7శాతం మాత్రమే నని తేలింది. ఇక అమ్మకాలు 7.6శాతం పెరిగి 5.01 లక్షల యూనిట్లను ఈ త్రైమాసికంల విక్రయించారు. ఎస్‌విల విక్రయాలు కంపెనీ రాబడులు లాభాలను పెంచినట్లు నిపుణులు చెపుతున్నారు. అలాగే ఉత్పత్తి వ్యయం తగ్గడం, ఎగుమతులు గతంల ఎన్నడూ లేని విధంగా పెరగడంతో లాభాలు అత్యంత ఎక్కువ నమోదు చేసాయి. అమ్మకాల పర్సంటేజి 170 బేసిస్ పాయింట్లు పెరిగి 74శాతంగా డిసెంబరున త్రైమాసికంల నమోదు చేసాయి. మారుతిసుజుకి షేర్లు రెండుశాతం ఎగువన 10,152.05 రూపా యలుగా ఎన్‌ఎస్‌ఇల ట్రేడ్ అయ్యాయి. అంతకుముందు బెంచ్ మార్క్ నిఫ్టీల 0.77శాతంగా పెరిగి నట్లు తేలింది. మొత్తంగా చూస్తే ఆట మొబైల్ రంగంల మారుతి సుజుకి లాభాలు, రాబడులపరంగా నంబర్‌వన్‌గా నమోదయిం దని చెప్ప వచ్చు.

## విప్రోల వందల మంది టెక్కీల లేఆఫ్స్..

ముంబై, జనవరి 31: దేశంల ని టాప్ టెక్ కంపెనీ ల్ల నాలుగో స్థానంల ఉన్న విప్రో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఐటి సేవల సంస్థ అత్యల్ప ఆదాయ మార్జిన్లను డిసెంబర్ త్రైమాసిక ఫలితాల్ల పోస్ట్ చేసింది. దీంతో కంపెనీ దిద్దుబాటు చర్యలను ముమ్మరం చేసినట్లు తెలుస్తోం ది. లాభదాయకత 16శాతా నికి పడిపోవడంతో లేఆఫ్‌మంత్రాన్ని అందుకుంది. ఈసమయంల టిసిఎస్ మార్జిన్లు 25శాతం, ఇన్ఫోసిస్ మార్జిన్లు 20.5శాతం ఉండగా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లాభదాయకత 19.8శాతంగా ఉన్నట్లు ఫలితాల్ల ప్రకటించాయి. కంపెనీ ఖర్చుల తగ్గింపుకు దిగడంతో లేఆఫ్స్ మొదలవగా బాధిత ఉద్యోగులకు నెల ప్రారంభంల నోటీసులను విప్రో యాజమాన్యం పంపినట్లు వెల్లడైంది. ఈ క్రమంల వంద లాది మంది మిడ్-లెవల్ ఎగ్జిక్యూటివ్‌లు లేఆఫ్ అవుతున్నారు. విప్రో 2021ల క్యాప్కో కన్సల్టింగ్‌ను 1.45బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. అయితే కరోనా తర్వాత వ్యాపారం మందగించడంతో కంపెనీకి కొత్త కష్టాలు ఎదురయ్యాయి. ప్రస్తుత త్రైమాసికంల లాభాలను మెరుగుపరిచే బాధ్యతను విప్రో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అపర్ణ అయ్యర్‌కు అప్పగించారు. అయితే ఇప్పటి వరకు లేఆఫ్ నివేదికలపై విప్రో అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే మారుతున్న మార్కెట్ వాతావరణంతో పాటు ఏఐ సవాళ్ల మధ్య టాలెంట్ రీస్ట్రక్చరింగ్ వ్యూహాన్ని కంపెనీ ప్రస్తుతం అవలంభిస్తోందని తెలుస్తోంది.

## రిలయన్స్ మళ్లీ నం.1!

ముంబై, జనవరి 31: ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి సత్తాచాటింది. భారత్ నుంచి అత్యంత విలువైన కంపెనీల జాబితాల అగ్రస్థానంల నిలిచిది. 2023 సంవత్సరానికి సంబంధించి హురున్ గ్లోబల్ ప్రపంచంల అత్యంత విలువైన 500 కంపెనీల జాబితాను బుధవారం విడుదలచేసింది. ఈ జాబితాల రిలయన్స్ 44వ స్థానంల నిలిచింది. భారత్ నుంచి గతేడాది కూడా అగ్రస్థానంల నిలిచిని రిలయన్స్, ఈ సారి మాత్రం 198 బిలియన్ డాలర్ల విలువతో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. అయితే కంపెనీ విలువ 2శాతం మేర క్షీణించడంతో ఓవరాల్ ర్యాంకుల్ల 10 స్థానాలు కోల్పోయింది. టాప్-500 జాబితాల భారత్ నుంచి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 60వ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 68వ ర్యాంకులను దక్కించుకున్నాయి. 2023ల టిసిఎస్ విలువ




14శాతం పెరిగి 158 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో అంతకుముందు యేడాదితో పోలిస్తే ఐదు స్థానాలను మెరుగుపరుచుకుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల హెచ్ఇఎఫ్‌సి విలీనంవల్ల కంపెనీవిలువ అమాంతం పెరిగింది. దీంతో ఈ బ్యాంకు ఏకంగా 43స్థానాలను మెరుగుపరుచుకుంది. భారత్‌నుంచి కొత్తగా టైటాన్, సన్‌ఫార్మా కొత్తగా టాప్-500 జాబితాల చోటు దక్కించుకున్నాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ట్రాన్స్ మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీటు టల్‌గ్యాస్ కంపెనీలు వాటా విలువలు కోల్పోయి ఈ జాబితాల నుంచి వైదొలి గాయి. ఇటీవల కాలంల ఆయా కంపెనీల విలు వలు పెరగడం విశేషం. భారత్ నుంచి మొత్తంగా 18 కంపెనీలతో ఈ జాబితాల భారత్ ఆరో స్థానంల నిలిచింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే, ఆపిల్,మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్, అమెజాన్, ఎన్విడియా అత్యంత విలువైన కంపెనీల జాబితాల టాప్-5ల చోటు దక్కించుకున్నాయి. ఈ కంపెనీలన్నీ తొలిసారి ఒక లక్ష కోట్ల డాలర్లు దాటడం విశేషం. ఇందుల తొలి నాలుగు కంపెనీలు గతేడాది కూడా అవేస్థానాల్ల ఉన్నాయి. మైక్రోసాఫ్ట్, ఎన్విడియా ఏఐ కంపెనీ చాట్‌జీపిటితో సంబంధం కలిగి ఉండడంతో వాటి విలువ భారీగా పెంచుకోగలిగాయి. చాట్‌జిపిటి మాతృ సంస్థ ఓపెన్ఏఐల మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెట్టింది.

## 5% తగ్గిన పసిడి గిరాకీ

ముంబై, జనవరి 31: ప్రపంచవ్యాప్తంగా బంగారం గిరాకీ 2023ల ఐదు శాతం తగ్గి 4,448.4 టన్నులకు చేరిందని 'ప్రపంచ స్వర్ణ మండలి(డబ్ల్యూజిసి)' నివేదిక తెలిపింది. ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల పెట్టుబడుల నుంచి ఉపసంహరణల వల్లే గిరాకీ తగ్గిందని వివరించింది. 2022ల 4,699 టన్నుల బంగారానికి గిరాకీ నమోదైనట్లు గుర్తుచేసింది. అత్యధికంగా ఐరోపాల పసిడి గిరాకీ 180 టన్నుల మేర తగ్గింది. 2013 తర్వాత ఈ ప్రాంతంల ఈ స్థాయి క్షీణత ఇదే తొలిసారి. ఈక్విటీ మార్కెట్లు రాణించడం, వడ్డీరేట్ల కోత అంచనాల్ల అనిశ్చితి వల్లే పసిడి ఇటిఎఫ్‌ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ పెద్దఎత్తున నమోదైందని డబ్ల్యూజిసినివేదిక వివరించింది. కేంద్ర బ్యాంక్ ఆఫ్ చైనా 225 టన్నులు, బ్యాంకు ఆఫ్ పోలెండ్ 130 టన్నుల బంగారాన్ని తమ నిల్వల్ల చేర్చుకున్నాయని వెల్లడిం చింది. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఉజ్బెకిస్థాన్, నేషనల్ బ్యాంకు ఆఫ్ కజకిస్థాన్ అత్యధికం గా విక్రయించాయి. 2010 నుంచి కేంద్ర బ్యాంకులు నికర పసిడి కొనుగోలుదారులుగా నిలుస్తున్నాయి. అప్పటి నుంచి దాదాపు 7,800 టన్నుల బంగారాన్ని కొన్నాయి. దీంట్ల మూడో వంతు నిల్వలను గత రెండేళ్లల నే సమకూర్చుకొన్నాయి. మన భారతీయ రిజర్వు బ్యాంకు గత యేడాది 16.2టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. నాణేలు, బిస్కెట్లకు గిరాకీ మూడు శాతం తగ్గింది. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఆభరణాల మార్కెట్ల గిరాకీ 17శాతం పుంజుకోవడం విశేషం. భారత్‌ల మాత్రం ఈ విభాగంల తొమ్మిది శాతం క్షీణత నమోదైంది.

## భారీ లాభాల్ల ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, జనవరి 31: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్ల ముగిసాయి. గురువారం కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనుండగా, ఈ నేపథ్యంల అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఉదయం స్వల్ప నష్టాల్ల ప్రారంభమైన సూచీలు, భారీ లాభాల్ల ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 71,073.04 పాయింట్ల వద్ద నష్టాల్ల మొదలైంది. తర్వాత కాసేపటికే లాభాల్లకి వెళ్లింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేల 70,846-71,851.39 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ, చివరికి 612.21 పాయింట్ల లాభంతో 71,752.11 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 203.60 పాయింట్ల లాభంతో 21,725.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంల రూపాయి విలువ రూ.83.04గా ఉంది. ఎల్అండ్‌టి, టైటాన్ వంటి షేర్లు మినహా మిలిగిన అన్ని షేర్లూ లాభాల్ల ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 81.78 వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్స్ ధర 2055 డాలర్ల స్థాయిల కొనసాగుతోంది.



## సుజ్లాన్ ఎనర్జీ నికర లాభం రూ.203 కోట్లు

ముంబై, జనవరి 31: ఇండియాతో పాటు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పాదక ఇంధనం వైపు మళ్లుతున్నాయి. పైగా భారత ప్రభుత్వం కూడా రానున్న కాలంల ఈ రంగాన్ని ప్రోత్సహించాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్ల రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి చెందిన విండ్ ఎనర్జీ కంపెనీ సుజ్లాన్ మూడవ త్రైమాసిక ఫలితాలను నమోదు చేసింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసిక కాలానికి కంపెనీ నికర లాభం రూ.203 కోట్లుగా నమోదైంది. గత యేడాది ఇదే కాలంల కంపెనీ ఆదాయం రూ.78.36 కోట్ల కంటే ప్రస్తుత లాభాలు 159.11 శాతం అధికంగా ఉన్నాయి. ఎఫ్‌వై24 మూడవ త్రైమాసికంల కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 7.17 శాతం పెరిగి రూ.1,552.91 కోట్లకు చేరుకుంది. ఇది అంతకు ముందు యేడాది కాలంల కేవలం రూ.1,448.97 కోట్లుగా ఉన్నాయి. బుధవారం కంపెనీ తన కార్పొరేట్ వ్యాపార ఫలితాలను ప్రకటించడంతో స్టాక్ ధర 4.86 శాతం పెరిగి యేడాది గరిష్ట స్థాయి రూ.45.95కు చేరింది. పెట్టుబడిదారులు కూడా తక్కువ ధరల అందుబాటుల ఉన్న కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు ఎక్కువగా ఆసక్తిని కనబరచడంతో షేర్ ధర కొత్త జీవితకాల గరిష్టాలకు చేరుకుంది. కంపెనీ ప్రస్తుతం కొత్త కస్టమర్ల నుంచి గణనీయంగా ఆర్డర్లను పొందుతూ పటిష్టంగా ఉన్నట్లు సుజ్లాన్ గ్రూప్ వైస్-ఛైర్మన్ గిరీష్ తంతి వెల్లడించారు. వ్యాపారంల కస్టమర్లు తమకు అందించిన నమ్మకంతో గ్రీన్ ఎనర్జీ ఆకాంక్షలను సాకారం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.




## మొబైల్ విడిభాగాల దిగుమతిపై సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ, జనవరి 31: బడ్జెట్ ప్రసంగానికి ఒక రోజు ముందు మోడీ ప్రభుత్వం మొబైల్ విడిభాగాల దిగుమతిపై సుంకాన్ని 15శాతం నుంచి 10శాతానికి తగ్గించింది. దీనిపై దేశంల మొబైల్ తయారీ పరిశ్రమ సంతోషం వ్యక్తం చేస్తోంది. తాజాగా చేసిన ప్రకటనతో రానున్న కాలంల మొబైల్ ఫోన్ ధరలు దేశంల తగ్గనున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే 5జి సాంకేతికత ఉన్న ఫోన్లను కొనాలనుకుంటున్న చాలా మంది వినియోగదారులకు ఇది పెద్ద శుభవార్తని చెప్పుకోవచ్చు. ఐఫోన్ వంటి దిగ్గజ కంపెనీ కూడా ఇండియాల తన ఫోన్ల తయారీ, అసెంబ్లింగ్ కేంద్రాలను భారీగా విస్తరిస్తున్న విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగా వీటిని ఎగుమతి చేస్తోంది. దీనికి తోడు మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు ఇది దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే మంచి ఫీచర్లు ఉన్న ఫోన్ల ధరలు తగ్గడం దేశీయ సామాన్య ప్రజలకు ఖర్చులను తగ్గిస్తూ ఊరటను కలిగిస్తుందని వారు అంటున్నారు. భారత్‌ల స్మార్ట్‌ఫోన్‌ల తయారీ వ్యయాన్ని తగ్గించడానికి, దానితో సమానంగా పోటీపడేందుకు మొబైల్ ఫోన్ రంగానికి సంబంధించిన కంపెనీలు దాదాపు 10 యేళ్లుగా దిగుమతి సుంకాన్ని తగ్గించడం విశేషం. ఈ వ్యాపారంల చైనా, వియత్నాం వంటి పోటీదారులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ ప్రోత్సాహం ఇండస్ట్రీని ప్రేరేపిస్తుంది. భారత్ నుంచి మొబైల్ ఫోన్ ఎగుమతులు వచ్చే రెండేళ్లల మూడు రెట్లు పెరిగి 39 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని భారత సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ పేర్కొంది. అలాగే 2024ల భారతీయ మొబైల్ పరిశ్రమ సుమారు 50 బిలియన్ డాలర్ల విలువైన మొబైల్ ఫోన్‌లను తయారు చేస్తుందని అంచనా వేయబడింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.